సైకిల్ సవారీ..!

ఒకప్పుడు పేదవాడి వాహనంగా పిలుచుకునే సైకిల్ ఇప్పుడు అందరికీ ఆరోగ్యాన్ని పంచుతోంది. బిజీ లైఫ్‌స్టైల్‌లో శారీరక శ్రమ కొరవడుతోంది. కార్యాలయం, వాణిజ్య సముదాయాల్లో గంటల తరబడి కూర్చొనే ఉండటంతో అధిక బరువు, ఆరోగ్య సమస్యలు చుట్టుముడుతున్నాయి. ఆరోగ్యం బాగుండాలంటే వ్యాయామం తప్పనిసరి అని వైద్యనిపుణులు సూచిస్తుండటంతో అందరూ మైదానాల్లో వాకింగ్, జిమ్‌ల బాట పడుతున్నారు. అదీనూ చేయలేనివారు బెస్ట్ ఆప్షన్‌గా సైకిల్‌ను ఎంచుకుంటున్నారు. ఉదయం సైకిల్‌పైనే మైదానాలకు వెళ్లడం, చిన్నచిన్న పనులకు సైకిల్‌ను వినియోగిస్తున్నారు. ఈ నేపథ్యంలో పెరిగిన సైకిల్, సైక్లింగ్ వినియోగంపై ఆంధ్రజ్యోతి ప్రత్యేక కథనం..

- వివరాలు 6లో..



చేపకళ్ల రూపశిలే.. చిత్రమైన కాపసితే!

- నగరంలో నటి పాయల్ రాజ్‌పుత్ సందడి
- ఘనంగా 'జోస్ అలుక్కాస్' షోరూం ప్రారంభం

6లో..



'ఆర్ఎక్స్ 100' ఫేం పాయల్ రాజ్‌పుత్ నెల్లూరు నగరంలో సందడి చేశారు. ప్రముఖ ఆభరణాల సంస్థ జోస్ అలుక్కాస్ 60వ షోరూంను శనివారం ఎమ్మెల్యేలు కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డితో కలిసి ప్రారంభించారు. అంతకుముందు తనను చూసేందుకు వచ్చిన అభిమానులను ఆప్యాయంగా పలకరించారు. షోరూంలో ప్రముఖులతో కలిసి కలియ తిరుగుతూ సెల్ఫీలు తీసుకున్నారు. కొన్ని ఆభరణాలను ప్రదర్శించారు.



జలదంకి: బ్రాహ్మణక్రాక బిట్-1లో అత్యధికంగా టీసీ సభ్యులుగా ఎన్నికైన మహిళా రైతులు

అన్నదాతల ప్రయోజనాలకు సంబంధించిన ఎన్నికలవి. అందుకే కాబోలు ఎక్కడా ఘర్షణ వాతావరణం నెలకొనకుండా కూటమి నాయకులు వ్యూహాత్మకంగా వ్యవహరించారు. పక్షం రోజులపాటు ఆయా నియోజకవర్గాల్లోని ఎమ్మెల్యేలు పడ్డ కష్టం మంచి ఫలితాన్నే తెచ్చిపెట్టింది. సాగునీటి సంఘాలకు శనివారం జరిగిన ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. జిల్లావ్యాప్తంగా 486 సాగునీటి సంఘాలు(డబ్ల్యూఏ) ఉండగా, 477 వాటికి ఎన్నికలు జరిగాయి. 9 సంఘాలకు వాయిదా పడ్డాయి. దాదాపు అన్నిచోట్ల కూటమి బలపరిచన అభ్యర్థులే విజయం సాధించారు.

- నెల్లూరు (ఆంధ్రజ్యోతి)

కూటమిదే హవా!



సైదాపురం: గిద్దలూరులో ఇరువర్గాలకు సర్దిచెబుతున్న పోలీసులు

ప్రశాంతంగా సాగునీటి సంఘాల ఎన్నికలు

అత్యధిక చోట్ల ఏకగ్రీవాలు

ఫలించిన ఎమ్మెల్యేల కృషి

నెల్లూరు పూర్తిగా వ్యవసాయ ఆధారిత జిల్లా. కోస్తాకు ధీటుగా ఇక్కడ వరి సాగవు తుంది. జిల్లా ప్రజల జీవనాడి లాంటి సోమశిల ప్రాజెక్టు వల్ల జిల్లా పరిధిలోని చెరువులకు పుష్కలంగా నీరు అందుతోంది. మెట్ట ప్రాంతాలైన ఒకటి, రెండు నియోజకవర్గాలు మినహా మిగిలిన అన్ని నియోజకవర్గాల పరిధిలోని చెరువుల కింద ఏడాదికి రెండు పంటలు సాగవుతాయి. జిల్లాలో వర్షాలు పడినా, పడకున్నా పక్క ప్రాజెక్టుల నుంచి సోమశిలకు నీరు తరలించే వెసులుబాటు ఉండటంతో చెరువులు ఏడాదిలో 8, 9 నెలలు నీటి నిల్వలతో కళకళలాడుతూ కనిపిస్తాయి. దీంతో రాయలసీమ జిల్లాలో కనిపించని విధం గా ఈ జిల్లాలో చెరువులకు, రైతులకు విడదీయ రాని బంధం కనిపిస్తుంది. ఆ క్రమంలోనే చెరువుల పరిధిలో జరిగే సాగునీటి సంఘాల ఎన్నికలకు రైతులు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తారు. ఇంతటి ప్రాధాన్యత కలిగిన ఎన్నికలు గత పదేళ్లుగా జరగలేదు. రాష్ట్ర విభజన తరువాత తొలిసారిగా శనివారం ఎన్నికలు జరిగాయి. అభివృద్ధిలో, సంక్షేమంలో ప్రజల భాగస్వామ్యానికి పెద్దపీట వేసే తెలుగుదేశం ప్రభుత్వం, దాని భాగస్వామ్య పార్టీలు అయిన జనసేన, బీజేపీలు అధికారంలోకి వచ్చిన తొలి ఏడాదే సాగునీటి సంఘాల ఎన్నికలకు శ్రీకారం చుట్టాయి. రాష్ట్రవ్యాప్తంగా చెరువుల అభివృద్ధికి భారీ నిధులు కేటాయించే క్రమంలో ఆ నిధులను ఆయకట్టు రైతుల చేతుల మీదుగానే ఖర్చు చేయాలని నిర్ణయించుకొని సాగునీటి సంఘాల ఎన్నికలు నిర్వహించారు. రైతు ప్రయోజనాల కోసం నిర్వహించే ఈ ఎన్నికలను ఏకగ్రీవాలు చేయడం ద్వారా పల్లెలో ప్రశాంత వాతావరణానికి బీజం వేయాలనే ఉద్దేశంతో ఎమ్మెల్యేలు తీవ్రంగా శ్రమించారు. తమ పరిధిలోని చెరువుల ఆయకట్టు రైతుల ను సమావేశపరిచి పోటీలు పడకుండా పంచాయతీల ద్వారా వారికి నచ్చజెప్పి అత్యధిక శాతం సంఘాలను ఏకగ్రీవం చేశారు. ప్రధాన ప్రతిపక్షమైన వైసీపీ కూడా పోటీ నుంచి విరమించుకోవడంతో ప్రశాంత వాతావరణంలో ఏకగ్రీవాలు జరిగాయి. జిల్లాలో మొత్తం 486 సాగునీటి సంఘాలు (డబ్ల్యూఏ) ఉండగా, 477 వాటికి ఎన్నికలు జరిగాయి. 9 సంఘాలకు వాయిదా పడ్డాయి. మొత్తం 3,647 మంది ప్రాదేశిక నియోజకవర్గాల (టీసీ) సభ్యులను ఎన్నుకోవాల్సి ఉండగా, 3,577 మందిని ఎన్నుకున్నారు. 3926 మంది సిబ్బంది ఎన్నికల విధుల్లో పాల్గొన్నారు.

● కందుకూరు నియోజకవర్గంలో 45 సంఘాలు ఉండగా అన్నీ ఏకగ్రీవం అయ్యాయి. అక్కడక్కడా పోటీ వాతావరణం నెలకొన్నా నాయకులు వాటిని సర్దుబాటు చేశారు. కావలి నియోజకవర్గ పరిధిలో 74 సాగునీటి సంఘాలు ఉండగా వాటిలో కాట్రాయపాడు సంఘంలో ఒక టీసీకి ఎన్నిక జరగలేదు. మిగిలినవన్నీ ఏకగ్రీవం అయ్యాయి. ఉదయగిరి నియోజకవర్గంలో జలదంకి మండలంలోని 4 టీసీలకు, ఆత్మకూరు నియోజకవర్గంలో మూడు చోట్ల ఎన్నికల వాయిదా పడగా మిగిలినవన్నీ ఏకగ్రీవం అయ్యాయి. సర్వేపల్లి నియోజకవర్గంలో 67 సంఘాలకు అన్నీ ఏకగ్రీవం అయ్యాయి. కోవూరు నియోజకవర్గంలో 28 సంఘాలు, నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో 18 సంఘాలు ఉండగా అన్నీ ఏకగ్రీవం అయ్యాయి. ఏకగ్రీవం అయిన అన్ని సంఘాలు కూటమి పార్టీలే కైవసం చేసుకున్నాయి.



కావలి: మద్దూరుపాడులో పోలింగ్ సరళిని పరిశీలిస్తున్న అధికారులు



ఉదయగిరి: గండిపాళెం పోలింగ్ కేంద్రంలో నియామక పత్రాలు సిద్ధం చేస్తున్న అధికారులు

సాగునీటి సంఘాల ఎన్నికల వివరాలు

మండలం	సంఘాలు	జరిగినవి	వాయిదా	ఏకగ్రీవం
కావలి	20	20	-	20
బోగోలు	20	20	-	20
దగదర్తి	26	25	1	25
అల్లూరు	14	14	-	14
జలదంకి	28	24	4	24
కలిగిరి	18	18	-	18
కొండాపురం	19	19	-	19
పొదలకూరు	29	29	-	29
మనుబోలు	15	14	1	14
వెంకటాచలం	12	12	-	12
ముత్తుకూరు	6	6	-	6
టీపీగూడూరు	5	5	-	5
ఉదయగిరి	19	19	-	19
సీతారామపురం	6	6	-	6
దుత్తలూరు	12	12	-	12
వరికుంటపాడు	20	20	-	20
వింజమూరు	17	17	-	17
ఆత్మకూరు	8	7	1	7
మర్రిపాడు	16	14	2	14
సంగం	6	6	-	6
అనంతసాగరం	10	10	-	10
ఏఎస్‌పేట	14	14	-	14
చేజర్ల	10	10	-	10
నెల్లూరు రూరల్	18	18	-	18
కోవూరు	3	3	-	3
కొడవలూరు	9	9	-	9
విడవలూరు	8	8	-	8
ఇందుకూరుపేట	4	4	-	4
బుచ్చిరెడ్డిపాళెం	4	4	-	4
కలువాయి	10	10	-	10
రాపూరు	8	8	-	8
సైదాపురం	12	10	2	10
లింగసముద్ర	10	10	-	10
వలేటివారిపాలెం	6	6	-	6
ఉలవపాడు	7	7	-	7
గుడ్లూరు	15	15	-	15
కందుకూరు	6	6	-	6

కానిస్టేబుల్ అభ్యర్థులకు తీపి కబురు!

- ఈనెల 30 నుంచి ఫిజికల్ టెస్ట్‌లు
- రెండేళ్లుగా నిరుద్యోగుల ఎదురుచూపులు

నెల్లూరు (క్రైం), డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి) : కూటమి ప్రభుత్వం ఏర్పడిన కొద్ది రోజులకే నిరుద్యోగులకు శుభవార్త ప్రకటించింది. పోలీసు శాఖలో కానిస్టేబుల్ పోస్టుల కోసం దరఖాస్తు చేసుకొని ప్రిలిమినరీ పరీక్షకు హాజరై, ఉత్తీర్ణత సాధించి ఫిజికల్ టెస్ట్‌ల కోసం రెండేళ్లుగా ఎదురుచూస్తున్న నిరుద్యోగులకు కూటమి ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ నెల 30వ తేదీ నుంచి ఫిజికల్ పరీక్షలు నిర్వహించాలని ఆదేశాలు వెలువడటంతో నిరుద్యోగుల్లో ఆనందం వ్యక్తమవుతోంది. గత వైసీపీ ప్రభుత్వంలో 2023, జనవరి 22న కానిస్టేబుల్ ప్రిలిమినరీ పరీక్ష జరిగింది. జిల్లాలో 160 పోస్టులకు 20,952 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరయ్యారు. ఫలితాలు వెలువడి, ఫిజికల్ టెస్ట్‌కు అర్హత సాధించిన వేలాది మంది అభ్యర్థులు నెలల తరబడి రూ.వేలకు వేలు ఫీజుల రూపంలో చెల్లించి ప్రత్యేక శిక్షణ పొందారు. అయితే నెలలు గడుస్తున్నా అప్పటి ప్రభుత్వం ఫిజికల్ టెస్ట్ నిర్వహించక పోవడంతో అభ్యర్థులు శిక్షణను సైతం నిలిపివేశారు. తాజాగా కూటమి ప్రభుత్వం ఈ నెల 30వ తేదీ నుంచి ఫిజికల్ టెస్ట్‌లు నిర్వహించాలని ఆదేశించడంతో నిరుద్యోగుల్లో పండుగ వాతావరణం నెలకొంది. అప్పట్లో అర్హత సాధించిన అభ్యర్థులంతా షూలు చేత పట్టుకొని మళ్లీ శిక్షణకు సిద్ధం అవుతున్నారు. ఫిజికల్ టెస్ట్ పూర్తయిన తర్వాత మెయిన్ పరీక్ష ఉంటుంది. ఇక్కడ ఉత్తీర్ణత సాధించిన వారిని కానిస్టేబుల్ ఉద్యోగం వరించనుంది.

నేడు అమరజీవి ఆత్మార్పణ దినం : కలెక్టర్

నెల్లూరు(హరనాథపురం), డిసెంబరు 14(ఆంధ్రజ్యోతి) : ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం కోసం అమరజీవి పొట్టి శ్రీరాములు చేసిన త్యాగాలను స్మరించు కుంటూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ఆ మహనీయుని వర్ధంతిని ఆదివారం ఆత్మార్పణ దినంగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం పటిష్ట ఏర్పాట్లు చేసిందని కలెక్టర్ ఆనంద్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఉదయం నెల్లూరులోని ఆత్మకూరు బస్టాండ్ కూడలిలో ఉన్న శ్రీపొట్టి శ్రీరాములు విగ్రహానికి జిల్లా అధికారులు, పలువురు ప్రముఖులు పుష్పాంజలి ఘటించి, నివాళులర్పిస్తారన్నారు. అనంతరం కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో ఆత్మా ర్పణ దినం ప్రత్యేక కార్యక్రమం జరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రజలు, ప్రముఖులు పాల్గొనాలని పిలుపునిచ్చారు.

రేపటి నుంచి ధనుర్మాసం

- ముగ్గుల మాసం వచ్చేసింది
- వైష్ణవాలయాల్లో ఉత్సవాలు

నెల్లూరు (సాంస్కృతికం), (ఆంధ్రజ్యోతి): ఆధ్యాత్మిక ప్రయోజనాలు కలిగిన మాసం ధనుర్మాసం. ఈనెల 16 (సోమవారం) నుంచి అది ప్రారంభమవుతోంది. ఈ మా సం అంతా ఉదయం, సాయంత్రం ఇల్లు శుభ్రం చేసి దీపా రాధన చేస్తే ఆ ఇంట లక్ష్మీదేవి కొలువై ఉంటుందని పెద్దలు చెబుతారు. ధనుర్మాసం విష్ణువుకి విశిష్టమైనది. అందుకనే వైష్ణవాలయాల్లో ధనుర్మాసోత్సవాలు జరుగుతాయి. ఈ మా సంలో విష్ణుమూర్తిని మధుసూద నుడిగా పూజిస్తారు. మొదటి 15 రోజులు చక్కెర పొంగలిగానీ పులగంగానీ స్వామికి నైవేద్యంగా సమర్పిస్తారు. తర్వాతి 15రోజులు దద్దోజనం నివేదిస్తారు.

● ముగ్గుల పండుగ

ధనుర్మాసం వస్తే ముగ్గుల పండుగ వచ్చినట్లే. మహిళల్లోని సృజనాత్మక కళ వారు వేసే ముగ్గుల్లో కనిపిస్తుంది. పెండ్లి కాని యువతులు మంచి భర్తల కోసం తెల్లవారు జామునే లేచి ఆవుపేడతో కళ్లాపు చల్లి, స్నానాదులు ముగించుకుని పూజలు చేస్తారు.

జాతీయ లోక్‌అదాలత్‌లో 28,166 కేసుల పరిష్కారం

● రాష్ట్రంలో జిల్లాకు ప్రథమస్థానం

నెల్లూరు (లీగల్), డిసెంబరు 14 :లీగల్ సర్వీసెస్ అథారిటీ ఆధ్వర్యంలో శనివారం జిల్లావ్యాప్తంగా జరిగిన జాతీయ లోక్‌అదాలత్‌లో 28,166 కేసులు పరిష్కారం అయ్యాయి. నగరంలోని కోర్టు ప్రాంగణంలో ఉదయం జిల్లా ప్రధాన న్యాయాధికారిణి సి.యామిని లోక్ అదాలత్‌ను ప్రారంభించి, మాట్లాడారు. రాజీ అయ్యే అవకాశం ఉన్నప్పుడు రాజీ చేసుకోవడం ఇరు పార్టీలు సుహృద్భావ వాతావరణంలో ఉండవచ్చని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా జరిగిన లోక్ అదాలత్‌లో కేసుల పరిష్కారంలో జిల్లా మొదటి స్థానంలో నిలిచినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో న్యాయాధికారులు కె.వెంకట నాగ పవన్, కరుణకుమార్, పి.భరద్వాజ్, టి.భాస్కర్, గండికోట దేవిక, ఎస్.లావణ్య, టి.సుయోధన్, లీగల్ సర్వీసెస్ అథారిటీ కార్యదర్శి కె.వాణి తదితరులు పాల్గొన్నారు. వివిధ ఇన్సూరెన్స్ కంపెనీల ప్రతినిధులు, బ్యాంక్ అధికారులు, కక్షిదారులు, పోలీసు అధికారుల రాకతో కోర్టు ప్రాంగణంలో కిక్కిరిసిపోయింది. నెల్లూరు నగరంలో 13,235 కేసులు, కోవూరులో 3,602, కావలిలో 2734, ఉదయగిరిలో 15, ఆత్మకూరు 1,126, గూడూరులో 54, వెంకటగిరిలో 1,549, కోటలో 3,534, నాయుడుపేటలో 1,631, సూళ్లూరుపేటలో 686 కేసులు పరిష్కరింపబడ్డాయి. ఈ సందర్భంగా వివిధ కేసులలో రూ.1,84,23,894 పరిహారం కింద చెల్లించనున్నారు.



లోక్ అదాలత్‌లో పాల్గొన్న కక్షిదారులు

'సోమశిల'కు 7,441 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో

అనంతసాగరం, 14 (ఆంధ్రజ్యోతి): సోమశిల జలాశయానికి ఎగువ ప్రాంతా ల నుంచి 7,504 క్యూసెక్కుల ప్రవాహం కొనసాగుతోంది. డ్యాంలో 72.801 టీఎం సీల నీరు నిల్వ ఉండగా, దిగువ డెల్టాకు 2,050, కండలేరుకు 1,250, ఉత్తర కాలువకు 600, దక్షిణ కాలువ 150 క్యూసెక్కుల నీటిని సరఫరా చేస్తున్నారు.

● రాపూరు (ఆంధ్రజ్యోతి) : కండలేరు డ్యాంలో 56.34 టీఎంసీల నీరు నిల్వ ఉందని ఏఈ కట్ట తిరుమలయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఇన్‌ఫ్లో 2450 క్యూసెక్కులు ఉండగా, వివిధ కాలువలకు 345 క్యూసెక్కుల నీటిని వదులుతున్నట్లు పేర్కొన్నారు.

పాల వెల్లువ కేంద్రమా.. ఎద్దుల దొడ్డా..?



కూనిపాలెంలోని పాలవెల్లువ కేంద్రం, విలేజ్‌హెల్త్ క్లినిక్ కేంద్రాలు సన్నజీవాలకు, ఎద్దులకు పశువుల కొట్టాలుగా మారాయి. పాల వెల్లువ కేంద్రంలో పశుపోషకులు ఎద్దులు కట్టేస్తుండగా విలేజ్‌హెల్త్ క్లినిక్‌లో పెంపకం దారులు సన్నజీవాలను తోలుతున్నారు. లక్షలు వెచ్చించి నిర్మించిన ప్రభుత్వ భవనాలు ఇలా నిరుపయోగంగా ఉండా ల్సిందే అని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు స్పందించి అదనపు నిధులు మంజూరు చేసి నిర్మాణాలను పూర్తిచేసి వినియోగం లోకి తీసుకరావాలని గ్రామస్థులు కోరుతున్నారు.

- వలేటివారిపాలెం, (ఆంధ్రజ్యోతి)

కూలితే తప్ప స్పందించరా..?



నలదలపూరుకు వెళ్లే రహదారికి రెండు వైపులా ఉన్న పొలాల్లో సుమారు 20స్తంభా లకు పైగానే ఒరిగి పోయి కూలేందుకు సిద్ధంగా ఉన్నాయి. ఈ సమస్యతో విద్యుత్ తీగలు చేతికందే ఎత్తులో ప్రమా దకరంగా వేలాడుతున్నాయి. వీటితో ఎపుడు ఏం ప్రమాదం జరుగుతుందో అని కూలీలు రైతులు, రహదారిపై వెళ్లే వాహనదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సమస్యను ఎన్ని సార్లు విద్యుత్ అధికారులకు చెప్పినా పట్టించుకోవం లేదని గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

- వలేటివారిపాలెం, (ఆంధ్రజ్యోతి)

బాబా మందిరంలో అన్నదానం

నెల్లూరు (సాంస్కృతికం), డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి) : దత్త జయంతి సందర్భంగా శనివారం అయ్యప్పగుడి సెంటర్‌లోని షిరిడీసాయి బాబా మందిరంలో భారీ అన్నదానం జరిగింది. గత 10 సంవత్సరాలుగా దత్త జయంతి రోజు ఈ కార్యక్రమం నిర్వహి స్తున్నామని కార్యనిర్వాహకుడు కృష్ణారెడ్డి తెలిపారు. ఈ కార్యక్ర మంలో పురుషోత్తం యాదవ్, సాయిసునీల్, జావీద్, అమరేం ద్రరెడ్డి, భాస్కర్‌రెడ్డి, రవి తదితరులు పాల్గొన్నారు.

'పీఎం సూర్య ఘర్'పై అవగాహన కల్పించండి

- ట్రాన్స్‌కో ఎస్ఈ కట్టా వెంకటేశ్వర్లు



మాట్లాడుతున్న ఎస్ఈ వెంకటేశ్వర్లు

కందుకూరు, డిసెంబరు 14(ఆంధ్రజ్యోతి): పీఎం సూర్య ఘర్ పథకంపై ప్రజలకు అవగాహన కల్పించి అధికశాతం వినియోగదా రులు సూర్యఘర్‌లో రిజి స్ట్రేషన్ చేసుకునేలా అధికా రులు, సిబ్బంది కృషిచేయా లని విద్యుత్ శాఖ ఎస్ఈ కట్టా వెంకటేశ్వర్లు కోరారు. శనివారం సాయంత్రం స్థానిక తిరుమల ఫంక్షన్ హాలులో కందుకూరు డివి జన్‌లోని విద్యుత్ అధికారులు, సిబ్బందితో ఆయన సమావేశమై మాట్లాడారు. విద్యుత్ ప్రమాదాలు జరుగకుండా ముందుజాగ్రత్త చర్యలు తీసుకోవాలని కోరారు. వర్షాల సీజన్‌లో ప్రమాదాలు జరిగే అవకాశం ఎక్కువ ఉంటుందని అలా అవకాశాలు లేకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. వ్యవసాయ విద్యుత్ కనెక్షన్‌ల విషయంలోను అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. సిబ్బంది తరచూ తనిఖీలు నిర్వహించటం ద్వారా ప్రమాదాలు నివారించ్చని సూచించారు. విద్యుత్ బకాయిల వసూళ్ల మెరుగుపరచాలని డీ లిస్టు తగ్గించాలని కోరారు.

అన్నదాన భవనానికి విరాళం



విరాళం అందజేస్తున్న ఎమ్మెల్సీ, విప్ కంచర్ల శ్రీకాంత్

కందుకూరు, డిసెంబరు 14 (ఆంధ్ర జ్యోతి): స్థానిక కనిగిరి రోడ్డులోని అయ్యప్ప స్వామి ఆలయంలో నిర్మిస్తున్న అన్నప్ర సాద భవనానికి ఎమ్మెల్సీ, మండలి విప్ కంచర్ల శ్రీకాంత్ రూ.1,11,116లు విరాళంగా అందజే శారు. అయ్యప్ప సేవాసంఘం సభ్యు లకు శనివారం స్థానిక ప్రకాశం ఇంజనీరింగ్ కాలేజీలో ఈ మొత్తా న్ని అందజేశారు. కార్యక్రమంలో కమిటీసభ్యులు గురుస్వామి కేవీస్ వెంకటేశ్వర్లు, ఇస్కాల వెంకటనరసింహ్మాం, నల్లబోతుల మురళీ, మాదాల వెంకటేశ్వర్లు, కాటా చెంచురామయ్య, దాసరి శ్రీనివాసులు, ఉన్నం వీరాస్వామి, మాదాల నర్సింహారావు పాల్గొన్నారు.

సీతాకోకచిలుక.. గుంపుల కులుక!





రంగు రంగుల సీతాకోకచిలుకలు చూపరులను కట్టిపడేస్తున్నాయి. వాతావరణంలో చోటుచేసుకున్న మార్పులతో ఇవి గుంపులు గుంపు లుగా విహరిస్తూ పూలచెట్లపై సేదతీరుతున్నాయి. నెల్లూరు రూర ల్ మండలం బుజబుజ నెల్లూరు లోని పూలమొక్కలపై గుంపులుగా చేరిన సీతాకోక చిలుక లను చూసిన వారల్లా వాటిని పట్టుకునేం దుకు పోటీపడుతు న్నారు. కానీ అవి మాత్రం ఎవరికీ దొరకకుండా గాలిలో ఎగిరిపోతున్నాయి.





- స్టాఫ్ ఫొటోగ్రాఫర్, నెల్లూరు



సైకిల్ ట్రెండు.. ఆరోగ్యానికి మెండు!

- వ్యాయామం కోసం కొందరు.. రోజువారి పనులకూ ఎందరో! • మళ్లీ పుంజుకుంటున్న సైకిల్ వినియోగం

పెట్రోల్‌తో పనిలేదు.. పైసలెక్కువ అక్కర్లేదు.. పర్యావరణ హితం.. ఆరోగ్యానికి దోహదం.. సామాన్యుడి వాహనం.. మధ్యతరగతి నేస్తం.. అదే సైకిల్. సాంకేతికపరంగా ఎన్నెన్నో సౌకర్యాలు రావడంతో సైకిల్ వాడకం తగ్గిపోయింది. అయితే, మారుతున్న కాలానుగుణంగా ఆర్థికంగా ఉన్నా లేకున్నా ప్రతి ఒక్కరి చేతిలో ఒక బైక్ ఉంటోంది. కొద్దిగా ఆర్థిక పరిపుష్టి ఉన్నవాళ్ల ఇంటి ముందు కారే దర్శనమిస్తోంది. సుమారు దశాబ్దం నుంచి పల్లెల్లోనూ సై'కిల్' అవుతూ వచ్చింది. అయితే ప్రస్తుతం అనారోగ్య సమస్యలో లేదా ముందస్తు జాగ్రత్తో తెలియదు కానీ తిరిగి ప్రజల్లో మార్పు మొదలైంది. కొత్త జనరేషన్ పాత ట్రెండ్‌ను ఫాలో అవుతున్నారు. ఓ వైపు ఆరోగ్యం, మరోవైపు మానసికోల్లాసం కోసం చిన్నా పెద్దా అన్న తేడా లేకుండా సై అంటూ సైకిల్ తొక్కేస్తున్నారు. అందంగా, ఆరోగ్యంగా, నాజూగ్గా ఉండాలంటే ఆరోగ్యకర ఆహారపు అలవాట్లతోపాటు నిత్యం సైకిల్ తొక్కడం కూడా ఎన్నో ప్రయోజనాలు కలిగిస్తుందని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో పెరిగిన సైకిల్, సైక్లింగ్ వినియోగంపై ఆంధ్రజ్యోతి ప్రత్యేక కథనం..

- నెల్లూరు (విద్య, ఆంధ్రజ్యోతి)





రోజువారి పనులకూ సైకిల్‌పై సాగిపోతూ..



సైకిల్ ఓ మధుర జ్ఞాపకం. నాన్న సైకిల్ తొక్కుతుంటే వెనుక కూర్చొని పరిగెత్తుతున్న ప్రపంచాన్ని చూడటం ఎప్పటికీ మరువలేం. సైకిల్ నేర్చుకునే సమయంలో తగిలిన గాయాలన్నీ కూడా తీపి గుర్తులే. ఇంట్లో ఎవరికీ చెప్పకుండా సైకిల్‌పై స్నేహితులతో వెళ్లడం, ఇంటికొచ్చాక తిట్లు తినడం లాంటివి చాలామంది జ్ఞాపకాలు. దాదాపు రెండు, మూడు దశాబ్దాల క్రితం ఇంటికో సైకిల్ ఉంటే అదే గొప్ప. పొద్దున లేచింది మొదలు ఏ పనికి వెళ్లాలన్నా సైకిల్ ఒక్కటే దిక్కయ్యేది. ఎక్కువమంది స్కూల్, కాలేజ్ జీవితం సైకిల్‌తోనే గడిచిపోయింది. చిన్నప్పుడు చాలా యాక్టివ్‌గా నడుస్తూ, పరిగెత్తుతూ, ఆడుతూ సైకిల్ తొక్కుతూ ఇలా శరీరంలో ఏదోఒక కదలిక ఉంటూనే ఉండేది కాబట్టి ఎలాంటి నొప్పులు వచ్చేవి కావు. కానీ ఇప్పుడు గంటల తరబడి కంప్యూటర్లు, మొబైల్స్ ముందు కూర్చోవడమే పనైపోయింది. పిల్లల్లో కూడా ఎక్కువ కదలికలు ఉండడం లేదు. స్కూల్‌కు వెళ్లాలంటే బస్ లేదా ఆటో. అందుకే చిన్న వయసులోనే రాకూడని రోగాలన్నీ వస్తున్నాయి. బిజీబిజీ లైఫ్‌స్టైల్ కారణంగా చాలామంది వ్యాయా మానికి దూరమవుతున్నారు. శారీరక శ్రమ తక్కువ కావడం, ఉద్యోగ రీత్యా చిన్న వయసులోనే అధిక బరువు, ఆరోగ్య సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారు. ఎక్సర్‌సైజ్ చేయడానికి టైమ్ లేని వారికి బెస్ట్ ఆప్షన్ సైక్లింగ్ అని నిపుణులు చెబుతున్నారు. ఆఫీస్, షాపింగ్, ఇతర చిన్నచిన్న పనులకు సైకిల్‌ను వినియోగిస్తే ఫిజికల్‌గా యాక్టివ్‌గా ఉండడంతో పాటు శరీరానికి వ్యాయామం అందుతుందంటున్నారు.



సైక్లింగ్ జీవితాన్నే మార్చేస్తోంది!

ప్రస్తుత కాలంలో చాలామంది ఊబకాయం సమస్యతో బాధపడుతున్నారు. అందుకే ఫిట్‌గా, ఆరోగ్యంగా ఉండడానికి చాలామంది జిమ్‌లకు వెళ్లి చెమటలు చిందిస్తారు. అంతేగాక వాకింగ్, జాగింగ్, యోగా చేయడం లాంటివి చేస్తారు. అయితే అలా కాకుండా అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందించే సులభమైన, ఆహ్లాదకరమైన వ్యాయామం మాత్రం సైక్లింగ్ అనే చెప్పాలి. సైక్లింగ్ అనేది పూర్తి శరీర వ్యాయామం. ఇది మొకాళ్ల కండరాలు, ఎగువ శరీర కండరాలను బలపరుస్తుంది. రెగ్యులర్ సైక్లింగ్ కూడా మీ హృదయ ఆరోగ్యాన్ని మెరుగు పరుస్తుంది. ఇంకా శక్తిని పెంచు తుంది. బరువు తగ్గడంలో సహాయ పడుతుంది. మీరు ఎంత వేగంగా సైకిల్ తొక్కితే అంత వేగంగా కేలరీలు బర్న్ అవుతాయి. అన్ని వయసుల వారికి కూడా ఇది తగిన వ్యాయామం. చిన్నపిల్లలైనా, యువకులైనా, వృద్ధులైనా మీ ఫిట్‌నెస్‌కు అనుగుణంగా సైకిల్ తొక్కవచ్చు. అలాగే సైక్లింగ్ పర్యావరణాన్ని కలుషితం చేయదు. ఇది ట్రాఫిక్ జామ్‌లను తగ్గించడంలో కూడా సహాయపడుతుంది. ఇంకా పర్యావరణానికి మేలు చేస్తుంది.

ఆరోగ్య ప్రయోజనాలెన్నో

ప్రతిరోజూ వ్యాయామంతో పాటు ఒక గంట సైక్లింగ్ చేస్తూ శరీరంలో చాలా మార్పులు వస్తాయి. శరీరం ఎక్కువగా అలసిపోకుండా ఉంటుంది. గుండెపై ఎక్కువగా ఒత్తిడి పడకుండా ఉంటుంది. శరీరంలో పాదాల నుంచి ప్రతి అవయవం లో కదలిక రావడంతోపాటు రక్త ప్రసరణ మెరుగు పడుతుంది. ప్రతి అవయవానికి ఆక్సిజన్ సరఫరా అవుతుంది. బీపీ అదుపులో ఉండడం, తొడల భాగంలో పేరుకుపోయిన కొవ్వు కరగడం, మోకాళ్లకు చక్కటి వ్యాయామం లభించి బరువు తగ్గుతారు. అలాగే నరాల వాపుల సమస్యలతో బాధపడేవారికి సైక్లింగ్ మంచి వ్యాయామం. కాళ్లలో కండరాలు బలపడి రక్తం సరఫరా అవడంతోపాటు మెడనొప్పి నడుమునొప్పి సమస్యల నుంచి ఉపశమ నం కలుగుతుంది. అదేవిధంగా షుగర్ ఉన్నవారు సైకిల్ తొక్కితే ఇన్సులిన్‌ను నిరో దించే శక్తి తగ్గి, స్వీకరించే శక్తి పెరుగు తుంది. మోనోపాజ్ దశలో ఉన్న స్త్రీలు మంచి ఫలితాలు పొందవచ్చు. హార్మోన్ల ఉత్పత్తి పెరుగుతుందని ఆరోగ్య నిపుణులు చెపుతున్నారు. సైక్లింగ్ చేయాలంటే ఇప్పుడు అర్జంట్‌గా రోడ్డుపైన తొక్కాలని కాదుకానీ అవకాశం లేకుంటే ఇంట్లోనే ఒక ప్రదేశంలో ఫిట్ చేసుకునే సైకిల్స్ మార్కెట్లో చాలానే ఉన్నాయి. ఎక్కడికీ వెళ్లకుండా ఇంట్లోనే సైక్లింగ్ చేస్తూ ఈ బెనిఫిట్స్ అన్నింటినీ పొందవచ్చు. వీలైతే సైకిల్ కొనుక్కుని రోడ్డుపై అలా ఒక అరగంట పాటు చక్కర్లు కొట్టండి. లేదా ఇంట్లోలో అమర్చుకుని కొద్దిసేపు తొక్కండి.. ఇంకెందుకు ఆలస్యం ఈ రోజు నుంచే సైక్లింగ్‌ను ప్రారంభించండి.

ఏ పనికైనా సైకిల్‌పైనే..



పరుగుల జీవనంలో ఆరోగ్యాన్ని పరిరక్షించుకునేందుకు సైకిల్ ఒక వ్యాయామం. ఏ పనికైనా సరే సైకిల్‌పైనే వెళతాను. ఎంత దూరమైనా, ఎన్ని పనులున్నా కూడా సైకిల్‌పై వెళ్లి పనులన్నీ చక్కబెట్టు కుని వస్తాను. దీనివల్ల శరీరం అంతా ఉత్సాహంగా ఉండటంతో పాటు ఆరోగ్యంగా కూడా ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉన్నాను. నేటితరం యువత కూడా సైకిల్ తొక్కడం వలన కలిగే ప్రయోజనాలను గుర్తించి సైకిల్ తొక్కితే ఎలాంటి అనారోగ్యాలకు గురి కాకుండా ఉంటారు.

- కాసా వెంకటస్వామి

ఆరోగ్యంగా ఉన్నా



సైకిల్ తొక్కుతూ పనులు చేసుకుంటుండడంతో ఆరోగ్యంగా ఉన్నాను. శరీరం అంతా కూడా రోజంతా ఉత్సాహంగా ఉండడం తోపాటు అన్ని పనులు ప్రశాంతంగా చేసుకుంటాను. మోకాళ్లకు చక్కటి వ్యాయామం లభించి బరువు తగ్గడంతోపాటు చిన్నచిన్న సమస్యలను అధిగమిస్తున్నా. సైక్లింగ్ మంచి వ్యాయామం. కాళ్లలో కండరాలు బలపడి రక్తం సరఫరా అవడంతో పాటు మెడనొప్పి నడుమునొప్పి సమస్యల నుంచి ఉపశమనం కలుగుతుంది.

- ఎస్‌కె.ఏజాజ్

నెల్లూరులో 'జోస్ అలుక్కాస్' ప్రారంభం

- నటి పాయల్ రాజ్‌పుత్‌తోపాటు ప్రముఖుల హాజరు



'జోస్ అలుక్కాస్' షోరూంను ప్రారంభిస్తున్న నటి పాయల్ రాజ్‌పుత్, పక్కన ఎమ్మెల్యేలు శ్రీధర్‌రెడ్డి, ప్రశాంతిరెడ్డి, షోరూం అధినేతలు వర్గీస్ అలుక్కాస్, పాల్‌జే అలుక్కాస్, జాన్ అలుక్కాస్

నెల్లూరు (సాంస్కృతికం) డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి) : ప్రముఖ ఆభరణాల సంస్థ జోస్ అలుక్కాస్ ఆభరణాల షోరూంను శనివారం నెల్లూరులో ప్రముఖ హాలీవుడ్ నటి పాయల్ రాజ్‌పుత్ ప్రారంభిం చారు. నగరంలోని మినీబైపాస్ రోడ్డులో ఏర్పాటు చేసిన ఆ సంస్థ 60వ షోరూం ప్రారంభోత్సవంలో నెల్లూరు రూరల్, కోవూరు ఎమ్మెల్యేలు కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి తదితర ప్రముఖులు పాల్గొన్నారు. ముందుగా షోరూం ఎదుట అభిమానులను రాయల్ రాజ్‌పుత్ అప్యాయంగా పలకరించింది. అనంతరం ఎమ్మెల్యేలతో కలిసి ఆమె జ్యోతిప్రజ్వలన చేసి ఆభరణాల వ్యాపారాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా పాయల్ రాజ్‌పుత్ షోరూమ్‌లోని బంగారు, వెండి, ప్లాటినం, డైమండ్ ఆభరణాలను ప్రదర్శించారు. షోరూమ్‌లోని ఆభరణాల విశిష్టతను తెలియజేశారు. అనంతరం జోస్ అలుక్కాస్ అధినేతలు వర్గీస్ అలుక్కాస్, పాల్‌జే అలుక్కాస్, జాన్ అలుక్కాస్‌లు విలేకరులతో మాట్లాడారు. తాము ఏటా 10 షోరూంలు ప్రారంభిస్తూ వంద షోరూమ్‌లు ఏర్పాటు చేయాలన్నదే లక్ష్యంగా చెప్పుకొచ్చారు. షోరూమ్ ప్రారంభం సందర్భంగా రూ.60 వేలు బంగారు ఆభరణాలు లేదా వజ్రాలు కొనుగోలుపై బంగారు నాణెం ఉచితంగా ఇస్తామన్నారు. ఈ ఆఫర్ ఈ నెల 18వ తేదీ వరకు ఉంటుందన్నారు. అలాగే వజ్రాభరణాలపై 20 శాతం, ప్లాటినం ఆభరణాలపై 7 శాతం డిస్కౌంట్ ఇస్తున్నట్లు చెప్పారు. వెండి ఆభరణాలపై తరుగు, కూలీ లేవన్నారు. పాత బంగారు ఆభరణాలు ఇచ్చి హాల్‌మార్క్ కొత్త బంగారు ఆభరణాలను తీసుకోవచ్చని ఈ అవకాశాన్ని ప్రజలందరూ వినియోగించుకోవాలని కోరారు.

దూసుకొచ్చిన మృత్యువు

- అతివేగంగా బైక్ నడుపుతూ మరో బైక్ ఢీ • వృద్ధుడి దుర్మరణం

నెల్లూరు(క్రైం), డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి) : మితిమీరిన వేగంతో వస్తున్న ఓ బైక్ మరో బైక్‌ను ఢీ కొనడంతో ఒక వృద్ధ కార్మికుడు దుర్మ రణం చెందాడు. ఈ ప్రమాదం నెల్లూరులోని ఏసీ సుబ్బారెడ్డి స్టేడియం సమీపంలో శనివారం చోటుచేసుకుంది. పోలీసుల కథనం మేరకు... నెల్లూరు వెంగళరావునగర్‌లో కే ఇమ్మానుయేల్ (67), జీవ దంపతులు నివసిస్తున్నారు. వారికి ఇద్దరు పిల్లలు. ఇమ్మానుయేల్ పెయింట్ పను లు చేసుకుంటూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. క్రిస్మస్ పండుగ సమీపిస్తుండటంతో కొండాయ పాళెం గేటు సమీపంలోని ఓ చర్చికి పెయింట్ వేసేందుకు శనివారం వెళ్లాడు. ఏసీ సుబ్బారెడ్డి స్టేడియం సమీపంలోని దుకాణంలో టీ తాగి ద్విచక్ర వాహనంపై రోడ్డు దాటుతుండగా కొండా యపాళెం గేటు వైపు నుంచి మితిమీరిన వేగం తో వస్తున్న బైక్ అతనిని ఢీకొంది. దీంతో ఇమ్మా నుయేలుకు తీవ్రగాయాలయ్యాయి. ప్రమాదానికి కారణమైన బైక్ నడుపుతున్న వ్యక్తి పరారయ్యా డు. బాధితుడిని స్థానికులు జీజీహెచ్‌కు తరలిం చారు. అక్కడ చికిత్స పొందుతూ కొద్దిసేపటికే మృతి చెందాడు. బాధిత కుటుంబం ఫిర్యాదుతో సౌత్‌ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ వెంకటరెడ్డి ఘటనా స్థలాన్ని, వైద్యశాలలో మృతదేహాన్ని పరిశీలిం చారు. పోస్టుమార్టం నిమిత్తం మార్చురీకి తర లించి కేసు దర్యాప్తు చేస్తున్నారు. ప్రమాదానికి కారణమైన బైక్‌ను స్వాధీనం చేసుకున్నారు.

వైభవంగా అయ్యప్ప పడిపూజ



నెల్లూరు (సాంస్కృతికం), (ఆంధ్రజ్యోతి) : నగరంలోని అయ్యప్పస్వామి ఆలయంలో జరుగుతున్న మండల పూజల్లో భాగంగా శనివారం రాత్రి పడిపూజ వైభవంగా జరిగింది. ఉదయం పాలాభిషేకం, మహాగణపతి హోమం, ఉషఃపూజ, శ్రీవేలి ఉత్సవం, నవకాభిషేకం, కలిశ పూజ, ఉచ్ఛ పూజ, అన్నప్రసాద వితరణ జరిగాయి. సాయంత్రం పూలంగి సేవ, దర్శనం, మహాదీపా రాధన, అత్తాళం పూజ, భగవతిసేవ, శ్రీవేలి ఉత్సవం జరిగాయి. ఆలయ ఛైర్మన్ గూడల శేషగిరిరావు, ప్రధాన కార్యదర్శి కత్తుల వెంకటరత్నం, కోశాధికారి గడ్డం రత్నయ్య, కమిటీ సభ్యులు పర్యవేక్షించారు.

బస్టాండ్లలో మెరుగైన సౌకర్యాలు కల్పించాలి

● ఆర్టీసీ జోనల్ చైర్మన్ సురేష్‌రెడ్డి



గ్యారేజీని పరిశీలిస్తున్న సురేష్‌రెడ్డి

నెల్లూరు(స్టోన్‌హౌస్‌పేట), డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి) : ఆర్టీసీ బస్టాండ్లలో ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని సంస్థ నెల్లూరు జోనల్ చైర్మన్ సన్నపురెడ్డి సురేష్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. నెల్లూరులోని ఆర్టీసీ ప్రధాన బస్టాండు, ఆత్మకూరు బస్టాండు, గ్యారేజీలను ఆయన శనివారం ఆకస్మికంగా పరిశీలించారు. ప్రధాన బస్టాండులో డ్రైవర్ల విశ్రాంతి గృహం అపరిశుభ్రంగా ఉండటంతో కాంట్రాక్టరుపై అసహనం వ్యక్తం చేశారు. దూరప్రాంతాల నుంచి వచ్చే డ్రైవర్లు భోజనం చేసి విశ్రాంతి తీసుకునే ప్రాంతం ఇంత అపరిశుభ్రంగా ఉండటం మంచిది కాదని, పని చేయలేకపోతే వెళ్లిపోవాలని హెచ్చరించారు. దాతల సాయంతో సౌకర్యాల కల్పనకు కృషి చేస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో 1వ డిపో మేనేజర్ మురళీ కూడా పాల్గొన్నారు.

కనుల పండువగా పెంచలోకి కల్యాణం



పెంచలకోన శనివారం భక్తులతో కిక్కిరిసిపోయింది. లక్ష్మీనరసింహ స్వామి, ఆదిలక్ష్మీ, చెంచులక్ష్మీ అమ్మవార్లను ప్రత్యేకంగా అలంకరించి పూజలు నిర్వహించారు. అనంతరం స్వామి, అమ్మవార్లకు వేద పండితుల మంత్రోచ్ఛరణల నడుమ కల్యాణం నిర్వహించారు. భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించినట్లు ఆలయ ఈవో పోరెడ్డి శ్రీనివాసులురెడ్డి తెలిపారు.

- రాపూరు, (ఆంధ్రజ్యోతి)

ఎస్‌పీకే వ్యవసాయ విధానంపై నేడు అవగాహన సదస్సు

నెల్లూరు(వ్యవసాయం), డిసెంబరు 14(ఆంధ్రజ్యోతి): సుభాష్ పాలేకర్ కృషి(ఎస్‌పీకే) వ్యవసాయ విధానంపై సేవ్ సంస్థ, నెల్లూరు మిద్దెతోటల సమూహం, సింహపురి సేంద్రీయ వ్యవసాయదారుల సంఘం, ఎస్‌పీకే ఆచరణ రైతులు, ఔత్సాహికుల ఆధ్వర్యంలో ఆదివారం అవగాహన సదస్సు జరగనుంది. నెల్లూరులోని అపోలో ఆసుపత్రి సమీపంలో గల జెట్టి శేషారెడ్డి మెమోరియల్ ట్రస్టు భవన్‌లో ఈ సదస్సు నిర్వహిస్తున్నట్లు ఎస్‌పీకే విధాన సాధకుడు, ప్రచారకుడు విజయరామ్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఆసక్తి కలిగిన రైతులు, ఔత్సాహికులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



పాపిరెడ్డి చెరువు భూమిలో వెలసిన నిర్మాణాలు

కబ్జా కోరల్లో చెరువు భూములు

● అక్రమ నిర్మాణాలు, ఇటుక బట్టీలు, ప్లాట్లు ● అధికారుల ఉదాసీనత

కావలి టౌన్, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి): సాగు, తాగునీటి కల్పతరువులైన చెరువులు కబ్జారాయుళ్ల చేతుల్లో పడి రోజురోజుకు ఆక్రమణలకు గురి అవుతూ కుదించుకుపోతున్నాయి. ప్రభుత్వ స్థలాలు ఆక్రమణకు మిగలకపోవడంతో వారి దృష్టి ఇపుడు చెరువులపై పడింది. వాటిని ఆక్రమించడం పంటభూములుగా మార్చడం, ఇటుక బట్టీల ఏర్పాటు, అక్రమ నిర్మాణాలు చేపడుతూ సొమ్ము చేసుకుంటున్నారు. ఇంతజరుగుతున్నా సంబంధిత అధికారులు అతమకేమి పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారు.

● కబ్జాకు గురైన చెరువులివే..

పట్టణ పరిధిలోని పెద్దచెరువు 619ఎకరాల విస్తీర్ణంలో వుండగా సుమారు 100 ఎకరాలకు పైగా కబ్జాకు గురైనట్లు అనధికార లెక్కలు చెబుతున్నాయి. పాపిరెడ్డి చెరువు 132.62 ఎకరాలు విస్తీర్ణంలో ఉండగా 60ఎకరాలకు పైగా కబ్జాకు గురైంది. ముసునూరు మందాటి చెరువు 170ఎకరాలుంగా 50ఎకరాలు, తుమ్మలపెంట చెరువు 660ఎకరాలుండగా 150 ఎకరాలు కబ్జాకు గురైంది. కొత్తపల్లి రాజువారి చింతలపాలెం చెరువులు సగానికి సగం ఆక్రమణలకు గురైంది. బోగోలు మండలంలోని 14చెరువులు 2167 ఎకరాల విస్తీర్ణంలో ఉండగా 450 ఎకరాలు, దగదర్తి మండలంలో 12 చెరువులు 1379 ఎకరాల విస్తీర్ణంలో ఉండగా 300 ఎకరాలు కబ్జాకు గురైంది.

● అక్రమ నిర్మాణాలు

కబ్జాకు గురైన కావలి పెద్ద చెరువు భూములను పంట భూములుగా మార్చి వరి, జాయాయిల్, తదితర పంటలను పండించుకుంటూ సొమ్ము చేసుకుంటున్నారు. కొంత మంది ఏకంగా ఇటుకబట్టీలను ఏర్పాటు చేసుకుని భూమితో పాటు మట్టిని కొల్లకొట్టి ఇటుకల వ్యాపారం చేసుకుంటున్నారు. పాపిరెడ్డి చెరువు పరిధిలోని పట్టా భూములను ఆక్రమించి ఇళ్ల ప్లాట్లుగా మార్చారు. మందాటి చెరువు స్థలాల్లో అక్రమ నిర్మాణాలు కొనసాగుతున్నాయి. చెరువు కట్టను సైతం నరికి అక్రమ నిర్మాణాలు చేపడుతున్నా ప్రశ్నించేవారే లేరు. తుమ్మలపెంటి చెరువు, రాజువారిచింతలపాలెం, కొత్తపల్లి చెరువుల భూముల పరిస్థితి అలాగే ఉంది.

పోలీసుల అదుపులో నిందితుడు

ఉదయగిరి, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి): మహిళ మెడలో సరుడు చోరీ ఘటనలో శనివారం తెల్లవారుజామున మరో వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మండలంలోని గన్నేపల్లి పంచాయతీలో వెలసి ఉన్న శ్రీఅడవిపేరంటాలమ్మ ఆలయ సమీపంలో శుక్రవారం కోదారి పద్మావతి మెడలో ముగ్గురు వ్యక్తులు సరుడు చోరీ చేసి పారిపోయిన విషయం విధితమే. వారు ముగ్గురు హైదరాబాదు బస్సులో వెళుతుండగా గండిపాళెం గ్రామంలో స్థానికులు పట్టుకునే క్రమంలో ఇద్దరు తప్పించుకోగా ఒకరు దొరికారు. మిలిగిన ఇద్దరి కోసం ఎస్‌ఐ కర్నాటి ఇంద్రసేనారెడ్డి తన సిబ్బందితో గాలింపు చర్యలు చేపడుతుండగా వరికుంటపాడు మండలం గొల్లపల్లి వద్ద సంచరిస్తుండడంతో అదుపులోకి తీసుకొని స్టేషన్‌కు తరలించారు.

రాత్రంతా జాగారం

ఉదయగిరి రూరల్, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి): దొంగలు సంచరిస్తున్నారన్న సమాచారంతో అటు ఉదయగిరి, ఇటు వరికుంటపాడు మండలాల ప్రజలు శుక్రవారం రాత్రంతా జాగారం చేయాల్సిన పరిస్థితి నెలకొంది. గన్నేపల్లి పంచాయతీ పరిధిలోని ఓ వృద్ధురాలి మెడలోని బంగారు సరుడును చోరీ చేసిన ముగ్గురు యువకుల్లో ఒకరు పట్టుబడగా మరో ఇద్దరు పరారయ్యారు. వారి ఆచూకీ కోసం పోలీసులతో కలిసి గ్రామస్థులు, యువకులు విస్తృతంగా గాలింపు చర్యలు చేపట్టారు. సమాచారం తెలుసుకున్న ఆయా మండలాల సమీప గ్రామాల ప్రజలు వీధులు, నివాసాల వద్ద రాత్రంతా గాలించారు. ఈనేపథ్యంలో మరో దొంగను అర్ధరాత్రి సమయంలో వరికుంటపాడు మండలం గొల్లపల్లిల్లో పట్టుకున్నారు. పోలీసులు రాత్రి సమయాల్లో గస్తీ నిర్వహించేలా చర్యలు చేపట్టాలని గ్రామస్థులు కోరుతున్నారు.

దాడి చేశాడంటూ ఫిర్యాదు

చేజర్ల, డిసంబరు14 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ఆదురుపల్లి గ్రామంలోని చిత్తలూరు వీరభద్రస్వామి ఆలయానికి చెందిన భూములను ఆదురుపల్లి గ్రామానికి చెందిన జేసిబి పెంచలయ్య ఆక్రమించాడు. దీంతో గ్రామానికి చెందిన చీర్ల వెంకటేశ్వర్లు అతడిని ప్రశ్నించినందుకు మారణాయుధాలతో దాడికి యత్నించినట్లు శనివారం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదుచేశాడు. గ్రామంలో విచారించి నిందితుడిపై కఠిన చర్యలు తీసుకోవాలని, అలాగే దేవస్థానం భూమి అన్యాక్రాంతం కాకుండా చూడాలని చీర్ల వెంకటేశ్వరు కోరాడు.

చికెన్ ధరలు

నెల్లూరు పౌల్ట్రీ అసోసియేషన్

	కిలో
బాయిలర్ లైవ్	103
లేయర్ లైవ్	105
స్కిన్ చికెన్	194
స్కిన్‌లెస్	214
లేయర్	178

బంగారం, వెండి ధరలు

బంగారం (22 క్యారెట్లు)

ఒక గ్రాము ధర	రూ.7354
వెండి కిలో ధర	రూ. 91,800
వెండి ఒక గ్రాము	రూ.94.80

కోవూరులో నగదు చోరీ

కోవూరు, డిసెంబరు14,(ఆంధ్రజ్యోతి): స్థానిక కోదండరామాలయం సమీపంలో నివాసముంటున్న ఎక్సైజ్ కానిస్టేబుల్ రామప్రసాద్ ఇంట్లో శనివారం గుర్తు తెలియని వ్యక్తులు రూ 60,000 నగదు, వెండి వస్తువుల్ని అపహరించుకు వెళ్లినట్లు తెలిసింది. కానిస్టేబుల్ రామప్రసాద్ డ్యూటీకి వెళ్లగా, కుటుంబ సభ్యులు నెల్లూరుకి వెళ్లి వచ్చేలోగా ఇంటి తలుపులు పగులగొట్టి ఉండటాన్ని గుర్తించారు. బీరువాలో దాచుకున్న రూ 60,000 నగదు, వెండి వస్తువుల్ని దొంగలు అపహరించుకు పోయినట్లు తెలిసింది. ఈ విషయమై పోలీసులు విచారిస్తున్నారు.

ప్రచార ఆర్భాటమే!

● కదలిక లేని కొత్త రేషన్‌కార్డులు
● ఈనెల 2 నుంచి దరఖాస్తుల స్వీకరణంటూ ప్రకటన
● 15వ తేదీ వచ్చినా ఆ ఊసే లేదు



నెల్లూరు(హరనాథపురం), డిసెంబరు 14(ఆంధ్రజ్యోతి) : కొత్తగా రేషన్ కార్డులు పంపిణీ చేస్తాం... పాతవాటిలో మార్పులు, చేర్పులకూ అవకాశమిస్తామంటూ ప్రభుత్వం చేసిన ప్రకటన ప్రచార ఆర్భాటంగానే మిగిలిపోయింది. రేషన్‌కార్డులకు సంబంధించి ఈ నెల 2వ తేదీ నుంచి దరఖాస్తుల స్వీకరణకు ఆదేశాలొచ్చాయని, అర్హులు దరఖాస్తు చేసుకోవాలని అధికార కూటమి పార్టీల నాయకులు ప్రచారం చేశారు. కొందరు అధికారులు సైతం ఇదేవిధంగా ప్రచారం చేశారు. కానీ, డిసెంబరు 2వతేదీ పోయి 15వ తేదీ వచ్చినా రేషన్ కార్డుల ఊసే వినిపించడం లేదు. దరఖాస్తుల కోసం సచివాలయాలకు వెళితే తమకు ఎలాంటి ఆదేశాలు రాలేదని ప్రభుత్వంపై ప్రజలు మండిపడుతున్నారు.

వైసీపీ హయాంలో రేషన్ కొత్త కార్డుల మంజూరు జరగలేదు. పైగా అప్పటి వరకు ఉన్న కార్డుల రంగు మార్చేసింది. రేషన్‌కార్డులపై జగన్, రాజశేఖర్ రెడ్డి ఫొటోలు ముద్రించి లబ్ధిదారులకు అందచేసింది. అయితే కూటమి ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తుండటంతో ప్రకటించిన విధంగానే కొత్త రేషన్ కార్డులు ఇస్తుందని ఆశా వహులు భావించారు. దీనికి తోడు ప్రస్తుత రేషన్‌కార్డుల స్థానంలో కొత్త కార్డులు కూడా అందచేసేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు, ఎలాంటి ఫొటోలు లేకుండా రాష్ట్ర ప్రభుత్వ రాజముద్రతో కార్డులు అందజేయనుందని ప్రచారం జరిగింది. పౌరసరఫరాల శాఖ వారు లేత పసుపు రంగు కార్డుపై ప్రభుత్వ అధికార చిహ్నం ఉన్న నమూనాతోపాటు వివిధ రకాల నమూనాలను ప్రభుత్వానికి సమర్పించినట్లు సమాచారం. ఈ నమూనాలను పరిశీలించి ప్రభుత్వ ఆమోదించిన తరువాత కొత్తకార్డులను ముద్రించి లబ్ధిదారులకు పంపిణీ చేయాలని నిర్ణయించినట్లు తెలిసింది. అయితే తాజాగా కొత్తకార్డుల అంశాన్ని ప్రభుత్వం పక్కన పెట్టేసిందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

'ఏపీ స్కూల్ ఎడ్యుకేషన్' జిల్లా కార్యవర్గం ఎన్నిక



ప్రమాణం చేస్తున్న నూతన కమిటీ సభ్యులు

నెల్లూరు(విద్య), డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి) : ఆంధ్రప్రదేశ్ స్కూల్ ఎడ్యుకేషన్ సర్వీసెస్ అసోసియేషన్ జిల్లా కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నెల్లూరులోని జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో శనివారం ఆ సంఘం సర్వసభ్య సమావేశం జరిగింది. కమిటీ నూతన అధ్యక్షుడిగా కే రాజేంద్ర ప్రసాద్, ప్రధాన కార్యదర్శిగా ఎస్ సురేష్, కోశాధికారిగా సీహెచ్ వెంకటేశ్వర్లు, అసోసియేట్ అధ్యక్షుడిగా ఏవీ సురేష్, ఉపాధ్యక్షులుగా కే ప్రభాకర్, ఏ గిరీష్‌చంద్ర, ఆర్ మోహన్‌రావు, పీ స్వర్ణలత, జే ప్రశాంత్, నిర్వాహక కార్యదర్శిగా పీ మస్తాన్, మహిళా కార్యదర్శిగా బీ గీతావాణి ఇతర సభ్యులు ఎన్నికయ్యారు. విద్యాశాఖ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని నూతన అధ్యక్షుడు పేర్కొన్నారు. వీ వజ్రబాబు ఎన్నికల అధికారిగా వ్యవహరించగా ఏడీలు పీ రఘురామయ్య, కే గోపాల్, కే లక్ష్మీ ప్రసన్న పలు సూచనలు, సలహాలు అందచేశారు. కార్యక్రమంలో అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షురాలు బీ పద్మకుమారి, గౌరవాధ్యక్షుడు ఏ స్వాములు పాల్గొన్నారు.

ట్రూ అప్ చార్జీలు రద్దు చేయాలి



మిలీనియం సబ్‌స్టేషన్ వద్ద ఆందోళన చేస్తున్న సీపీఎం శ్రేణులు

● విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద సీపీఎం ఆందోళన

నెల్లూరు (వైద్యం), డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి) : విద్యుత్ ట్రూ అప్ చార్జీలను ఎత్తి వేయాలంటూ సీపీఎం శ్రేణులు నెల్లూరులోని మినీబైపాస్ మిలీనియం సబ్‌స్టేషన్ వద్ద శనివారం ఆందోళన చేపట్టాయి. పార్టీ జిల్లా కార్యదర్శి మూలం రమేష్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. నగర కార్యదర్శి కత్తి శ్రీనివాసులు ఆధ్వర్యంలో 4వ డివిజన్ కిసాన్‌నగర్ విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద కూడా ఆందోళన చేశారు. అనంతరం విద్యుత్ బిల్లులను తగుల బెట్టారు. ఈ సందర్భంగా మూలం రమేష్ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో విద్యుత్ బిల్లుల బాదుడే బాదుడు అంటూ టీడీపీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందన్నారు. అయితే ఈ ప్రభుత్వంలో ట్రూ అప్ చార్జీల పేరుతో రాష్ట్ర ప్రజలపై రూ.18వేల కోట్ల భారాన్ని మోపుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ట్రూ అప్ చార్జీలను ప్రభుత్వమే భరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమాల్లో నాగేశ్వరరావు, షేక్ మస్తాన్‌బీ, సూర్యనారాయణ, కాయం శ్రీనివాసులు, మూలం ప్రసాద్, అల్లంపాటి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

కాంట్రాక్ట్ లెక్చరర్ల సమస్యలు పరిష్కరిస్తాం

● జేఏసీ నేతలకు సీఎం చంద్రబాబు హామీ



సీఎం చంద్రబాబుకు వినతిపత్రం ఇస్తున్న జేఏసీ నాయకులు

నెల్లూరు(విద్య), డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి) : దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న కాంట్రాక్ట్ లెక్చరర్స్ సమస్యలను పరిష్కరించి వారికి న్యాయం చేస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హామీ ఇచ్చినట్లు కాంట్రాక్ట్ లెక్చరర్స్ జేఏసీ పేర్కొంది. ఆ జేఏసీ నాయకులు శనివారం మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో ముఖ్యమంత్రికి వినతిపత్రం అందచేశారు. జేఏసీ కోచైర్మన్ కల్లూరి శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రభుత్వ జూనియర్, డిగ్రీ, పాలిటెక్నిక్ కళాశాలల్లో కాంట్రాక్ట్ లెక్చరర్స్ సర్వీస్ రెగ్యులరైజేషన్ పెండింగ్ ఉందన్నారు. అసంపూర్తిగా నిలిచిపోయిన ఈ అంశాన్ని పూర్తి చేసి తమకు న్యాయం చేయాలని కోరారు. లెక్చరర్ల రెగ్యులరైజేషన్ పెండింగ్ అంశంతో పాటు అన్ని అంశాలను పరిగణలోకి తీసుకుని తగిన న్యాయం చేస్తానని సీఎం హామీ ఇచ్చినట్లు జేఏసీ నేతలు తెలిపారు.

టిడ్కో ఇళ్లలో వసతులు కల్పించాలి

● కలెక్టర్‌తో చైర్మన్ అజయ్‌కుమార్ భేటీ



కలెక్టర్‌తో అజయ్‌కుమార్, మల్లికార్జున యాదవ్, కిషోర్ తదితరులు

నెల్లూరు(స్టోన్‌హౌస్‌పేట), డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి) : ఏపీ టిడ్కో చైర్మన్ వేములపాటి అజయ్ కుమార్ శనివారం కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్‌తో భేటీ అయ్యారు. జిల్లాలో పూర్తయిన టిడ్కో ఇళ్లలో వసతులు కల్పించడం, లబ్ధిదారులను ఆ నివాసాలకు రప్పించడంపై చర్చించారు. టిడ్కో ఇళ్ల వద్ద జరుగుతున్న అసాంఘిక కార్యక్రమాలను కట్టడి చేయాలని, అల్లీపురం వద్ద అతిపెద్ద వాటర్ ట్యాంక్ నిర్మించినా నీటిని సరిగా అందించలేక పోతున్నామన్నామని అజయ్ పేర్కొన్నారు. ఈ సమస్యల పరిష్కారంపై కలెక్టర్‌తో చర్చించామన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు నూనె మల్లికార్జున యాదవ్, గునుకుల కిషోర్, జమీర్, రిషికేష్ యాదవ్, శరత్, ప్రశాంత్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

రెడ్‌క్రాస్ కేన్సర్ ఆసుపత్రికి రూ. 4లక్షల విరాళం

నెల్లూరు (వైద్యం), (ఆంధ్రజ్యోతి) : నెల్లూరులోని ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ కేన్సర్ ఆసుపత్రికి రూ.4 లక్షల విరాళం లభించింది. చింత లలితమ్మ జ్ఞాపకార్థం దేవళ్ల శ్యామల అనే దాత శనివారం కేన్సర్ ఆసుపత్రిలో విరాళం చెక్కును రెడ్‌క్రాస్ జిల్లా చైర్మన్, ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డికి అందించారు. కార్యక్రమంలో మేనేజింగ్ కమిటీ సభ్యుడు ఎంవీ సుబ్బారెడ్డి, చీఫ్ మెడికల్ అధికారి డాక్టర్ లక్ష్మీ, మెడికల్ సూపరింటెం డెంట్ డాక్టర్ నాగేశ్వరరావు, ఆర్థోపెడిక్ వైద్యుడు డాక్టర్ హరికృష్ణారెడ్డి, కేన్సర్ ఆసుపత్రి జనరల్ మేనేజర్ భక్తవత్స లరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



విరాళం చెక్కును అందిస్తున్న దాత శ్యామల

వివాహిత అదృశ్యంపై కేసు

నెల్లూరు(క్రైం), (ఆంధ్రజ్యోతి) : వివాహిత అదృశ్యమైన ఘటనపై నవాబుపేట పోలీసులు శనివారం కేసు నమోదు చేశారు. పోలీసుల సమాచారం మేరకు.. నెల్లూరులోని ఉస్మాన్ సాహెబ్‌పేటలో క్రాంతికుమార్, హారిక దంపతులు నివసిస్తున్నారు. ఈ నెల 13న హారిక ఇంటి నుంచి అదృశ్యమైంది. భర్త ఆమె కోసం గాలించినా జాడ తెలియక పోవడంతో శనివారం నవాబుపేట పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

కుష్ఠు, క్షయ వ్యాధుల నివారణకు ప్రత్యేక కృషి

● జిల్లా అదనపు వైద్యాధికారి డాక్టర్ ఖాదర్‌వలి



వైద్య చికిత్స తీరును పరిశీలిస్తున్న డాక్టర్ ఖాదర్‌వలి

నెల్లూరు (వైద్యం), డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలో క్షయ, కుష్ఠు వ్యాధుల నివారణకు వైద్య ఆరోగ్య శాఖ ప్రత్యేకంగా కృషి చేస్తోందని జిల్లా అదనపు వైద్యాధికారి డాక్టర్ ఖాదర్‌వలి వెల్లడించారు. నెల్లూరులోని జిల్లా క్షయ నివారణ కేంద్రంలో ఉన్న పరీక్ష కేంద్రాన్ని, డామియన్ ఫౌండేషన్ ట్రస్ట్, చాకలివీధి, రాయాజీవీధి పట్టణ ఆరోగ్య కేంద్రాలను శనివారం ఆయన తనిఖీ చేశారు. వ్యాధుల నిర్ధారణ పరీక్షలు, చికిత్సలను పరిశీలించారు. రెండు వారాలకు మించి దగ్గు, జ్వరం, ఆకలి లేకపోవటం, బరువు తగ్గటం వంటి లక్షణాలతో బాధపడుతున్న వారు దగ్గరలోని ప్రభుత్వ ఆసుపత్రిలో పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. చర్మంపై స్పర్శలేని రాగి రంగు మచ్చలు ఉంటే కుష్ఠువ్యాధి పరీక్షలు చేయించుకోవాలన్నారు.

'స్త్రీనిధి'ని వినియోగించుకోవాలి: డీఆర్‌డీఏ పీడీ నాగరాజకుమారి

నెల్లూరు(హరనాథపురం), (ఆంధ్రజ్యోతి) : పొదుపు సంఘాల మహిళలు స్త్రీనిధి రుణాలను వినియోగించుకోవాలని డీఆర్‌డీఏ పీడీ నాగరాజకుమారి సూచించారు. శనివారం విజయవాడ నుంచి సెర్ప్ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ నిర్వహించిన జూమ్ కాన్ఫరెన్స్‌లో ఆమె డీఆర్‌డీఏ సమావేశ మందిరం నుంచి పాల్గొన్నారు. అనంతరం మాట్లాడుతూ 'స్త్రీనిధి' వల్ల ప్రతి పొదుపు మహిళా ఇంటివద్దనే ఉండి సులభంగా రుణాలు పొందే వీలు కలుగుతోందన్నారు. ఈ కార్యక్రమంలో స్త్రీనిధి ఏజీఎం కామాక్షమ్మ, మండల సమాఖ్య, పట్టణ సమాఖ్య అధ్యక్షులు పాల్గొన్నారు.

కావలి

కందుకూరు, ఆత్మకూరు, ఉదయగిరి

వైభవంగా సీతారామ విగ్రహ ప్రతిష్ఠ

వలేటివారిపాలెం, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి): నలదలపూరు కోదండ రామస్వామి ఆలయంలో శనివారం సీతారాముల విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవాలు వైభవంగా నిర్వహించారు. ఈ మహోత్సవ వేడుకలకు కందుకూరు వైసీపీ ఇన్‌చార్జి బుర్రా మధుసూధన్‌యాదవ్ హాజరై ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో మాజీ ఏఎంసీ చైర్మన్ తోకల కొండయ్య, రాష్ట్ర మాజీ బలిజ కార్పొరేషన్ ప్రతినిధి పాశం కొండయ్య పాల్గొన్నారు.

వాల్‌పోస్టర్ల ఆవిష్కరణ



పోస్టర్లు ఆవిష్కరించిన మాలమహానాడు, మాల ఉద్యోగుల సంఘం జేఏసీ నేతలు

కావలి, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి): ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకిస్తూ అఖిలభారత మాల సంఘాల జేఏసీ పిలుపు మేరకు ఆదివారం గుంటూరులో జరిగే హలో మాల- చలో గుంటూరు కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని మాలమహానాడు, మాల ఉద్యోగుల సంఘాల జేఏసీ సభ్యులు ఉద యభాస్కర్, ఏ. సుందర్‌లు కోరారు. కావలి ప్రాంతం నుంచి మహాగర్జనకు వచ్చే మాలలకు తుమ్మలపెంటరోడ్డులోని అంబేద్కర్ పార్కు వద్ద వాహనాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. స్థానిక జర్నలిస్ట్ క్లబ్‌లో శనివారం ఆయన సంఘం సభ్యులతో కలిసి మాలల మహాగర్జన పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో మాల మహానాడు డివిజన్ అధ్యక్షుడు యల్లంటి వెంకటేశ్వర్లు, కార్యదర్శి మేడికొండ సుకుమార్, మాల ఉద్యోగుల సంఘం డివిజన్ అధ్యక్షుడు జయప్రకాష్, జాయింట్ సెక్రటరీ ఆనందరావు రామారావు, మనోహర్‌లు ఉన్నారు.

మాలకొండ ఆదాయం రూ.8,39 లక్షలు

వలేటివారిపాలెం, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి) : మాల్యాద్రి లక్ష్మీనృసింహ స్వామికి శనివారం భక్తుల నుండి రూ.8.39లక్షల ఆదాయం వచ్చినట్లు ఆలయ డిప్యూటీ కమిషనర్ కేవీ సాగర్‌బాబు ప్రకటనలో తెలిపారు. అష్టోత్తరం టిక్కెట్లు, కుంకుమార్చన, వివాహాలు, తలనీలాలు, వాహనపూజలు ఇలా పలు రకాల సేవల్లో భక్తులు కానుకల రూపంలో వచ్చినట్లు పేర్కొన్నారు.

శ్రీవారి నిజపాదలకు సంప్రోక్షణ, శాంతి హోమం

బిట్రగుంట, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి): బోగోలు మండలం విశ్వనాథరావుపేట, తాళ్లూరు పంచాయతీల మధ్య ఉన్న అటవీ ప్రాంతంలోని శ్రీవారి నిజపాదాల ఆలయంలో వేదపండితులు ఆంజనేయ వరప్రసాద్ ఆచార్యుల ఆధ్వర్యంలో శనివారం భక్తులు సంప్రోక్షణ, శాంతి హోమం నిర్వహించారు. నవంబరు 20న ఈ ఆలయంలోని పట్టాలను, పూజా సామగ్రిని మతిస్థిమితం లేని వ్యక్తి తగులపెట్టిన విషయం తెలిసిందే. పోలీసుల విచారణ అనంతరం పెద్దల నిర్ణయం మేరకు శాస్త్రోక్తంగా ఈ పూజలు చేపట్టినట్లు భక్తులు తెలిపారు. శ్రీవారి నిజపాదాలతో పాటు వేంకటేశ్వరస్వామి, వినాయకస్వామి చిత్రపటాలకు పూజలు చేసి పునఃప్రతిష్ఠ చేశారు. పూజల్లో యార్రం శ్రీనివాసులురెడ్డి, సోడా రామ్‌ప్ర సాద్, బొడ్డు ప్రభాకర్‌రెడ్డి, బిజ్జం వెంకటేశ్వర్లురెడ్డి, గునపాటి ప్రసాద్‌రెడ్డి, ఉభయ కర్తలుగా వ్యవహరించారు. మధ్యాహ్నం ఆలయ ప్రాంగణంలో కమిటీ సభ్యులు అన్నదానం చేశారు.

టెక్ మహీంద్రకు 25 మంది ఎంపిక



విద్యార్థులను పేర్లను పరిశీలిస్తున్న యాజమాన్యం

కందుకూరు, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి): ప్రకాశం ఇంజనీరింగ్ కాలేజీలో శనివారం టెక్ మహీంద్రా నిర్వహించిన పూల్ క్యాంపస్ ఇంటర్వ్యూలో 25మంది కళాశాల విద్యార్థులు ఉద్యోగ నియామక పత్రాలు పొందేందుకు అర్హత సాధించినట్లు కాలేజీ డైరక్టర్ కె. విజయ్‌శ్రీనివాస్ వెల్లడించారు. ఈ నియామకాలకు ఎంపికైన వారు హైదరాబాద్ బ్రాంచిలో టెక్‌సపోర్టు ఇంజనీర్లు హోదాతో పనిచేయాల్సి ఉంటుందన్నారు. ఏడాదికి రూ.3.5 లక్షల వేతనాన్ని పొందుతారని హెచ్‌ఆర్‌లు ఖాదర్, నవీన్, హరి, రితిల్ తెలిపారు. ప్రిన్సిపాల్ డాక్టరు సిహెచ్ రవికుమార్, డీన్ ఎం.లక్ష్మణరావు, అకడమిక్ ఇన్‌చార్జి ఎస్ఎస్. మీరావలి, ఏపీఓ సాహిత్య సుమలత పర్యవేక్షించారు. ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులను కరస్పాండెంట్ కంచర్ల రామయ్య అభినందించారు.

ఉత్తమ పార్టిసిపెంట్స్ బహుమతులు

లింగసముద్రం, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి): వెంకటాచలం మండలం గొలగమూడి ఐఏటీఎంలో జరిగిన 1,2 తరగతులకు ఎలా బోధించాలి అనే అంశంపై జరిగిన శిక్షణలోమండలానికి చెందిన ఇద్దరు ఉపాధ్యాయులు ఉత్తమ పార్టిసిపెంట్స్ బహుమతులు అందుకున్నారు. లింగసముద్రం సౌత్ పాఠశాల ఉపాధ్యాయురాలు సుజాత, వాకమళ్లవారిపాలెం పాఠశాల హెచ్ఎం భాస్కర్‌లకు ఏఎంఓ సుధీర్‌బాబు శనివారం బహుమతులను అందజేశారు. వీరు తయారు చేసిన 1,2 తరగతులకు అక్షరములు, సరళపదాలు అనే చార్ట్‌కు బహుమతులు అందజేసినట్లు తెలిపారు. అలాగే ఏకవచనం, బహువచనం అనే చార్ట్ తయారు చేసిన లింగసముద్రం హెచ్‌పీ పాఠశాల ఉపాధ్యాయురాలు అజితాదేవిని ఏఎంఓ సుధీర్‌బాబు అభినందించారు.

చెర్లోయడవల్లిలో వైద్యశిబిరం

ఆత్మకూరు, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి): ఆత్మకూరు మండలం చెర్లోయడవల్లి గ్రామంలో మాజీ సర్పంచ్ కేతా విజయ్‌భాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో శనివారం ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. డాక్టర్ ప్రమీల మాదమాల పలువురు రోగులకు వైద్యపరీక్షలు నిర్వహించి మందులను అందజేశారు.

విద్యార్థినులకు ముగ్గుల పోటీలు

ఉదయగిరి రూరల్, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి): గణిత శాస్త్రవేత్త శ్రీనివాసరామానుజన్ జయంతిని పురస్కరించుకొని స్థానిక హోలీఏంజెల్స్ హైస్కూల్‌లో శనివారం విద్యార్థినులకు గణిత ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో ప్రతిభ చూపిన వారికి త్వరలో బహుమతులు అందజేస్తామని కరస్పాండెంట్ వీ సుధాకర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయిని కరుణకుమారి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

మంత్రి ఆనం ఆదేశాలతో ఏకగ్రీవంగా ఎన్నికలు

మర్రిపాడు, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి) : దేవదాయ శాఖామంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఆదేశాలతో మండలంలో నేతల సమన్వయంతో ఏకగ్రీవంగా ఎన్నికలు జరుపుకున్నామని మండల టీడీపీ అధ్యక్షుడు ఆరికట్ల జనార్ధన్‌నాయుడు తెలిపారు. శనివారం ఎన్నికల అనంతరం చెరువు సంఘం అధ్యక్ష, ఉపాధ్యక్షులతో నేతలు మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఎన్నికలు శాంతియుతంగా నిర్వహించిన అధికార యంత్రాంగానికి పోలీస్ శాఖకు ధన్యవాదాలు తెలిపారు.



కొండాపురం: ఎన్నికైన అధ్యక్షుడు, సభ్యులతో నాయకులు

- అన్ని సంఘాల్లోనూ కూటమి మద్దతుదారులే అధ్యక్ష ఉపాధ్యక్షులుగా ఎంపిక
- సంబరాల్లో టీడీపీ నేతలు, కార్యకర్తలు



కావలి: కేంద్రంలో సమావేశమైన కావలి పెద్దచెరువు ఓటర్లు

ప్రశాంతంగా సాగునీటి సంఘాల ఎన్నికలు

కావలి, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి): నియోజకవర్గంలోని కావలి, బోగోలు, దగదర్తి, అల్లూరు మండలాల్లోని 80 సాగునీటి సంఘాలకు శనివారం ఎన్నికలు జరిగాయి. వాటిలో 79సాగునీటి సంఘాలు టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి మద్దతుదారులు ఉన్నారు. దగదర్తి మండలం కాట్రాయపాడులో టీసీకి ఎన్నిక వాయిదా పడటంతో సంఘం ఎన్నిక వాయిదా వేశారు.



సంగం: సూరా శ్రీనివాసులురెడ్డికి ధ్రువపత్రం అందచేస్తున్న అధికారులు



ఆత్మకూరు: ఎన్నికల ప్రక్రియను పరిశీలిస్తున్న ఇరిగేషన్ ఈఈ వెంకటేశ్వర్లు

- కావలి రూరల్: మండలంలోని 20 సాగునీటి సంఘాలకు ఎన్నికలు ఏకగ్రీవం అయ అయినట్లు నోడల్ అధికారులు శ్రావణ్ కుమార్, ఇరిగేషన్ ఏఈ జంపాని కిరణ్‌లు తెలిపారు.
- బిట్రగుంట: మండల నోడల్ అధికారులు జితేంద్రరెడ్డి, నారాయణల పర్యవేక్షణలో సాగునీటి సంఘాల ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. 15 సాగునీటి సంఘాల్లో ఎస్వీ పీఎం- 3, పెన్నా డెల్టా- 2 అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, సభ్యుల ఎంపిక జరిగింది.
- కలిగిరి: మండలంలో 18 స్థానాలను టీడీపీ అభ్యర్థులు కైవశం చేసుకున్నారు. టీడీపీ మండల కన్వీనర్ బిజ్జం కృష్ణారెడ్డి మాట్లాడారు. ఎమ్మెల్యే కాకర్ల సురేష్ సూచనల మేరకు అభ్యర్థులు ఏకగ్రీవంగా విజయం సాధించడం సంతోషకరం అన్నారు. విజయం సాధించిన అభ్యర్థులకు అధికారులు ధ్రువీకరణ పత్రాలు అందజేశారు.
- జలదంకి: మండలంలో 20చెరువులు, 8సో మశిల మేజర్ కాలువలకు ఎన్నికల్లో ఏకగ్రీవం కాగా 4టీసీలకు నామినేషన్లు నామినేషన్లు పడకపోవడంతో వీటి ఎన్నిక జరుగలేదు. బ్రాహ్మణక్రాక మేజర్‌కు 3సంఘాలుండగా టీడీపీ మండలాధ్యక్షుడు మధురెడ్డి బిట్-1కు, సోమవరప్పాడుకు టీడీపీ జిల్లా అధ్యక్షుడు వంటేరు జయచంద్రారెడ్డి, చినక్రాక బ్యాలెన్సింగ్ రిజర్వాయరుకు ఉదయగిరి అసెంబ్లీ తెలుగు రైతు అధ్యక్షుడు పూనూరు భాస్కర్‌రెడ్డి ఎన్నికయ్యారు. వేములపాడుకు తేలప్రోలు సులోచనమ్మ అధ్యక్షు రాలుగా ఎన్నికైంది.
- కొండాపురం: 19సాగునీటి సంఘాలను టీడీపీ మద్దతుదారులు ఏకగ్రీవం చేసుకున్నారు. మోపాడు రిజర్వాయరు పరిధిలోని 12టీసీల ఎన్నిక వాయిదా వేసినట్లు ఇరిగేషన్ ఏఈ రమేష్‌కుమార్ తెలిపారు.
- అల్లూరు: పైడేరు ఎస్కేప్-2 ఛానల్ అధ్యక్షుడిగా బీద గిరిధర్ ఎంపికయ్యారు. ఈ ఎస్కేప్-2 ఛానల్ కింద 14 స్థానాల్లో రెండు స్థానాలకు బోగోలు మండలంలో ఎన్నికలు జరగ్గా మిగిలిన 12 స్థానాలకు అల్లూరులో నిర్వహించారు. కార్యక్రమంలో పలగాటి శ్రీనివాసులు రెడ్డి, నీలపరెడ్డి హరీష్‌రెడ్డి పాల్గొన్నారు.
- ఉలవపాడు: కరేడుకు అధ్యక్ష, ఉపాధ్యక్షులుగా మెట్టా శ్రీనివాసుల రెడ్డి, ఆవుల శ్రీనివాసులు, చాగొల్లుకు తమ్మినేని శ్రీనివాసులు నాయుడు, చాగిచర్లలో సుశీల, కడియాల రామ మూర్తి, కృష్ణాపురంకు కొల్లిబో యిన శేషయ్య, బొజ్జా చంద్రశేఖర్, రామాయపట్నంలో పంతంగం వెంకటేశ్వ ర్లు, గౌస్‌బాష, వీరేపల్లి పోటేళ్ల వెంకట కృష్ణ, నారాయణ, భీమవరంలో రవి ఉన్నారు.
- వలేటివారిపాలెం: చుండి సంఘం అధ్యక్షుడిగా పలుపులేటి జయరాం, ఉపాధ్యక్షుడిగా కామినేని వీరయ్య, అంకభూపాలపురంకు ప్రగడ మాల్యాద్రి, బోడా పెద బాలకొండమ్మ, పోకూరుకు అత్తోటి వెంకటేశ్వర్లు, నల్లమోతు వెంకటేశ్వర్లు, బడేవారిపాలెంకు ఇంటూరి ఆది శేషయ్య, ఉపాధ్యక్షుడిగా బత్తిన సురేష్, నలదలపూరుకు అత్తోటి రవి, అత్తోటి రంగస్వామి, శా ఖవరంకు వడ్లమూడి మాకొండయ్య, వెంకటేశ్వర్లు ఉన్నారు.
- కందుకూరు: మాచవరం-1కు పాటి నరసింగరావు, మాచవరం-2కు రామాల శ్రీనివాసులురెడ్డి, మాచవరం-3కు తల్లపనేని వెంకటరవీంద్రబాబులను ప్రెసిడెంట్లుగా ఎన్నికయ్యారు. మోపాడుకు తోకల మాల్యాద్రి, కొండముదుసుపాలెంకు మాదాల రవికుమార్‌లు ఉన్నారు. అలాగే గనిగుంటకు బత్తిన కోటేశ్వరరావు, పలుకూరుకు కూనం సుబ్బారెడ్డిలు ఎన్నికయ్యారు. .
- లింగసముద్రం: స్థానిక సాగునీటి సంఘం అధ్యక్షుడిగా పొలిమేర చిన నాగిరెడ్డి, ఉపాధ్యక్షుడిగా దేవకి శ్రీను, విశ్వనాథపురంకు బత్తిన మాధవరావు, ఉపాధ్యక్షుడిగా కుంభగిరి పెద్ద శ్రీను, వీఆర్ కోటకు ముప్పరాజు లక్ష్మీనరసింహం, ఉపాధ్యక్షుడిగా సోమినేని వెంకట్రావు, మేదరమిట్లపాలెంకు గొర్రెపాటి మల్లికార్జున, ఉపాధ్యక్షుడిగా షేక్ ఖాజావలి, ముత్యాలపాడు-2కు మలిశెట్టి నాగేశ్వరరావు, ఉపాధ్యక్షుడిగా గిన్నె చిన మాల్యాద్రి, మొగిలిచెర్లకు బాసం మాలకొండయ్య, ఉపాధ్యక్షుడిగా చాగం చెంచిరెడ్డి, చినపవని-2కు పతకమూరి రమేష్, ఉపాధ్యక్షుడిగా బాలకోటయ్యలు ఎన్నికయ్యారు.

రాళ్లపాడు మధ్య తరహా నీటి సంఘాలు..

ప్రాజెక్టు ఎడమ కాలువ పరిధిలోని చీమలపెంటకు అత్తంటి వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షుడిగా గోగుల మోహన్ రావు, ప్రాజెక్టు కుడి కాలువ పరిధిలోని చినపవని-1కు పారా బుచ్చయ్య చౌదరి, ఉపాధ్యక్షుడిగా పిల్లిమెట్ల లో కాబి రామారావు, ముత్యాలపాడు-1కు యేలూరి వెంకటేశ్వర్లు, కూరపాటి విజయభాస్కర్‌లు ఎన్నికయ్యారు.

- గుడ్లూరు: మండలంలో 15 నీటిసంఘాలు ఎన్నికలు ఏకగ్రీవం అయినట్లు ఇరిగేషన్ ఏఈ మనోహర్ తెలిపారు. చినలాటవరపి సంఘానికి చల్లా ఓబయ్య, నాయుడుపాలెంకు కాపులూరి శ్రీనివాసులు, అమ్మవారిపాలెంకు జనిగర్ల వెంకటేశ్వర్లు, మోచర్లకు మద్దసాని వెంకటేశ్వర్లు, రావూరుకు గొల్లప్రోలు సుబ్బారావు, గుడ్లూరుకు గంగు కోటేశ్వరమ్మ, చెమిడిదెపాడు-1 చిత్తారి శ్రీనివాసులు, చెమిడిదెపాడు-2 జక్కంపూడి శ్రీనివాసరాజు, ఏలూరుపాడు నిమ్మకాయల రమణయ్య, పాజర్ల ఉమ్మడిప్రోలు శ్రీనివాసులు, పూరేటిపల్లి-1 ఉమ్మినేని సుబ్బారావు, పూరేటిపల్లి-2 కి దండిబోయిన పాపయ్య, బసిరెడ్డిపాలెంకు నరాల మాలకొండారెడ్డి, స్వర్ణాజిపురంకు కాకర్ల శేషంరాజు, చేవూరుకు మందలపు హరిబాబులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.
- ఆత్మకూరు:నియోజకవర్గ ఆరు మండలాల్లో 59 నీటి సంఘాలకు గాను 56చోట్ల ఏక గ్రీవంగా ఎన్నికలు జరిగాయి. అన్నింటా టీడీపీ అభ్య ర్థులు విజయకేతనం ఎగురవేశారు. ఆత్మకూరు మండలం బట్టేపాడు ఏటి కాలువ, మర్రిపాడు మండలంలోని చినమాచనూరు, నాగినేనిగుంట నీటి సంఘాల ఎన్నికలు వాయిదా పడ్డాయి. ఆత్మకూరు సాగునీటి సంఘం ఎన్నికల్లో అధ్యక్షుడిగా మాదాల మస్తాన్‌నాయుడు, ఉపాధ్యక్షుడిగా డేగా పెంచలరెడ్డి ఎన్నికయ్యారు. వాశిలిలో అధ్యక్ష, ఉపాధ్య క్షులుగా నల్లబోలు శ్రీహరిబాబు, నల్లబోతు పురుషోత్తం, మురగళ్లలో దొడ్ల మాధవనాయుడు, పచ్చా వెంగయ్య, మహిమలూరులో వల్లూరు చంద్రమోహన్ రెడ్డి, రంపతోటి పుల్లయ్య, చెర్లోయడవల్లిలో అల్లంపాటి సుబ్బారెడ్డి, కేతా చినమస్తాన్‌రెడ్డి, రామస్వామిపల్లిలో వెలితుర్ల సుందరరామిరెడ్డి, పొడమేకల సుందరయ్య, గండ్లవీడులో ఏలూరు వెంకటరమణయ్య, పాశం వెంకటరమణయ్య ఎన్నికయ్యారు. సోమశిల ఉత్తర కాలువ పరిధిలోని బట్టేపాడు సాగునీటి సంఘం అధ్యక్ష, ఉపాధ్యక్షులుగా దగుమాటి ప్రమీలమ్మ, దామినేని పెంచల నరసయ్యనాయుడు, మహిమలూరులో వెంకట చలమయ్య, వద్దిబోయిన రమణయ్య, కరటంపాడులో పూనుగుంట ధనుంజయ, రెడ్డెం వెంకటేశ్వర్లు ఎన్నికయినట్లు అధికారులు ధ్రువీకరణ పత్రాలను అందజేశారు.
- సంగం: పడమటిపాళెం, అన్నారెడ్డిపాళెం రెండు మేజర్ సాగునీటి సంఘాలు, జంగాలదొరువు, సంగం పంపింగ్ స్కీమ్, చెన్నవరపాడు, మర్రిపాడు నాలుగు మైనర్ సాగునీటి సంఘాల్లో మొత్తం 44 ప్రాదేశిక నియోజకవర్గ సభ్యులు ఉండగా 43 చోట్ల ఏకగ్రీవమయ్యాయి. అన్నారెడ్డిపాళెం సాగునీటి సంఘంలోని దువ్వూరుకు చెందిన 3వ ప్రాదేశిక నియోజకవర్గ సభ్యత్వానికి జనసేన, టీడీపీ సభ్యులు పోటీపడ్డారు. చేతులెత్తి సభ్యున్ని ఎన్నుకున్నారు. అనంతరం మధ్యాహ్నం ఆయా సాగునీటి సంఘాల్లోని ప్రాదేశిక నియోజకవర్గ సభ్యులు అధ్యక్ష, ఉపాధ్యక్షులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పడమటిపాళెం సాగునీటి సంఘానికి గంగపట్నం చంద్రశేఖరయ్య, మర్రి సందీప్‌ను అధ్యక్ష, ఉపాధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అన్నారెడ్డిపాళెంకు సూరా శ్రీనివాసులురెడ్డి, పూసాల శ్రీధర్, సంగం పంపింగ్ స్కీమ్ సాగునీటి సంఘానికి షేక్‌బాబు, నాటకరాని శీనయ్య, చెన్నవరపాడుకు ముత్యాల చిన్న కోటయ్య, పావళ్ల మాల్యాద్రి, మర్రిపాడుకు పులిబోయిన శ్రీహరి, కండే చిన్న పెంచలయ్య, జంగాలదొరువుకు పడిగిరెడ్డి రాజారెడ్డి, ముప్పవరపు వెంకటరమణయ్యలను అధ్యక్ష, ఉపాధ్యక్షులుగా ఎన్నుకున్నారు. నోడల్ అధికారి వినయ్‌కుమార్ పర్యవేక్షించగా పోలింగ్ కేంద్రాల పీవోలు, ఏపీవోలు ఎన్నికలు నిర్వహించారు.
- అనంతసాగరం: ఉత్తర కాలువ అధ్యక్షుడిగా మెట్టుకూరు కృష్ణారెడ్డి, ఉపాధ్యక్షుడిగా పెంచలయ్య, అనంతసాగం అధ్యక్షుడిగా రాపూరు సుబ్బారెడ్డి, ఉపాధ్యక్షుడిగా కలివేటి తిరుపతిని ఎన్నుకున్నారు.
- కలువాయి: మండలంలోని 2 మేజర్, 8 మైనర్ సాగునీటి సంఘాలు ఏకగ్రీవమయ్యాయి. పదిసం ఘాలు కూడా టీడీపీ మద్దతుదారులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కలువాయి మేజర్‌కు అధ్యక్షుడిగా చల్లా విజయభాస్కర్‌రెడ్డి, ఉపాధ్యక్షుడిగా వింజం మల్లికార్జున, తెలుగురాయపురం మేజర్‌కు అధ్యక్షుడిగా మల్లు విజయకుమార్‌రెడ్డి, ఉపాధ్యక్షుడిగా మన్నెం శ్రీధర్ ఎన్నికయ్యారు. దాసరిపల్లెకి అధ్యక్షుడిగా మక్కెన చినపెంచలయ్య, పెద్దగోపవరానికి బాలిరెడ్డి చిన్ననరసారెడ్డి, చవటపల్లికి మాదినేని శ్రీకాంత్, కనుపూరుపల్లికి గడ్డె హరిబాబు, తిరుమలపాడుకు నిమ్మకాయల రామచంద్రయ్య, చీపినాపికి బొల్లినేని ఆంజనేయులు నాయుడు, తెలుగురాయపురానికి రామనారాయణరెడ్డి, కుల్లూరుకు దేవరకొండ వెంకటేశ్వర్లు అధ్యక్షులుగా ఎన్నికయ్యారు. టీడీపీ మండల అధ్యక్షుడు గోనుగుంట వెంకటేశ్వర్లు నాయుడు అధ్యక్ష, ఉపాధ్యక్షులను అభినంధించారు.
- మర్రిపాడు:16 చెరువులకు గాను 13చోట్ల అధ్యక్ష, ఉపాధ్యక్షులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధికార నేతల అధిపత్య పోరుతో చిన్న మాచునూరు, నాగినేనిగుంట చెరువులకు ఎన్నిక వాయిదా పడింది. పెగళ్లపాడులో ఆరుగురు టీసీ సభ్యులను ఎన్ను కున్నా అధ్యక్ష, ఉపాధ్యక్షుల ఎన్నిక వాయిదా పడింది.
- చేజర్ల: ట్యాంక్ అధ్యక్షుడిగా అరవ గోపి రెడ్డి, ఉపాధ్యక్షుడిగా ఉడతా పెంచలయ్య, నాగులవెల్లటూరు ట్యాంక్ అధ్యక్షుడిగా ఇనుకుర్తి రామసుబ్బయ్య, ఉపాధ్యక్షుడిగా నూతేటి విష్ణు, ఏటూరు ట్యాంక్ అధ్యక్షుడిగా చిరుమామిళ్ళ శంకరయ్య ఉపాధ్యక్షుడిగా ఆవుల లక్ష్మయ్య, పాతపాడు ట్యాంక్ అధ్యక్షుడిగా నలబోతు నరసయ్య, ఉపాధ్యక్షుడిగా అల్లంపాటి పెంచలరెడ్డి, పాడేరు ట్యాంక్ అధ్యక్షుడిగా స్వర్ణా రామ్‌ప్రసాద్, ఉపాధ్యక్షుడిగా యరగర్ల మనోహర్, మాముడూరు ట్యాంక్ అధ్యక్షుడిగా చంద్రమోహన్, ఉపాధ్యక్షుడిగా రాపూరు రమణారెడ్డి, పెరుమాళ్ళపాడు రివర్ చానల్ అధ్యక్షుడిగా తమ్మినేని తిరపతయ్య. ఉపాధ్యక్షుడిగా పీర్ల వెంకటరమణయ్య, గంగిరెడ్డి కాలువ అధ్యక్షుడిగా పి.ఆకులరెడ్డి, ఉపాధ్యక్షుడిగా ఆనం లక్ష్మయ్య, జిఎమ్ ఎఫ్ చానల్ అధ్యక్షుడిగా కే.పిచ్చిరెడ్డి, ఉపాధ్యక్షుడిగా ఎమ్. క్రిష్ణారెడ్డి, తిరపతినాయుడుపల్లి ట్యాంక్ అధ్యక్షుడిగా నూతక్కి అంకయ్య, ఉపాధ్యక్షుడిగా జి.గిరి బాబులను టిసి మెంబర్లు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. .
- ఉదయగిరి: ఉదయగిరి సబ్ డివిజన్ పరిధిలో జరిగిన 34 సాగునీటి సంఘాల ఎన్నికలు ఏకగ్రీవమైనట్లు జలవనరుల శాఖ డీఈ, నోడల్ అధికారి చంద్రమౌళి పేర్కొన్నారు. సీతారామపురం మండలంలో 6, మండలంలో 11చెరువులతో పాటు గండిపాళెం జలాశ యం పరిధిలోని 17డిస్ట్రిబ్యూటరీలకు ఎన్నిక నిర్వహించగా అధ్యక్ష, ఉపాధ్యక్షుల తోపాటు సభ్యుల ఎన్నుకు న్నారు.

టీడీపీ నాయకుల సంబరాలు:

ఎమ్మెల్యే కాకర్ల సురేష్ సహకారంతో మండలంలో 11 చెరువులు, ఆరు డిస్ట్రిబ్యూటరీలకు జరిగిన సాగునీటి సంఘాల ఎన్నికల్లో టీడీపీ ఏకగ్రీవంగా చేజిక్కించుకుందని మండల టీడీపీ కన్వీనర్ చింతనబోయిన పేర్కొన్నారు. ఏకగ్రీ వంగా ఎన్నికైన అధ్యక్ష, ఉపాధ్యక్షులతో స్థానిక పార్టీ కార్యాలయంలో మిఠాయిలు పంచి సంబరాలు నిర్వహించారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమంతో ఆయకట్టు రైతులు సహకరించి సాగునీటి సంఘాల ఎన్నికలను ఏకగ్రీవంగా చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి ఎల్‌సీ రమణారెడ్డి, టీడీపీ నాయకులు బొజ్జా నరసింహులు, నల్లిపోగు నరసింహులు, శివకృష్ణ, సుబ్బారెడ్డి, రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

- దుత్తలూరు: మండలంలో 12 సాగునీటి సంఘాలకు శనివారం నిర్వహించిన ఎన్నికలు ఏకగ్రీవమైనట్లు జలవనరుల శాఖ ఏఈ వెంకటసుబ్బయ్య తెలిపారు. వైసీపీ ఎన్నికలకు దూరంగా ఉండడంతో 12 సాగునీటి సంఘాలు టీడీపీ కైవసం చేసుకొంది. ఎమ్మెల్యే కాకర్ల సురేష్ సహకారంతో 12 సాగునీటి సంఘాలను కైవసం చేసుకొని మండల టీడీపీ కన్వీనర్ పేలపూడి వెంకటరత్నం పేర్కొన్నారు.
- వింజమూరు: 17 సాగునీటి సంఘాలను టీడీపీ పార్టీ కైవసం చేసుకుంది. కిస్తీ పురం, ఏ.కిస్తీపురం గ్రామంలో వైసీపీ, టీడీపీ వర్గాల మధ్య ఘర్షణ వాతావరణం ఏర్పడింది. అధికారులు సర్దిచెప్పి ఎన్నికలు నిర్వహించి ఏకగ్రీవం చేశారు. వైసీపీ వారు ఎన్నికలను బాయ్‌కట్ చేసినట్లు తెలిపారు. అధికారులు ఏకపక్షంగా వ్యవహరించారని ఆరోపించారు.
- సీతారామపురం: ఊర చెరువు నీటి సంఘం అధ్యక్షుడిగా జనసేనపార్టీ అభ్యర్థి నీలి రత్తయ్య, ఉపాధ్యక్షుడిగా సలకాపురి రంగయ్య, స్వామి చెరువు నీటీ సంఘం అధ్యక్షుడిగా సింగాల వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షుడిగా తమ్మిశెట్టి రమణయ్య, చిన్ననాగంపల్లి నీటి సంఘం అధ్యక్షురాలిగా గోపిదేసి అచ్చమ్మ, ఉపాధ్యక్షు డిగా మామిడిశెట్టి తిరుపాలు, పబ్బులేటిపల్లి నీటి సంఘం అధ్యక్షుడిగా మహిమలూరి రామయ్య, ఉపాధ్యక్షుడిగా కుర్రా వెంకటస్వామి, మారంపల్లి నీటి సంఘం అధ్యక్షుడిగా గాయనమల సుబ్బారావు, ఉపాధ్యక్షుడిగా గాల్లూరి వెంకటరెడ్డి, బసినేనిపల్లి నీటి సంఘం అధ్యక్షుడిగా అంబవరం రమణారెడ్డి, ఉపాధ్యక్షుడిగా గాషేక్ నాయబ్‌రసూల్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.
- వరికుంటపాడు (ఉదయగిరి రూరల్): మండలంలో సాగునీటి సంఘాల ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. మొత్తం 11చెరువులు, 9కాలువలు, 120టీసీలకు సంబంధించి 20పోలింగ్ కేంద్రాల్లో ఎన్నికలు నిర్వహించినట్లు నోడల్ అధికారి అంకులయ్య తెలిపారు. అందులో భాగంగా విరువూరు, తూర్పుకొండారెడ్డిపల్లి గ్రామాల పరిధిలోని రెండు టీసీల ఎన్నికలు వాయిదా పడినప్పటికీ మిగిలినవన్నీ ఏకగ్రీవం జరిగిందన్నారు. నక్కలగండి రిజర్వాయర్ అధ్యక్షులుగా వేమూరి మధుసూదనరావు ఎన్నికయ్యారు. అలాగే తోటలచెరువుపల్లి, కనియంపాడు, నార్త్‌కొండాయపాళెం, గణేశ్వరాపురం చెరువులకు సంబంధించి దొడ్ల మౌలాలి, పోలిబోయిన వెంగమ్మ, ఇండ్లే నరసమ్మ, బాదం గురవారెడ్డి అధ్యక్షులుగా, మేడగం మాల్యాద్రి ఉపాధ్యక్షులుగా ఎన్నికయ్యారు. వీటితో పాటు 5,6,7,9వ నంబరు కాలు వలకు అధ్యక్షులుగా పులివర్తి ప్రసాద్, దుద్దుకూరి వెంకటరత్నం, ఆలేటి బానుకుమార్, ముజ్జె చినలక్ష్మయ్య, ఉపాధ్యక్షులుగా దేవరకొండ చెంగయ్య, గంగవరపు పద్మయ్య, ఏనుగంటి నాగేశ్వరరావు ఎన్నికయ్యారు. అనంతరం పోలింగ్ అధికారులు ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. జడ్పీటీసీ రావిళ్ల నాగేంద్ర, టీడీపీ నాయకులు ముజ్జె లక్ష్మీనారాయణ, గుర్రం గోపి, పొద మాధవరావు, పేరం సుధాకర్‌రెడ్డి, గంగవరపు పుల్లయ్య, గంగవరపు శివరామయ్యలు అధ్యక్ష, ఉపాధ్యక్షులను శాలువాలు, పూలమాలలతో సన్మానించి అభినందనలు తెలిపారు.



కలువాయి: ధ్రువపత్రం అందుకుంటున్న తెలుగురాయపురం మేజర్ నీటి సంఘం అధ్యక్షుడు విజయకుమార్‌రెడ్డి, తదితరులు



లింగసముద్రం : ధ్రువపత్రాలు అందుకుంటున్న చిన నాగిరెడ్డి, వైస్ ప్రెసిడెంటు దేవకి శ్రీను, టీసీ సభ్యులు



అల్లూరు : ఎంపికైన డైరెక్టర్లతో అధ్యక్షుడు బీద గిరిధర్ తదితరులు



వలేటివారిపాళెం : చుండి సాగునీటి సంఘం సభ్యులు

రైతుల నమ్మకాన్ని ఎన్నటికీ వమ్ముచేయం: ఎమ్మెల్యే

కావలి, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి): నియోజకవర్గ రైతులు, ప్రజలు తనపై కూటమి ప్రభుత్వంపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ముచేయమని ఎమ్మెల్యే దగుమాటి వెంకటక్రిష్ణారెడ్డి తెలిపారు. నీటి యాజమాన్య పద్ధతుల నిర్వహణలో సాగునీటి సంఘాలు బాధ్యతగా రైతులకు సాగునీరు అందించేలా కృషి చేయాలన్నారు. సాగునీటి సంఘాలలో గెలిచిన అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, టీసీ మెంబర్లు శనివారం ఎమ్మెల్యేను ఆయన నివాసంలో కలిసి సత్కరించారు. ఈ సందర్భంగా గెలిచిన ప్రతి ఒక్కరికి ఎమ్మెల్యే పేరుపేరున అభినందనలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడారు. నియోజకవర్గంలో ఒక్క సాగునీటి సంఘం ఎన్నిక వాయిదా పడగా మిగిలిన అన్ని సాగునీటి సంఘాలు ఏకగ్రీవం కావడం చారిత్రాత్మక సంఘటన అన్నారు. అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా దూసుకుపోతున్న ఈ ప్రభుత్వం కాలువలు, చెరువులను అభివృద్ధి చేసుకుంటూ చివరి ఆయకట్టులోని ప్రతి ఎకరానికి సాగునీరు అందిస్తామన్నారు. కార్యక్రమంలో టీడీపీ నేతలు, సాగునీటి సంఘాల నాయకులు, రైతులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి

ఘనంగా చెన్నకేశవుడి విగ్రహ ప్రతిష్ఠ



చెన్నకేశవుడికి పూజలు చేస్తున్న అర్చకులు

విడవలూరు, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి) :మండలంలోని దండిగుంట దళితవాడలో నిర్మించిన శ్రీచెన్నకేశవ స్వామి ఆలయంలో శ్రీదేవి భూదేవి సమేత శ్రీచెన్నకేశవస్వామి విగ్రహ ప్రతిష్ఠ శనివారం ఘనంగా జరిగింది. ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి సహకారంతో గ్రామస్థులు ఈ వేడుకలను నిర్వహించారు. తొలుత ఆలయ పూజారులు వేదమంత్రోచ్చరణలతో శాస్త్రోక్తంగా విగ్రహ ప్రతిష్ఠ చేశారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు.

వివేకానంద వాకర్స్ కమిటీ ఎన్నిక



అమరేంద్రరెడ్డి రవిచంద్ర

నెల్లూరు(విద్య), డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి) : వివేకానంద వాకర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నగరంలోని ఏసీ సుబ్బారెడ్డి స్టేడియంలో శనివారం ఆ సంఘం కార్యవర్గ సమావేశం జరిగింది. నూతన అధ్యక్షుడిగా చింతల అమరేంద్రరెడ్డి, కార్యదర్శిగా పొన్నం రవిచంద్ర, కోశాధికారిగా జీకే గోపీనాథ్ ఎంపికయ్యారు. అసోసియేషన్ ఉన్నతికి, సేవా కార్యక్రమాల విస్తృతికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ వ్యవస్థాపకుడు మేకల నరేంద్ర రెడ్డి, సభ్యులు పాల్గొన్నారు.

ఆయుర్వేద వైద్య శిబిరం

నెల్లూరు (వైద్యం), డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి) : నగరంలోని ధన్వంతరి కేరళ ఆయుర్ కేర్ ఆసుపత్రిలో శనివారం వైద్య శిబిరం నిర్వహించారు. డాక్టర్ రమణారెడ్డి, డాక్టర్ అశోక్ దీనిని ప్రారంభించారు. ఆయుర్వేద వైద్య నిపుణుడు శ్రీవత్సవ కుమార్ రోగులను పరీక్షించి మందులు పంపిణీ చేశారు. ఆసుపత్రి మూడో వార్షికోత్సవం సందర్భంగా ఈ శిబిరాన్ని ఏర్పాటు చేశామన్నారు. కార్యక్రమంలో డాక్టర్ శ్రీకర్ భరద్వాజ్, సువర్చల, తిరుమల శెట్టి చంద్ర, రమాదేవి, జీవ, ఎలమందయ్య తదితరులు పాల్గొన్నారు.

ఏకగ్రీవాలకే నీటి తీరువా పన్ను?

● నీటిపన్ను బూటకం.. అధికారుల నాటకం

బుచ్చిరెడ్డిపాళెం (ఆంధ్రజ్యోతి): సాగునీటి సంఘాల ఎన్నికలకు నోటిఫికేషన్ జారీ చేసిన అధికారులు, ముందుగానే ఏకగ్రీంగా ఎన్నుకున్న వారి నుంచి మాత్రమే నీటి తీరువా పన్ను కట్టించుకున్నారు. కనిగిరి రిజర్వాయర్ ఆయకట్టు కింద ఉన్న ఐదు సాగునీటి సంఘాల పరిధిలోని పలువురు రైతులు బరిలో దిగేందుకు సిద్ధమయ్యారు. దీంతో తీరువా నీటి పన్ను కట్టించుకోవాల్సిన అధికారులు ముఖం చాటేయడం, ఫోన్ స్విచ్ఛాఫ్ చేయడం, ఒకవేళ ప్రత్యక్షంగా అడిగితే ఆన్‌లైన్ ఓపెన్ కాలేదని చెప్పడం తదితర చర్యలకు పాల్పడ్డారు. దీంతో చేసేది లేక రైతులు మిన్నకుండిపోయారు. దీంతో దామరమడుగు, రేబాల, పెనుబల్లి, వవ్వేరు, కొత్త వవ్వేరు కాలువకింద ఆయకట్టు రైతులతో నిర్వహించాల్సిన సాగునీటి ఎన్నికలు ఆ 57 మంది టీసీలు, అధికారులు, సిబ్బంది తప్ప రైతులు లేక కేంద్రాలు వెలవెలబోయాయి.

హెల్త్ అసిస్టెంట్ల పరిస్థితి ఏమిటి : హంస

నెల్లూరు (వైద్యం), (ఆంధ్రజ్యోతి) : హైకోర్టు ఉత్తర్వులతో విధుల్లో కొనసాగుతున్న హెల్త్ అసిస్టెంట్లు, తమ పరిస్థితి ఏమిటని ఆందోళన చెందుతున్నారని హంస అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు చేజెర్ల సుధాకర్‌రావు అన్నారు. శనివారం నెల్లూరులో ఆయన విలేకరులతో మాట్లాడారు. గుంటూరు మలేరియా విభాగంలో హెల్త్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న కొల్లి లక్ష్మణరావే శనివారం గుండెపోటుతో మృత్యువాత పడటం వైద్య ఆరోగ్యశాఖ ఉద్యోగులను కలిచివేస్తోందన్నారు. హెల్త్ అసిస్టెంట్లను కొనసాగించేలా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో హంస జిల్లా ప్రధాన కార్యదర్శి కమల్ కిరణ్, కోశాధికారి మజురుల్లా తదితరులు పాల్గొన్నారు.

జనసేన జెండా ఆవిష్కరణ

నెల్లూరు(స్టోన్‌హౌస్‌పేట), డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి) : నగరంలోని 6వ డివిజన్ పప్పులవీధి వాటర్‌ట్యాంక్ వద్ద జనసేన నాయకుడు మంచికంటి శ్యామ్ ఏర్పాటు చేసిన పార్టీ జెండాను శనివారం ఏపీ టిడ్కో ఛైర్మన్ వేములపాటి అజయ్ ఆవిష్కరించారు. పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు.

నెల్లూరు సిటీ

రూరల్, కోవూరు, సర్వేపల్లి

ప్రశాంతంగా నీటి సంఘాల ఎన్నికలు

● అధ్యక్ష, ఉపాధ్యక్షులుగా టీడీపీ అభ్యర్థులే ఏకగ్రీవం ● పోటీకి దూరంగా వైసీపీ నేతలు

కోవూరు, సర్వేపల్లి నియోజకవర్గాల పరిధిలో శనివారం సాగునీటి సంఘాల ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. అన్నిచోట్లా టీడీపీ అభ్యర్థులే ఎన్నికయ్యారు.ఈ ఎన్నికలకు వైసీపీ నాయకులు దూరంగా ఉన్నారు. ఎన్నికయిన అధ్యక్ష, ఉపాధ్యక్షులు, డైరెక్టర్ల అధికారులు ధ్రువీకరణ పత్రాలు అందచేశారు. ఎన్నికయిన వారిని ఆయా మండలాల తెలుగుదేశం నాయకులు అభినందించారు. ఆ వివరాలు...

కోవూరు, డిసెంబరు14 (ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని కోవూరు, ఇనమడుగు, పాటూరు సాగునీటి సంఘాల ఎన్నికలు శనివారం ప్రశాంతంగా జరిగాయి. కోవూరు నీటి సంఘానికి అత్తిపల్లి శివప్రసాద్‌రెడ్డి,ఇనమడుగు నీటి సంఘానికి జెట్టి రాజగోపాలరెడ్డి, పాటూరు నీటి సంఘా నికి ఆదాల శివారెడ్డి అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ ఎన్నికల్లో టీడీపీ మినహా ఎవరూ పోటీ చేయకపోవడం, ఓ డైరెక్టరు పదవికి ఒక్కరే పోటీ చేయడంతో మూడు సంఘాలు ఏకగ్రీవమయ్యాయి.

● పొదలకూరు, (ఆంధ్రజ్యోతి): పొదలకూరు నీటి సంఘం అధ్యక్షుడిగా పెనుమల్లి జనార్దన్‌రెడ్డి, డేగపూడికి మద్దినేని విజయ భాస్కర్‌నాయుడు, కొనగలరుకు చిరుమామిళ్ల సత్యనారాయణ, కనుపర్తికి పులపుత్తూరు వెంకటేశ్వర్లు, ఆల్తుర్తికి దాచేపల్లి సుబ్బారావు, పొదలకూరుకి పెనమల్లి జనార్దన్‌రెడ్డి, అమ్మవారిపాలెంకి వడ్లమూడి వెంకటేశ్వర్లు, నావూరుకి కాకర్ల విజయలక్ష్మి, భోగసముద్రంకి కామినేని వెంకటేశ్వర్లు, బత్తులపల్లికి కుంకు నాగభూషణం, మహమ్మదాపురంకి అడపాల సుధాకర్‌రెడ్డి, విరువూరుకి పెద్దల అజయ్‌కుమార్‌రెడ్డి, నేదురుపల్లికి తలపనేని పెంచలయ్య, ఎర్రబల్లికి మాదాల భాస్కర్ ఎన్నికయ్యారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు బొద్దులూరు మల్లికార్జున్‌నాయుడు, వీరేపల్లి పార్థసారధిరెడ్డి, జోగోలు భాస్కర్‌రెడ్డి, వెంపులూరు రామకృష్ణగౌడ్, దార్ల ఆశీర్వాదం, మంగళపూడి నవీన్, కైతేపల్లి మురళి తదితరులు పాల్గొన్నారు.

● మనుబోలు, (ఆంధ్రజ్యోతి): మండలంలోని 15 నీటి సంఘాల్లో 122టీసీలు ఉన్నాయి. అందులో 120టీసీలకు ఒక్కో నామినేషన్ రావడంతో అంతా ఏకగ్రీవమైంది. ఎన్నికైన టీసీలంతా మధ్యాహ్నం అధ్యక్ష, ఉపాధ్యక్షులను ఎన్నుకున్నారు. అయితే గురివిందపూడిలో మాత్రం ఎన్నిక వాయిదా పడింది. మనుబోలు నీటిసంఘం అధ్యక్షుడిగా పచ్చిపాల రామిరెడ్డి, పిడూరులో తిక్కవరపు సుప్రజ, ఎల్ఎన్‌పురంలో కరియావుల మధునాయుడు, జట్లకొండూరు వై. కోదండరామిరెడ్డి, ముద్దమూడిలో వీ మస్తాన్‌నాయుడు, వెంకన్నపాలెంలో హనుమంతనాయుడు, కట్టువపల్లిలో వై. మహేంద్ర, వడ్లపూడిలో మన్నారపు రఘురామయ్య, కాగితాలపూరులో వెడిచెర్ల వెంకటరమణారెడ్డి, కొమ్మలపూడిలో కే. శ్రీనువాసులు నాయుడు , మడమనూరులో నూనె లక్ష్మయ్య, బద్దెవోలులో శానంపూడి సురేంద్రరెడ్డి, కొలనుకుదురులో కసిరెడ్డి సునీల్‌రెడ్డి, పిడూరుపాళెంలో సూరిశెట్టి నాగ సుమన్ అధ్యక్షులుగా ఎంపికయ్యారు. తహసీల్దార్ సుబ్బయ్య, ఎంపీడీవో జలజాక్షి, ఇరిగేషన్ డీఈ అనీల్, ఏఈ, కృష్ణ పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. సీఐ. శివరామకృష్ణారెడ్డి, ఎస్ఐ. శివరాకేష్‌లు బందోబస్తు నిర్వహించారు.

● ముత్తుకూరు, (ఆంధ్రజ్యోతి): ... అభ్యర్థులే ... ఉపాధ్యక్షులను



వెంకటాచలం : సోమిరెడ్డిని సన్మానిస్తున్న నిడిగుంటపాళెం నీటి సంఘం అధ్యక్షుడు శ్రీనివాసులు యాదవ్



బుచ్చి : రేబాల నీటి సంఘం అధ్యక్షుడు నెల్లూరు రమణారెడ్డిని సత్కరించిన టీసీలు



ముత్తుకూరు : పిడతాపోలూరు నీటి సంఘం అధ్యక్షుడిగా నియామకపత్రం అందుకుంటున్న సురేష్‌రెడ్డి

ని ఆరు నీటి సంఘాల ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ ఎన్నికల్లో ఎక్కడ కూడా వైసీపీ అభ్యర్థులు పోటీ చేయలేదు. ఎన్నికల నిర్వహణను మండల తెలుగు యువత అధ్యక్షుడు ఈపూరు మునిరెడ్డి, మండల టీడీపీ ప్రధాన కార్యదర్శి నీలం మల్లికార్జునయాదవ్ పర్యవేక్షించారు. పంటపాలెం సాగునీటి సంఘం అధ్యక్షుడిగా మునుకూరు మురళీధర్‌రెడ్డి, పొట్టెంపాడు సంఘానికి పార్లపల్లి శ్రీనివాసులురెడ్డి, ముత్తుకూరు సంఘం అధ్యక్షుడిగా కాకుటూరు రవీందర్‌రెడ్డి, పిడతాపోలూరు అధ్యక్షుడిగా సన్నారెడ్డి సురేష్‌రెడ్డి, పైనంపురం అధ్యక్షుడిగా మునునూరు రామ్మోహన్‌రెడ్డి, బ్రహ్మదేవం సాగునీటి సంఘం అధ్యక్షుడిగా ఆలూరు విష్ణువర్ధన్‌రావు ఎంపికయ్యారు.

● వెంకటాచలం, (ఆంధ్రజ్యోతి): మండలంలో సాగునీటి సంఘాల ఎన్నికలు శనివారం ప్రశాంతంగా జరిగాయి. సీఐ సుబ్బారావు గట్టి బందోబస్తు కల్పించారు. మండలంలో 12 సంఘాలు ఉండగా అన్ని చోట్లా ఎన్నిక ఏకగ్రీవమయ్యాయి. ఎన్నికైన వారంతా ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, నియోజకవర్గ సమన్వయకర్త సోమిరెడ్డి రాజగోపాల్‌రెడ్డిలను కలిసి పుష్పగుచ్ఛాలిచ్చి, శాలువాలతో సన్మానించారు. నిడిగుంటపాలేనికి కుంచి శ్రీనివాసులు యాదవ్, ఈదగాలికి చల్లా నాగార్జున్‌రెడ్డి, కనుపూరుకు వల్లూరు రమేష్‌నాయుడు, గూడ్లూరువారిపాళెనికి ఈపూరు సుబ్బారెడ్డి, అనికేపల్లికి పులి హరికృష్ణ యాదవ్, కంటేపల్లికి బోనుబోయిన మాధవయ్య, కసుమూరుకు బుర్ర రత్నయ్య, సర్వేపల్లికి తెనాలి రమణయ్య, ఇడిమేపల్లికి ఏలూరు కృష్ణారెడ్డి, కందలపాడుకు రామకృష్ణయ్య, పూడిపర్తికి జానా శ్రీనివాసులు, పాలిచెర్లపాడుకు వల్లూరు మల్యాద్రి అధ్యక్షులుగా ఎన్నికైనట్లు నోడల్ ఆఫీసర్ ఎం పెంచలరావు తెలిపారు.

● బుచ్చిరెడ్డిపాళెం, (ఆంధ్రజ్యోతి): మండలంలో కనిగిరి రిజర్వాయర్ ఆయకట్టు కింద మొత్తం ఐదు సాగునీటి సంఘాలకు శనివారం జరిగిన ఎన్నికలు ఏకగ్రీవమయ్యాయి. ఈ ఎన్నికలను ఇరిగేషన్ డీఈ పెంచలయ్య, తహసీల్దారు అంబటి వెంకటేశ్వర్లు, ఇరిగేషన్ ఏఈ ప్రసాద్‌లు పర్యవేక్షించారు వవ్వేరు నీటి సంఘానికి బత్తల హరికృష్ణ, రేబాలకు నెల్లూరు రమణారెడ్డి, దామరమడుగు కు టీ వెంకురెడ్డి, పెనుబల్లికి గుమ్మా విష్ణువర్దన్, కొత్త వవ్వేరు నీటి సంఘానికి చెక్కా గిరిబాబు అధ్యక్షులుగా ఎంపికయ్యారు. కాగా శనివారం సాయంత్రం 4గంటలకు నీటి సంఘాల ఎన్నికలు ముగిశాయి.

● ఇందుకూరుపేట, (ఆంధ్రజ్యోతి) : మండలంలోని ఆరు సాగునీటి సంఘాల అధ్యక్ష, డైరెక్టర్ల పదవులను టీడీపీ కైవసం చేసుకుంది. నామినేషన్ దాఖలు చేయడంతో ఎన్నికల రిటర్న్ అధికారి ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రకటించారు. గంగపట్నంకు కొండూరు సుధాకర్‌రెడ్డి, కుడితిపాలెంకు చింతపండు వెంకటరమణయ్య, మైపాడుకు దేవిరెడ్డి రవీందర్‌రెడ్డి, కొత్తూరుకు కైలాసం రామ్మోహన్‌రెడ్డి, పొన్నూరుకి బొల్లినేని రవినాయుడు, లేబూరు నీటి సంఘానికి దొడ్ల నరేందర్ రెడ్డి అధ్యక్షులుగా ఎన్నికయ్యారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు రావెళ్ల వీరేంద్రనాయుడు, దేవిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, ఈదూరు చెన్నయ్య, కైలాసం ఆదిశేషారెడ్డి, కూకటి వెంకటేశ్వర్లురెడ్డి, మునగాల రంగారావు, బీజేపీ నాయకులు కైలాసం శ్రీనివాసరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

● విడవలూరు, (ఆంధ్రజ్యోతి) : మండలంలో శనివారం 8 నీటి సంఘాలకు జరిగిన ఎన్నికలు ఏకగ్రీవమయ్యాయి. విడవలూరుకు పాశం శ్రీహరిరెడ్డి, ముదివర్తి బిట్-1కి గానుగపిండి రాజశేఖర్‌రెడ్డి, ముదివర్తి బిట్-2కి ఏ.రామకృష్ణ, వావిళ్లకు బెజవాడ గోవర్ధన్‌రెడ్డి, అన్నారెడ్డిపాలెంకు పొనుగోటి నారాయణ, వరిణి బిట్-1కి ఆవుల రవిచంద్ర, వరిణి బిట్-2కి కె.రవి, చౌకచర్ల నీటి సంఘానికి దూది విజయరాఘవన్ అధ్యక్షులుగా ఎన్నికయ్యారు. చౌకచర్ల నీటి సంఘం ఉపాధ్యక్షుడి ఎన్నిక వాయిదా పడింది. ఎంపికయిన నీటి సంఘాల అధ్యక్షులంతా కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు.

● తోటపల్లిగూడూరు, (ఆంధ్రజ్యోతి) : మండలంలో వెంకన్నపాలెం నీటి సంఘానికి చింత సీతారామయ్య, కోడూరుకి రాపర్ల మల్లికార్జున ప్రసాద్ చౌదరి, సౌత్‌ఆములూరుకి గుడ్లూరు గోపాల్‌నాయుడు, మాచర్లవారిపాలెంకి సోమిరెడ్డి శ్రీనివాసులురెడ్డి, వరిగొండకు బొమ్మి కిరణ్ అధ్యక్షులుగా ఎంపికయ్యారు. వారికి ఎన్నికల అధికారులు ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. ఆ



విడవలూరు : ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డిని సన్మానించిన విడవలూరు నీటి సంఘం అధ్యక్షుడు పాశం శ్రీహరిరెడ్డి

ఎన్నుకున్నారు. టీడీపీ రాష్ట్ర కార్యదర్శి బొమ్మి సురేంద్రమాజీ సొసైటీ అధ్యక్షుడు కోడూరు శ్రీనివాసులురెడ్డి ఎంపికయిన వారికి అభినందనలు తెలియజేశారు.

● కొడవలూరు, (ఆంధ్రజ్యోతి) : మండలంలో శనివారం నీటి సంఘాల ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. యల్లాయపాలెంకి కేతు వెంకటరమణారెడ్డి, రామన్నపాలెంకి మందపాటి రమణారెడ్డి, గండవరం-2కి కోడూరు సుధాకర్‌రెడ్డి, గండవరం-3కి కె.ఈశ్వర్‌రెడ్డి, కొత్తవంగల్లుకి చెక్క మదన్, తలమంచికి జొన్నాశివకుమార్, కొడవలూరు-1కి వడకుప్ప గోపాల్, కొడవలూరు-2కి జనార్దన్‌రెడ్డి, పెయ్యాలపాలెం నీటి సంఘానికి కటారి తిరుపాల్ అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. రామన్నపాలెం అధ్యక్షుడు మందపాటి రమణారెడ్డి, గండవరం- 2,3 అధ్యక్షులు కె.సుధాకర్‌రెడ్డి, ఈశ్వర్‌రెడ్డిలను రాష్ట్ర పౌరసరాల సంస్థ డైరెక్టర్ పట్టాభిరామిరెడ్డి, మాజీ గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ మందపాటి ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, టీడీపీ సీనియర్ నాయకులు నాపా వెంకటేశ్వర్లునాయుడులు సత్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు గరికపాటి రాజేంద్రకుమార్, పాటూరు రమేష్, నాసిన ప్రసాద్, తువ్వర ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

● సైదాపురం, (ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని మొత్తం 12 సాగునీటి సంఘాలకు ఎన్నికలు నిర్వహించగా 10 సంఘాలకు టీడీపీ మద్దతుదారులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గ్రిద్దలూరు గ్రామంలో రెండు సంఘాలకు ఎన్నికలు నిర్వహించే సమయంలో టీడీపీ, వైసీపీ నాయకుల మధ్య వివాదం నెలకొంది. దీంతో అధికారులు ఎన్నికలు వాయిదా వేశారు. ఘటనా స్థలానికి రాపూరు సీఐ విజయ్‌కృష్ణ పోలీస్ సిబ్బందితో చేరుకుని ఇరువర్గాల వారికి నచ్చచెప్పడంతో వివాదం సద్దుమణిగింది.



సైదాపురం : ఏకగ్రీవంగా ఎన్నికైన అభ్యర్థి సుబ్బారెడ్డికి ధ్రువీకరణ పత్రం అందజేస్తున్న ఎన్నికల అధికారి

కేవీలో ఆవిర్భావ దినోత్సవం



విద్యార్థులకు సర్టిఫికెట్లు అందిస్తున్న జేసీ కార్తీక్

నెల్లూరు(విద్య), డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి) : కొత్తూరులోని కేంద్రీయ విద్యాలయ(కేవీ)లో శనివారం 62వ కేంద్రీయ విద్యాలయ సంఘటన్ ఆవిర్భావ దినోత్సవాన్ని నిర్వహించారు. జాయింట్ కలెక్టర్ కే కార్తీక్ అతిథిగా పాల్గొని ప్రసంగించారు. విద్యార్థి జీవితంలో తల్లిదండ్రులతోపాటు ఉపాధ్యాయులు ఎంతో కీలకమన్నారు. విద్యతోపాటు క్రీడా, సాంస్కృతిక రంగాల్లోనూ రాణించాలని సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. వివిధ విభాగాల్లో ప్రతిభ చూపిన వారికి జేసీ ప్రశంసా పత్రాలు అందచేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కే శంకరయ్య, హెచ్ఎం టీ వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు దొరసానమ్మ, జోషి బాబు, రవి, అనిల్‌రాజు, సునీల్ కుమార్, ప్రభాకర్, పూర్వ విద్యార్థిని డాక్టర్ మృదుల, సిబ్బంది పాల్గొన్నారు.

హెల్త్ అసిస్టెంట్లకు న్యాయం చేయండి



అజయ్‌కుమార్‌కు వినతిపత్రం ఇస్తున్న హెల్త్ అసిస్టెంట్లు

నెల్లూరు (వైద్యం), డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి) : వైద్య ఆరోగ్యశాఖలో అనేక ఏళ్లుగా విధులు నిర్వహిస్తున్న తమకు న్యాయం చేయాలని ఏపీ టిడ్కో ఛైర్మన్ వేములపాటి అజయ్‌కుమార్‌కు హెల్త్ అసిస్టెంట్లు వినతి పత్రం అందించారు. శనివారం నగరంలోని జనసేన పార్టీ జిల్లా కార్యాలయంలో వారు అజయ్‌కుమార్‌ను కలిశారు. 2002లో వైద్య ఆరోగ్యశాఖ నిర్వహించిన డీఎస్సీ ద్వారా తామంతా ఉద్యోగాల్లో చేరామని, ఇటీవల తెలంగాణ హైకోర్టు ఇచ్చిన తీర్పు ఆధారంగా తమను ఉద్యోగాల నుంచి తొలగించారని ఆవేదన వ్యక్తం చేశారు. తమ కుటుంబాల పరిస్థితి ఏమిటని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్యను డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ దృష్టికి తీసుకువెళతానని అజయ్‌కుమార్ హామీ ఇచ్చారు.

టీడీపీ సీనియర్ నేత మురళీధర్‌రెడ్డి జన్మదిన వేడుకలు

వెంకటాచలం, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని గూడ్లూరువారిపాళెం, సర్వేపల్లి, తిరుమలమ్మపాళెం, కాకుటూరు, ములకలపూడి గ్రామాల్లో శనివారం టీడీపీ మండల సీనియర్ నేత ఈపూరు మురళీధర్‌రెడ్డి జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో కేక్ కట్ చేశారు.అనంతరం రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. గూడ్లూరువారిపాళెంలో అన్నదానం చేశారు. తొలుత వెంకటాచలం నుంచి గూడ్లూరువారిపాళెం వరకు భారీ మోటార్ బైక్ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీని నియోజకవర్గ సమన్వయకర్త సోమిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో పలువురు టీడీపీ పలువురు నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

'మెడికవర్' ఫ్యామిలీ కార్డు ఆవిష్కరణ

నెల్లూరు (వైద్యం), డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి) : సామాన్యులకు సైతం కార్పొరేట్ వైద్యాన్ని అందించాలన్న సంకల్పంతో రూపొందించిన మెడికవర్ ఆసుపత్రి ఫ్యామిలీ హెల్త్‌కార్డును ఎస్పీ కృష్ణకాంత్ శనివారం తన క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించారు. రూ.500 ఫీజుతో ఫ్యామిలీ హెల్త్ కార్డును మెడికవర్ ఆసుపత్రి అందుబాటులోకి తీసుకు వచ్చిందన్నారు. ఈ కార్డు ద్వారా ఎంతో విలువైన వైద్య సేవలను, పరీక్షలను, మందులను అతి తక్కువ ఖర్చుతో పొందే అవకాశం ఉందన్నారు. ఆసుపత్రి హెడ్ డాక్టర్ ధీరజ్ రెడ్డి మాట్లాడుతూ రూ.500 చెల్లించి కార్డును పొందవచ్చన్నారు. ఈ కార్డు కలిగిన కుటుంబ సభ్యులకు 25 శాతం రాయితీతో ఓపీ కన్సల్టేషన్, పరీక్షలపై 15 శాతం రాయితీ, అడ్మిషన్‌పై 10 శాతం, మందులపై 20 శాతం, వైద్యేతర సేవలకు 50 శాతం, 10 కిలోమీటర్ల వరకు ఉచిత అంబులెన్స్ సదుపాయం కల్పిస్తామని చెప్పారు. ఈ హెల్త్ కార్డును దేశంలో ఉన్న అన్ని మెడికవర్ ఆసుపత్రుల్లో వినియోగించుకోవచ్చని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి మార్కెటింగ్ హెడ్ సతీష్, సీఈఓ చందువర్మ తదితరులు పాల్గొన్నారు.

'సాగునీటి'లో టీడీపీ ప్రవాహం

● 18 స్థానాల్లో అధ్యక్షులుగా తెలుగు తమ్ముళ్లు ● పోటీకి కూడా సాహసించని వైసీపీ ● ప్రశాంతంగా ముగిసిన నీటి సంఘాల ఎన్నికలు



పొణక హరిప్రసాద్‌రెడ్డిని అభినందిస్తున్న ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి

నెల్లూరు రూరల్, డిసెంబరు 14, (ఆంధ్రజ్యోతి) : రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక తొలిసారిగా నిర్వహించిన సాగునీటి సంఘం ఎన్నికల్లో టీడీపీ తిరుగులేని విజయాన్ని తన ఖాతాలో వేసుకుంది. శనివారం నెల్లూరు రూరల్ మండలంలోని 18 సంఘాలకు నిర్వహించిన ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థులు అధ్యక్షులు, ఉపాధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, టీడీపీ నేత గిరిధర్ రెడ్డి వ్యూహాత్మకంగా ఎన్నికల క్రతువును నిర్వహించారు. వైసీపీ కనీసం పోటీపెట్టేందుకు కూడా సాహసించలేకపోవడం గమనార్హం. ఉదయం 8 గంటలకు మొదలైన ఎన్నికల ప్రక్రియలో మధ్యాహ్నం 3 గంటల వరకు కూడా టీడీపీ అభ్యర్థులే తప్ప మరో పార్టీ నుంచి పోటీకి నామినేషన్ రాకపోవడంతో సాయంత్రం 5 గంటల తరువాత టీడీపీ పోటీదారులు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు అధికారులు ప్రకటించారు. ఆ 18 స్థానాలను పరిశీలిస్తే... దొంతాలి ఎం శ్రీహరి, అప్పయ్యకండ్రిక జీ రఘురామయ్య, మన్నవరప్పాడు వీ మురళీధర్, ఉప్పుటూరు ఏ ప్రభావతమ్మ, కందమూరు సీహెచ్ పెద్దపెంచలయ్య, మొగళ్లపాళెం ఎం సుధీకర్, కొమ్మరపూడి యు మహేష్, కొండ్లపూడి ఏ పెంచలయ్య, ఆమంచర్ల ఎస్ చిరంజీవిరావు, అంబాపురం పీ మస్తానయ్య, సౌత్‌మోపూరు టీ రామయ్య, ములుముడి ఏ నరసయ్య, గొల్లకందుకూరు పొణక హరిప్రసాద్‌రెడ్డి, వెల్లంటి కే మురళీకుమార్‌రెడ్డి, గుండ్లపాళెం ఈ శివనారాయణ, పెనుబర్తి జే రవి, పొట్టేపాళెం ఐ శ్రీనివాసులురెడ్డి, కనుపర్తిపాడు సీహెచ్ అశోక్‌కుమార్‌రెడ్డి సాగునీటి సంఘం అధ్యక్షులుగా ఎన్నికయ్యారు. వీరందరికి రూరల్ ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి, టీడీపీ నేత గిరిధర్‌రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు.

బయటి వ్యక్తుల వాహనాలు రానివ్వొద్దు : కమిషనర్

నెల్లూరు(సిటీ), డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి) : బయటి వ్యక్తుల వాహనాలను కార్పొరేషన్ కార్యాలయం పార్కింగ్ ప్రాంతంలో ఉంచరాదని కమిషనర్ సూర్యతేజ అధికారులను ఆదేశించారు. శనివారం కార్పొరేషన్ కార్యాలయ ప్రాంగణాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భం గా మాట్లాడుతూ పార్కింగ్ ప్రదేశంలో బయటి వ్యక్తులు వాహనాలు ఎందుకున్నాయని ప్రశ్నించారు. నిరుపయోగంగా ఉన్న ఫౌంటేన్‌ను వినియోగంలోకి తీసుకురావాలన్నారు. కార్యాలయ ప్రాంగణాన్ని పరిశుభ్రంగా ఉంచాలన్నారు. అనంతరం మాగుంట అవుట్‌లోని పంపింగ్ హౌస్‌లో నీటిని పరిశీలించారు. ఫ్లైఓవర్ వంతెనల వద్ద జరుగుతున్న పెయింటింగ్ పనులు చేసేవారికి సూచనలిచ్చారు. కాగా, నగరంలో జరుగుతున్న పశువుల తరలింపు ప్రత్యేక డ్రైవ్‌ను వెటర్నరీ వైద్యుడు మదన్‌మోహన్ పర్యవేక్షిం చారు. ఎస్ఈ రామ్మోహన్‌రావు పాల్గొన్నారు.

నేడు కార్తీక పౌర్ణమి

నెల్లూరు (సాంస్కృతికం),(ఆంధ్రజ్యోతి) : తమిళ క్యాలెండర్ ప్రకారం నగరంలోని తల్పగిరి రంగనాథ స్వామి ఆలయంలో ఆదివారం సాయంత్రం కార్తీక పౌర్ణమి వేడుకలు జరుగుతాయని ఆలయ ఈవో ఆళ్ల శ్రీనివాసరెడ్డి ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా సాయంత్రం 5.30 గంటలకు దీపారోపణ, లంకా దహనం, పేట ఉత్సవం జరుగుతాయని భక్తులు అందరూ తరలిరావాలని కోరారు.

నేడు క్రిస్మస్ కారల్స్

సింహపురి యునైటెడ్ క్రిస్మస్ క్యారల్స్ ఆదివారం సాయంత్రం 6 గంటలకు ఏబీఎం కాంపౌండ్ నుంచి ప్రారంభిస్తారు. క్రీస్తు జనన సందేశాన్ని భక్తి పాటల రూపంలో ఆలపిస్తూ నగరంలో ర్యాలీ నిర్వహిస్తారు. ఈ క్యారల్స్ ఏబీఎం కాంపౌండ్ నుంచి నగరంలో పలు సెంటర్ల మీదుగా మూలాపేట, బట్వాడిపాలెం వరకు సాగుతుంది. ఈ మేరకు నిర్వాహక కమిటీ సభ్యులు శనివారం ప్రముఖులకు ఆహ్వాన పత్రాలు అందజేశారు.

ఘనంగా కుసుమ కుమారి జయంతి

నెల్లూరు (సాంస్కృతికం), (ఆంధ్రజ్యోతి) : నగరంలోని పణుతులవారివీధిలో ఉన్న కుసుమ హరనాథ స్వామి ఆలయంలో శనివారం కుసుమ కుమారి జయంతి ఘనంగా జరిగింది. విశేష పూజలు, పుష్పాలంకారం, కుసుమకుమారి నామస్మరణలు మారుమోగాయి. ఈ కార్యక్రమంలో శ్రీకృష్ణతత్వాన్ని కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు ప్రచారం చేసిన కుసుమ హరనాథ్‌బాబా పాల్గొని భక్తులకు కృష్ణతత్వ విశిష్టత తెలిపారు. అనంతరం అన్నప్రసాద వితరణ జరిగింది. ఈ కార్యక్రమాలను ఆర్. రామకృష్ణచక్రవర్తి, వీ శేషగిరిరావు, సత్యశివప్రసాద్, ఎం మాధవకృష్ణసింగ్, పర్యవేక్షించారు.

గ్రామాల్లో సమస్యల పరిష్కారానికి కృషి

● సైదాపురం ఎంపీడీవో పురుషోత్తం శివకుమార్



సైదాపురం, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి): గ్రామాల్లో ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలు పరిష్కరించేలా చర్యలు చేపట్టడం జరుగుతుందని ఎంపీడీవో పురుషోత్తం శివకుమార్ శనివారం తెలిపారు.

? : ప్రభుత్వం ద్వారా జరిగే సర్వేల ప్రగతి ఎలా ఉంది.

! : ప్రస్తుతం 5రకాల సర్వేలు జరుగుతున్నాయి. 4సర్వేల్లో సైదాపురం మండలం మొదటి స్థానంలో ఉంది.

? : సచివాలయాల సిబ్బంది సమయపాలన పాటిస్తున్నారా.

! : తరచుగా సచివాలయాలను తనిఖీ చేసి సిబ్బంది సమయ వేళలు పర్యవేక్షించడం జరుగుతుంది.

? : గ్రామాల్లో పారిశుధ్యం మెరుగునకు తీసుకుంటున్న చర్యలేంటి.

! : 15వ ఫైనాన్స్ పంచాయతీ నిధులతో వీధుల్లో మురికి నీరు నిల్వ లేకుండా పారిశుధ్య పనులు చేయించడం జరుగుతుంది.

వైభవంగా దత్త జయంతి



వ్రతంలో పాల్గొన్న భక్తులు

వెంకటాచలం, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి): మండలంలోని గొలగమూడి గురు ధ్యాన నిలయంలో శనివారం దత్త జయంతిని వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీసాయి, వెంకయ్యస్వామి, దత్త ప్రభువులకు ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. అనంతరం సత్యనారాయ వ్రతం నిర్వహించి, అన్నప్రసాదాలు వితరణ చేశారు. ఈ కార్యక్రమాలన్నీ గురు ధ్యాన నిలయం నిర్వాహకులు శేఖర్‌నాయుడు, సిబ్బంది పర్యవేక్షణలో జరిగాయి.

మనుబోలు శ్మశానంలో శివుడి విగ్రహం ఏర్పాటు

మనుబోలు, డిసెంబరు 14(ఆంధ్రజ్యోతి) : స్థానిక శ్మశానంలో శనివారం శివుడి విగ్రహానికి పూజలు చేశారు. గతంలో స్వర్గ దామాన్ని నిర్మించిన దాతలు బొమ్మిరెడ్డి పార్థీశ్వర్‌రెడ్డి, చైతన్యరెడ్డి ఇప్పుడు భారీ శివుడి విగ్రహాన్ని ఏర్పాటు చేయించారు. రూ. 3లక్షల మేర బొమ్మిరెడ్డి బ్రదర్స్ వెచ్చించి ఈ విగ్రహాన్ని ఏర్పాటు చేయడంపై గ్రామస్థులు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో గ్రామపెద్దలు పాల్గొన్నారు.

మంద కృష్ణ సభను విజయవంతం చేయండి

కోవూరు, డిసెంబరు14,(ఆంధ్రజ్యోతి): నెల్లూరులో త్వరలో జరగనున్న ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ సభ విజయవంతానికి కృషి చేయాలని ఎంఎస్పీ జాతీయ నాయకుడు గొల్లపల్లి శ్రీనివాసులు మాదిగ కోరారు. స్థానిక ఆర్‌అండ్‌బీ అతిథిగృహంలో శనివారం జరిగిన నియోజకవర్గ ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సభకు జిల్లా నలుమూలల నుంచి కార్యకర్తల్ని సమీకరించాలన్నారు. ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్ నేతలు సూరిపాక ఉదయకృష్ణమాదిగ, పందిటి అంబేద్కర్ మాదిగ, వేగూరి వెంకటేశ్వర్లు మాదిగ, గేరా జానకీమాల, సిద్దవరపు మాలకొండయ్య మాదిగ, మాలకొండయ్య మాదిగ, కోవూరు, కొడవలూరు, ఇందుకూరుపేట, విడవలూరు, బుచ్చిరెడ్డిపాళెం మండల కమిటీ ఇన్‌చార్జిలు మేడిగ దుర్గాప్రసాద్ మాదిగ, మాగులూరి ఎర్రకొండయ్య మాదిగ, బర్రి రామచంద్రయ్య, పరుశు శ్రీనివాసులు మాదిగ, దర్శిగుంట శ్రీనివాసులు మాదిగ తదితరులు పాల్గొన్నారు.

కోవూరు లోక్ అదాలత్‌లో 3,546 కేసుల పరిష్కారం

కోవూరు, డిసెంబరు14,(ఆంధ్రజ్యోతి): స్థానిక కోర్టుల్లో శనివారం జరిగిన జాతీయ మెగా లోక్ అదాలత్‌లో 3546 కేసులు పరిష్కారమయ్యాయి. 13 బ్యాంకు కేసుల్లో రూ 4,99,000, 15 సివిల్ కేసుల్లో రూ 26,00,000 నగదును కక్షిదారులు చెల్లించారు. ఈ సందర్భంగా సీనియర్ సివిల్ న్యాయాధికారి చైతన్య మాట్లాడుతూ లోక్‌అదాలత్‌లో కేసులు పరిష్కారం చేసుకున్నందువల్ల సమయం, నగదు ఆదా అవుతుందన్నారు.ఈ లోక్ అదాలత్‌లో న్యాయాధికారి కాత్యాయిని, లోక్ అదాలత్ సభ్యులు పీ వీరేంద్ర,సీహెచ్ చంద్రమోహన్ తదితరులు పాల్గొన్నారు.



ఒకవైపు మంచుతెరలు.. మరొకవైపు చిరుజల్లులు.. అడుగడుగునా అందమైన దృశ్యాలతో తిరుమల కొండలు కనువిందుగా మారాయి. ఎండ పైకెక్కినా సూర్యుడు వెలవెలపోతూ తిరుపతి నగరంలోనూ, తిరుమల కొండమీదా మసకకాంతిలో జనజీవనం సాగుతోంది.

6లో

అమాయకత్వం, మంచితనం కలగలిసిన గిరిజనం వారు. ఆహార సేకరణ, చేపల వేట వారి ప్రధాన వృత్తి. ప్రకృతికి దగ్గరగా జీవిస్తూ.. చదువులకూ, ఉద్యోగాలకూ దూరంగా ఉండిపోయిన వారిలోనూ ఇప్పుడు మార్పు వస్తోంది. అందుకు సాక్ష్యమే కోట మండలంలోని సిద్ధవరం ఎస్టీ కాలనీ..



సాగునీటి సంఘాల ఎన్నికలు ఏకపక్షం



చించివేసిన నామినేషన్ పత్రాలు



గొట్టికాడులో అధికారులను నిలదీస్తున్న రైతులు

- 610కి గాను 603 ఏకగ్రీవం
- 7 సంఘాలకు అర్ధరాత్రి వరకు కొనసాగిన ప్రక్రియ
- నీర్పాకోటలో ప్రత్యర్థి నామినేషన్ చింపివేత.. ముగ్గురిపై కేసు
- దొరవారిసత్రంలో ఓట్లు లెక్కించకనే వెళ్లిపోయిన ఎన్నికల అధికారి
- పలుచోట్ల వాగ్వాదాలు

తిరుపతి, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో శనివారం సాగునీటి సంఘాలకు నిర్వహించిన ఎన్నికలు చాలావరకూ ఏకపక్షంగా జరిగాయి. మొత్తం 610 సాగునీటి సంఘాల పరిధిలో 3,690 ప్రాదేశిక నియోజకవర్గాలు ఉన్నాయి. 610 సంఘాలకుగానూ రాత్రి 10 గంటల సమయానికి 603 ఏకగ్రీవమైనట్లు అధికారులు ప్రకటించారు. మిగిలిన ఏడు సంఘాల ఎన్నికలు అర్ధరాత్రి వరకు కొనసాగాయి. ఒంటిగంట తర్వాత ఫలితాలు వెలువడే అవకాశముంది. ఇందులో దొరవారిసత్రానికి చెందిన మూడు, తొట్టంబేడు ఒకటి, ఏర్పేడు ఒకటి, కోట ఒకటి, సూళ్లూరుపేట ఒక సంఘాలు ఉన్నాయి. కాగా వైసీపీ సాగునీటి సంఘాల ఎన్నికలను బహిష్కరించడంతో ఒకటి రెండు చోట్ల తప్ప ఆ పార్టీ సానుభూతిపరులు దాదాపుగా ఎక్కడా పోటీ చేయలేదు.

నీర్పాకోటలో ప్రత్యర్థి నామినేషన్ చింపివేత... ముగ్గురిపై కేసు

బీఎన్ కండ్రిగ మండలం నీర్పాకోట సాగునీటి సంఘ ఎన్నికలు బీఎన్ కండ్రిగ జడ్పీ హైస్కూలులో జరిగాయి. సత్యనారాయణ, దిలీప్ అనే వ్యక్తులు ఇద్దరూ నామినేషన్లు వేశారు. ఏకగ్రీవం చేయడానికి కొందరు నామినేషన్ ఉపసంహరించుకోవాల్సిందిగా దిలీప్‌తో చర్చలు జరపుతుండగా దిలీప్ సహచరులైన బాబు, ముని సుబ్బయ్యలతో కలసి ఎన్నికల అధికారి వద్ద వున్న సత్యనారాయణకు చెందిన నామినేషన్ పత్రాలను తీసుకుని చింపివేశారు. సత్యనారాయణ ఫిర్యాదుతో పోలీసులు దిలీప్, బాబు, మునిసుబ్బయ్యలను అదుపులోకి తీసుకుని స్టేషన్‌కు తరలించారు. వారిపై కేసు నమోదు చేశారు. ఇక్కడ ఎన్నికలు వాయిదా పడ్డాయి.

కల్లూరులో ఓట్లు లెక్కించకుండానే వెళ్లిపోయిన ఎన్నికల అధికారి

దొరవారిసత్రం మండలం కల్లూరు గ్రామానికి చెందిన కల్లూరు కండ్రిగ చెరువు సాగునీటి సంఘ ఎన్నికల్లో అదే గ్రామానికి చెందిన ఇద్దరు మాజీ ఎంపీపీలు పిల్లి చెంగయ్య, ఇట్టగుంట రత్నయ్య పోటీ పడ్డారు. వీరిద్దరూ గత ఎన్నికల ముందు వైసీపీ నుంచి టీడీపీలో చేరారు. అయితే వీరిలో ఒకరికి నియోజకవర్గ ముఖ్యనేత మద్దతు ఉంది. పోలింగ్ జరిగి 158 మంది ఓట్లు వేశారు. అయితే ఎన్నికల అధికారి ఓట్ల లెక్కించకుండా, ఎన్నికల ఫలితాలు ప్రకటించకుండానే పెట్టే బేడా సర్దుకుని వెళ్లిపోయారు.ఇదే మండలం తల్లంపాడు జడ్పీ హై స్కూలులో మేలుపాక ఆయకట్టు సంఘ ఎన్నికల్లో టీడీపీ, వైసీపీ వర్గీయులు పోటీపడ్డారు. టీడీపీ ఏకగ్రీవానికి, వైసీపీ పోలింగ్‌కు పట్టుబట్టాయి. ఇలాంటి కారణాలతో కల్లూరు కండ్రిగ, పూలతోట, మేలుపాక చెరువుల ఎన్నికలు వాయిదా పడ్డాయి.

పోటీకి వచ్చి వెనుదిరిగిన వైసీపీ మద్దతుదారులు

తడ మండలం కారూరులో రెండు సాగునీటి సంఘాలకు ఎన్నికలు జరిగాయి. వీటిలో పోటీ చేసేందుకు సన్నద్ధమైన వైసీపీ మద్దతుదారులు ఉదయం 7 గంటలకే పోలింగ్ కేంద్రం వద్దకు చేరుకున్నారు. తీరా వచ్చాక తమ పార్టీ సాగునీటి సంఘాల ఎన్నికలను బహిష్కరించిందని తెలియడంతో నిరుత్సాహంగా వెనుదిరిగారు.

రాజీపడ్డారు... పదవీ కాలం పంచుకున్నారు

సత్యవేడు మండలం వీఆర్ కండ్రిగ చెరువు ఆయకట్టుదారుల సంఘ ఎన్నికల్లో టీడీపీ, బీజేపీలకు చెందిన ఇద్దరు పోటీ పడ్డారు. నాయకులు జోక్యం చేసుకుని ఇరువురి నడుమా సయోధ్య కుదిర్చారు. చెరో ఏడాది పదవిలో కొనసాగేలా ఒప్పందంతో రాజీ చేశారు. దీంతో బీజేపీ గోవిందరాజులుకు తొలి ఏడాది అధ్యక్షుడయ్యే అవకాశం దక్కింది.

ఇరు గ్రామాల మధ్య పోటీతో ఉద్రిక్తత

సత్యవేడు మండలం భూపతేశ్వరకోన చెరువు, బీరకుప్పం పెద్ద చెరువులకు చెందిన ఆయకట్టుదారుల సంఘాల ఎన్నికల్లో ఉద్రిక్తత చోటుచేసుకుంది. ఈ సంఘాల పదవుల విషయంలో బీరకుప్పం, టీపీ కోట గ్రామాల రైతుల నడుమ తీవ్ర పోటీ నెలకొంది. పోలింగ్ కేంద్రాల వద్ద ఇరువర్గాల నడుమ తీవ్ర వాగ్వాదం జరిగింది. చివరికి పోలీసులు జోక్యం చేసుకోవడంతో పరిస్థితి అదుపులోకి వచ్చింది.

ఓట్లు తొలగించారంటూ ధర్నా

నాగలాపురం మండలం ఎస్ఎస్‌పురం గ్రామం ఫిరంగి చెరువు, నక్కల చెరువుల సంఘాలలో 150 మంది ఆయకట్టుదారులు తమ పేర్లు గల్లంతు చేశారని అధికారులపై ఆరోపణ చేశారు. దీనిపై విచారణ జరపాలని తహసీల్దారు కార్యాలయం ఎదుట ధర్నా చేశారు.

వెంకటగిరిలో ఎన్నికల మాటున నేతల చేతివాటం

వెంకటగిరి నియోజకవర్గంలో సాగునీటి సంఘాల పదవులు ఆశిస్తున్న వారి నుంచీ అధికార పార్టీకి చెందిన ముఖ్యనేత పేరు చెప్పి కొందరు చేతివాటం చూపించారన్న ప్రచారం జరుగుతోంది. సాగునీటి సంఘం ప్రాముఖ్యతను బట్టి ఆశావహుల్లో ఒక్కొక్కరి నుంచీ రూ.1.50 లక్షలు మొదలు రూ.2.50 లక్షల వరకూ వసూలు చేసినట్టు ప్రచారం జరుగుతోంది.

పోటాపోటీ ఎన్నికలతో పలుచోట్ల ఉద్రిక్తత

వాకాడు మండలం కొండాపురంలో సాగునీటి సంఘం అధ్యక్ష పదవికి టీడీపీలోనే రెండు వర్గాలు పోటీ పడడంతో ఎన్నికలు వాయిదా పడ్డాయి. బాలాయపల్లి మండలం గొట్టికాడు గ్రామంలో వైసీపీకి చెందిన రైతులు వచ్చి తమ నుంచీ శిస్తులు కట్టించుకుని ఓటర్ల జాబితాలో తమ పేర్లు చేర్చాలని కోరారు. అధికారులు అంగీకరించకపోవడంతో వాగ్వాదానికి దిగారు. దీంతో గొడవలు జరుగుతాయని భావించిన అధికారులు పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. సూళ్లూరుపేట మండలం కోటపోలూరులో టీడీపీలోనే రెండు వర్గాలు పోటీ చేయడంతో డీఎస్పీ చెంచుబాబు చేరుకుని భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

ఉదయం వాయిదా... సాయంత్రం ఏకగ్రీవ ఎన్నిక

కోట మండలం కొత్తపాలెంలో సాగునీటి సంఘానికి ఎన్నికలు జరగగా వైసీపీ అభ్యర్థి మీద టీడీపీ అభ్యర్థి గెలుపొందారు. ఇదే మండలం ఉత్తమ నెల్లూరులో ఉదయం కోరం లేక వాయిదా పడిన ఎన్నికలను సాయంత్రం కోరం ఉండడంతో తిరిగి నిర్వహించారు. ఎన్నిక ఏకగ్రీవమైంది.

బీజేపీ, జనసేన, వైసీపీలకూ పదవులు

చిట్టమూరు మండలంలో మొత్తం 30 సాగునీటి సంఘాలుండగా అందులో 28సంఘాలకు టీడీపీ మద్దతుదారులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మిగిలిన రెండింటిని మిత్రపక్షాలైన బీజేపీ, జనసేనలకు కేటాయించారు. చిన్న దరకాస్తు గ్రామంలో బీజేపీ మద్దతుదారు, ఆరూరు గ్రామంలో జనసేన మద్దతుదారు పదవులు దక్కించుకున్నారు. కాగా నారాయణవనం మండలంలో ఆరు సంఘాలకు గానూ ఐదు టీడీపీకి, ఒకటి వైసీపీకి దక్కాయి.



ఎన్నికల అధికారిని నిలదీస్తున్న అధికారులు

రేపటి నుంచి పద్మావతీ ఆలయంలో ధనుర్మాస దర్శనం

తిరుచానూరు, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి): తిరుచానూరులోని పద్మావతి అమ్మవారి ఆలయంలో సోమవారం నుంచి జనవరి 14వ తేదీ వరకు ఉదయం 5 నుంచి 6 గంటల వరకు ధనుర్మాస దర్శనం కల్పిస్తారని ఆలయ డిప్యూటీ ఈవో గోవిందరాజన్ పేర్కొన్నారు. శుక్రవారం ధనుర్మాస దర్శనం ఉండదని తెలిపారు. ధనుర్మాసం సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆదివారం సాయంత్రం ఆలయంలో కార్తీక దీపోత్సవం నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు.



కక్షిదారులకు ధ్రువీకరణపత్రం అందిస్తున్న జిల్లా జడ్జి ఇ.భీమారావు

లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

చిత్తూరు లీగల్, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి): మూడు నెలలకోసారి జరిగే జాతీయ లోక్ అదాలత్‌ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఇ.భీమారావు కోరారు. చిత్తూరు జిల్లా కోర్టుల ఆవరణంలో శనివారం జరిగిన లోక్ అదాలత్‌ను ఆయన ప్రారంభించి మాట్లాడుతూ ప్రజలు కోర్టుల చుట్టూ తిరిగి జీవితాలను నాశనం చేసుకోకూడదని సూచించారు. లోక్ అదాలత్‌ను విజయవంతం చేసేందుకు పోలీసులు, న్యాయవాదులు కృషిచేయాలన్నారు. కక్షిదారులకు బీమాకు సంబంధించిన ధ్రువీకరణ పత్రాలను అందజేశారు. డీఎల్ఎస్ఏ సెక్రటరీ భారతి, న్యాయమూర్తులు శ్రీదేవి, మాధవి, శ్రీనివాసులు, పద్మజ, విమల, న్యాయవాదుల సంఘం అధ్యక్షులు రాజేంద్రరెడ్డి పాల్గొన్నారు.

5317 కేసుల పరిష్కారం

ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని న్యాయస్థానాల్లో శనివారం జరిగిన లోక్ అదాలత్‌లో మొత్తం 5317కేసులు పరిష్కారమయ్యాయి.తిరుపతిలో 2029,చిత్తూరులో 901,మదనపల్లెలో 306, పలమనేరులో 130, కుప్పంలో 120, పుంగనూరులో 133, నగరిలో 188, పాకాలలో 108, శ్రీకాళహస్తిలో 337, సత్యవేడులో 311, వాయల్పాడులో 144, తంబళ్లపల్లెలో 115, పీలేరులో 121 కేసులు పరిష్కారమయ్యాయి. పుత్తూరు కోర్టులో మొత్తం 514 కేసులు పరిష్కారం కాగా, రూ.2.02 కోట్లతో సెటిల్‌మెంట్ జరిగింది. ఇందులో 33 సివిల్ కేసులు, 470 క్రిమినల్ కేసులు, 11 ప్రీ లిటిగేషన్ కేసులు పరిష్కారమయ్యాయి.

తిరుమలలో లావణ్యత్రిపాఠి

సినీ నటి లావణ్య త్రిపాఠి శనివారం ఉదయం వీఐపీ బ్రేక్ సమయంలో తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. ఆలయాధికారులు ఆమెకు ప్రత్యేక దర్శనం కల్పించి, లడ్డూ ప్రసాదాలు అందించారు. ఆలయం వెలుపల ఆమెను చూసేందుకు సినీ అభిమానులు ఆసక్తి చూపారు. - తిరుమల, ఆంధ్రజ్యోతి



వైసీపీ పుణ్యం అభివృద్ధి వెనకడుగు




జగన్ ప్రభుత్వం ఐదేళ్ల నిర్వాకం అమరావతిలో సీఎం చంద్రబాబు రెండు రోజులు నిర్వహించిన కలెక్టర్ల సమీక్షా సమావేశాల్లో బయటపడింది. అనేక అంశాల్లో తిరుపతి జిల్లా వెనుక వరుసలోనే నిలిచింది. రెవిన్యూ శాఖకు సంబంధించిన పలు అంశాల్లో రాష్ట్రంలోని ఇతర ప్రాంతాలతో పోలిస్తే జిల్లా బాగా వెనుకబడింది. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం మొదలుకుని, సర్వే రాళ్లపై గత వైసీపీ ప్రభుత్వం చెక్కించిన పేర్లను తొలగించడం, రీసర్వే సమస్యల పరిష్కారం వరకూ జిల్లా అట్టడుగు స్థానంలో ఉండడం గమనార్హం.

- తిరుపతి, ఆంధ్రజ్యోతి

రిజిస్ట్రేషన్ల ఆదాయం రూ.330.59 కోట్లు

రిజిస్ట్రేషన్ల ఆదాయంలో జిల్లా నాలుగో స్థానంలో నిలిచింది. ఈ ఏడాది జిల్లా రిజిస్ట్రేషన్ల శాఖ ద్వారా రూ.705.77 కోట్లు సాధించాలని ప్రభుత్వం లక్ష్యం నిర్దేశించింది. గత నవంబరు దాకా అందులో రూ.330.59 కోట్ల ఆదాయం సమకూరింది. ఈ మొత్తం వాస్తవానికి చాలా తక్కువే అయినప్పటికీ ఇతర జిల్లాల్లో ఈ మాత్రం కూడా కాలేదు.

- ఫ్రీ హోల్డ్ చేసిన భూములు : 79,169.42 ఎకరాలు
- నిబంధనలకు విరుద్ధంగా చేసినవి: 33,148.99 ఎకరాలు
- అసైన్డ్ భూములు: 31049.46 ఎకరాలు
- ఇనామ్ భూములు : 1974.22 ఎకరాలు
- చుక్కల భూములు: 125.31 ఎకరాలు
- రిజిస్టర్ అయిన ఫ్రీహోల్డ్ భూములు: 1760.77 ఎకరాలు



25 లోపు విమానాశ్రయ పనులు

తిరుపతి విమానాశ్రయానికి సంబంధించి పెండింగులో ఉన్న పనులను ఈ నెల 25వ తేదీలోపు పూర్తి చేయాలని కలెక్టర్‌ను ప్రభుత్వం ఆదేశించింది. విమానాశ్రయానికి 1.66 ఎకరాల భూమి సేకరించి స్వాధీనం చేయాలని, ఇప్పటికే విమానాశ్రయ పరిధిలో ఉన్న 250 ఎకరాల భూమిని ఎయిర్‌పోర్టు అథారిటీ ఆఫ్ ఇండియా పేరిట మ్యుటేషన్ చేయాలని ఆదేశాలు జారీ చేసింది. అలాగే విమానాశ్రయానికి అండర్‌గ్రౌండ్ హైటెన్షన్ లైన్ ఏర్పాటు చేయాలని ఆదేశించింది.

సమస్యలే తప్ప పరిష్కారాలేవి?

ప్రతి సోమవారమూ జిల్లా, డివిజన్, మండల కేంద్రాల్లో నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో అందుతున్న రెవిన్యూ సంబంధ సమస్యల్లో సింహభాగం పరిష్కారం కావడం లేదు. ఈ ఏడాది జూన్ 15 నుంచీ ఈనెల 10వ తేదీ వరకూ రెవిన్యూకు సంబంధించిన అర్జీలు 5,586 అందాయి. వీటిలో 1,899 మాత్రమే పరిష్కారమయ్యాయి. మిగిలినవి పెండింగులో ఉన్నాయి. 34 శాతం సమస్యలు మాత్రమే పరిష్కారం కావడంతో జిల్లా అట్టడుగు స్థానంలో నిలిచింది.

రుణాల కత కంచికే

పీఎంఈజీపీ కింద ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రూ.2.21 కోట్ల నిధులతో 78 యూనిట్లు మంజూరు చేయాలనేది లక్ష్యం కాగా గత నెల 20వ తేదీ నాటికి రూ.1.72 కోట్లతో 52 యూనిట్లు మంజూరు చేశారు. పీఎం విశ్వకర్మ పథకం కింద 47,428 దరఖాస్తులు నమోదు కాగా వాటిలో 8,073 మందికి మాత్రమే బేసిక్ ట్రైనింగ్ పూర్తి చేశారు. అందులోనూ 42 మందికే రుణాలు మంజూరు చేశారు. చివరికి 32 మందికి మాత్రమే రుణాలు విడుదల చేశారు. ముద్ర రుణాల కింద జిల్లాకు 413 యూనిట్లు లక్ష్యంగా నిర్ణయించారు. దానికోసం రూ.2.06 కోట్లు కేటాయించారు. అయితే రూ.87 లక్షలతో 66 యూనిట్లు మాత్రమే మంజూరయ్యాయి. లక్ష్యంలో 16 శాతం మాత్రమే సాధించి జిల్లా వెనుకబడింది.

కృష్ణపట్నం భూముల కన్వెర్షన్ నాలుగేళ్లుగా పెండింగ్

కృష్ణపట్నం పోర్టుకు సంబంధించి జిల్లా పరిధిలో ఉన్న భూముల స్వభావాన్ని మార్చే ప్రక్రియను పూర్తి చేయడానికి నాలుగేళ్లుగా జిల్లా రెవిన్యూ అధికారులకు తీరికలేకపోయింది. జిల్లా పరిధిలో పోర్టుకు సంబంధించిన 1543.57 ఎకరాల భూములున్నాయి. ఈ వ్యవసాయ భూములను వ్యవసాయేతర భూములుగా మార్చాల్సి ఉంది. దానికోసం 3 శాతం విలువతో ఎకరాకు రూ.4.18 లక్షల వంతున మొత్తం భూమికి రూ.1.93 కోట్లు ల్యాండ్ కన్వెర్షన్ ఫీజును పోర్టు అధికారులు 2020 అక్టోబరు 23న ప్రభుత్వానికి చెల్లించారు. నాలుగేళ్లు దాటినా కన్వెర్షన్ చేయలేదు. ఈ నెలాఖరులోపు పూర్తి చేయాలని ప్రభుత్వం డెడ్‌లైన్ విధించింది.

సర్వే రాళ్లపై తొలగని జగన్ బొమ్మ

వైసీపీ ప్రభుత్వ నిర్వాకం అయిన సర్వే రాళ్లపై చెక్కిన జగన్ ఫొటో తొలగించే పనులు ఆలస్యం అవుతున్నాయి. 3,96,890 సర్వే రాళ్లు ఉండగా ఇప్పటివరకూ కేవలం 36,879 రాళ్లపై మాత్రమే పేర్లు తొలగించారు. అలాగే జిల్లాలో రీ సర్వేకి సంబంధించి 317 గ్రామసభలు జరిగాయి. వాటిల్లో మొత్తం 5,100 అర్జీలు వచ్చాయి. ఈ నెల 9వ తేదీ నాటికి అందులో కేవలం 916 మాత్రమే పరిష్కారమయ్యాయి.

ఐటీ సంస్థలకు 565 ఎకరాలు

జిల్లాలో ఐటీ ఎలక్ట్రానిక్ మానుఫ్యాక్చరింగ్ క్లస్టర్ల ఏర్పాటుకు కనీసం 500 ఎకరాలు కేటాయించాలని రాష్ట్ర ప్రభుత్వం కలెక్టర్‌ను ఆదేశించింది. అలాగే తిరుపతి నగర పరిధిలో ఐటీ పార్కు కోసం 50 ఎకరాల అనువైన భూమిని గుర్తించి కేటాయించాలని ఆదేశించింది. తిరుపతిలో నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ శాశ్వత క్యాంపస్ ఏర్పాటుకు 15 ఎకరాలు కేటాయించాలని నిర్దేశించింది. ఇప్పటికే రేణిగుంట, ఏర్పేడు మండలాల పరిధిలో ఉన్న రెండు ఈఎంసీలలో ప్రజా రవాణా, నాణ్యమైన విద్యుత్, వైద్య సదుపాయం, పోలీస్ అవుట్ పోస్టు ఏర్పాటు చేయాలని ఆదేశించింది.










తెలిమంచు కరిగింది.. తలుపు తీయవా ప్రభూ!

మంచు మబ్బుల గూటిలో ఎర్రనయ్య ఒదిగి కూర్చుంటాడు. రెక్కలు విప్పని పిట్ట ఎండ సెగ కోసం ఎదురు చూస్తుంది. తెల్లవారినా దృశ్యం మసకబారే కనిపిస్తుంది. ఎండ చురుకు తగలదు. పువ్వూ ఆకూ చెట్టూ సమస్తమూ తడికి ముడుచుకుంటాయి. రాత్రి కురిసిన మంచు ముత్యాలు సాలెగూటిమీద వాలి తళుకుమంటాయి. ఉండి ఉండీ ఒక జల్లు చినుకులు చిలకరిస్తుంది. చెట్టునుంచి రాలిన పూలు బాటను పరిమళభరితం చేస్తాయి. పచ్చని ఒడిలోంచి గోపురం తొంగి చూస్తుంది. సూర్యభగవానుడికి చేతులు జోడించి గరుడుడు వెచ్చదనాన్ని వేడుకుంటాడు. ఎటు చూసినా మంచు తెరల మనోహర సౌందర్యం కనువిందు చేస్తుంది. తిరుపతి పరిసరాల్లోని ఈ మంచు అందాలను కెమెరాలోకెక్కించి అందిస్తున్నారు ఆంధ్రజ్యోతి ఫొటోగ్రాఫర్.





31 కంపార్ట్‌మెంట్లలో భక్తులు

తిరుమల వేంకటేశ్వరస్వామి దర్శనానికి 16 గంటల సమయం పడుతోంది. శనివారం సాయంత్రం 5 గంటల వరకు ఉన్న సమాచారం మేరకు వైకుంఠం క్యూకాంప్లెక్స్2లో 31 కంపార్టుమెంట్లలో సర్వదర్శన భక్తులూ, నారాయణగిరిలో 4 షెడ్లలో సర్వదర్శన భక్తులు.. వైకుంఠం క్యూకాంప్లెక్స్1లో 6 కంపార్టుమెంట్లలో టైంస్లాట్ భక్తులు వేచి ఉన్నారు.

శుక్రవారం నాటి హుండీ ఆదాయం: రూ.3.77 కోట్లు

శ్రీవారిని దర్శించుకున్న భక్తులు: 63,722

తలనీలాలు సమర్పించినవారు : 22,225






SUNDAY SPECIAL

జయహో... సిద్ధవరం

నేలను తాకుతూవుండే పూరిగుడిసెలు.. ఒంటిమీద గోచి, చెరువుల్లో చేపల వేట, పొలాల్లో ఎలుకలు పట్టడం, మామిడి తోటల్లో కాపలా ఉండడం.. కార్యాల పేరుతో తాగడం.. ఒళ్లు తెలియకుండా డుబ్బుంకు వాయిస్తూ ఆడడం.. మాట మాటకూ తుళ్లిపడి నవ్వడం.. యానాదిపాళెం అనగానే గుర్తొచ్చే దృశ్యాలు ఇవి. మహా సిగ్గరులైన వీరు మైదాన ప్రాంత జనాలతో పెద్దగా కలవరు. మంచితనం, అమాయకత్వం మూర్తీభవించిన గిరిజనం వీరు. తరాలు గడిచినా వీరి జీవన విధానంలో స్వల్ప మార్పులే వచ్చాయి. వీరి జీవితానికి అద్దంపట్టే కథలు కరుణకుమార రాశారు. వీరి అభ్యున్నతి కోసం వెన్నెలకంటి రాఘవయ్య కలలు కన్నారు. కృషి చేశారు. ఆయన గతించిపోయినా.. ఆయన కన్న కలలు ఇప్పుడు నిజం అవుతున్నాయనేందుకు సాక్ష్యం కోట మండలంలోని సిద్దవరం ఎస్టీకాలనీ. మిద్దెలు.. పేడ కళ్లాపి చల్లి ముగ్గులు దిద్దిన వాకిళ్లు.. అరటి, చింత చెట్లున్న పెరళ్లు.. విరబూసిన పూలమొక్కలు.. చదువుల లోగిలిగా మారిన ఆ పల్లె.. వెనుకబాటుతనంపై విజయం సాధించి.. అందరికీ ఆదర్శంగా నిలుస్తోంది.

వెన్నెలకంటి కలలు నిజం చేసిన గిరిజనపాళెం

వేటను వదిలి ఉద్యోగాల బాట

ప్రభుత్వ బడుల చదువులతోనే సాధించిన పల్లె

కథనం

కోట, ఆంధ్రజ్యోతి

ఆ పల్లెపేరు సిద్ధవరం. తిరుపతి జిల్లా కోట మండలంలో ఉన్న పల్లె అది. అన్ని ఊళ్లలో లాగే ఆ ఊరి చివరా 70 కుటుంబాల గిరిజన కాలనీ ఉంది. చెరువుల్లో, బకింగ్‌హామ్ కెనాల్‌లో చేపలు పట్టుకుని అమ్ముకోవడం వాళ్ల జీవనాధారం. తరాలుగా సాగుతున్న ఈ సంప్రదాయానికి సిద్ధవరం గిరిజన కాలనీ స్వస్తి చెప్పింది. ఒకరొకరుగా చదువుకోవడం మొదలుపెట్టారు. సాధారణంగా టెన్త్ లోపలే వీరు బడికి బై చెప్పేస్తారు. చేపల వేట, పొలాల్లో కూలి పనులు, ఆటలు, సినిమాలు.. వీటితోనే జీవితం గడిపేసే వీరు కాలేజీ మెట్లెక్కుతున్నారు. అవకాశాలను అందుకుంటున్నారు. దీంతో ఈ చిన్న కాలనీలో 20 మంది ప్రభుత్వ ఉద్యోగాలు చేస్తున్నారు. ఈ కాలనీకి చెందిన తుపాకుల అశోక్, రాజమండ్రిలోని నన్నయ్య యూనివర్సిటీ కాలేజీ ప్రిన్సిపాల్‌గా ఉన్నారు. ముగ్గురు ప్రభుత్వ ఉపాధ్యాయులుగా పిల్లలకు చదువులు చెబుతున్నారు. ఒక అంగన్‌వాడీ టీచర్ ఉన్నారు. ఒకరు ఏఎన్ఎంగా, ఒకరు ఆర్టీసీ కండెక్టర్‌గా, నలుగురు సచివాలయ ఉద్యోగులుగా పనిచేస్తున్నారు. ఒక ఐసీడీఎస్ సూపర్ వైజర్, ఇద్దరు ఆఫీసు సబార్డనేట్‌లు, ఒక మహిళా కానిస్టేబుల్, ఒక రికార్డు అసిస్టెంట్, ఒక జూనియర్ అసిస్టెంట్, ఒక జూనియర్ ఆడిటర్‌గా కూడా ఈ గిరిజన కాలనీ బిడ్డలు కుదురుకున్నారు. సిద్ధవరం గిరిజనకాలనీ నుంచి ఇద్దరు సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లున్నారు. నలుగురు పోస్టుగ్రాడ్యుయేషన్ చేశారు. ఆరుగురు డిగ్రీ పాసయ్యారు. విశేషం ఏమిటంటే.. వీరంతా ప్రభుత్వ బడులు, కాలేజీల్లోనే చదువుకుని ఉద్యోగాలు సాధించినవారు కావడం.

చదువుకున్న తర్వాత సమాజంలో తమకు లభిస్తున్న గౌరవం, ఆదరణ చూసి గిరిజన కాలనీలోని అన్ని కుటుంబాలవారూ సంప్రదాయ పనులకు స్వస్తి చెప్పి బడిబాట పడుతున్నారు. తమ పిల్లలను బడికి పంపుతున్నారు. చదువుకుని వివిధ కొలువుల్లో ఉన్న ఈ కాలనీవాసులు మిగిలిన వారిని కూడా చదువుల దిశగా ప్రోత్సహిస్తున్నారు. వారికి అండాదండా అందిస్తున్నారు.

చదువులే మా బతుకులు మార్చాయి

మా మాదిరిగా బిడ్డలు ఉండ గూడదనుకున్నాం. కూలినాలి చేసుకుంటూనే బడికి పంపాం. చదువుకున్నారు. ఒకరు టీచరయ్యారు. ఇంకొకరికి గవర్నమెంటు నౌకరీలో కుదురుకున్నారు. ఒకప్పుడు పిడికెడు మెతుకుల కోసం చెరువుల వెంటా, కయ్యల వెంటా తిరుగులాడిన మేము, మా బిడ్డల చదువుల పుణ్యం వల్ల నలుగురికి పెట్టగలుగుతున్నాం.

- కాటి శాంతమ్మ, సిద్ధవరం



అమ్మ పెట్టిన చదువు భిక్ష ఇది

అమ్మానాన్నల కష్టాన్ని చూస్తూ పెరిగాను. కష్టపడి చదివాను. మంచి మార్కులే సాధించా. నాలాగా ఎందరినో తయారు చేయగల ఉద్యోగం వచ్చింది. సమాజంలో నాకు గౌరవ మర్యాదలు దక్కింది నా చదువు వల్లనే. నా మూలాలు ఎన్నటికీ మరవలేదు. మావాళ్లను చదువువైపు ప్రోత్సహిస్తున్నా.

- తుపాకుల అశోక్, ప్రిన్సిపాల్, ఆదికవి నన్నయ్య యూనివర్శిటీ



"ఇప్పటికీ ఆహార సేకరణ దశలోనే ఎక్కువగా ఆధారపడిన గిరిజన జాతి జనం వారు. ఉమ్మడి నెల్లూరు, చిత్తూరు, తిరుపతి, అన్నమయ్య జిల్లాల్లో అడవి అంచు పల్లెల్లోనే వీరి ఆవాసం. సముద్రతీర ప్రాంతాల్లో చేపల వేట వీరి ప్రధాన వృత్తి. చేపల వేటకు వీరు చెరువులు, గుంటలు, పులికాట్ సరస్సుకే పరిమితం అవుతారు. మత్స్యకారుల్లా సముద్రం మీదకు వెళ్లరు. పట్టణ జీవితాన్ని ఇష్టపడరు. ప్రకృతికి దగ్గరగానే జీవిస్తారు. చదువు ఆలోచన ఉండదు. ఉద్యోగాల కోసం ప్రయత్నించరు. ఎస్టీ జాబితాలో ఉన్నా తమ కోసం ఉన్న పథకాల గురించిన అవగాహన కూడా లేని ఈ గిరిజన కాలనీలు తరాలుగా ఇప్పటికీ ఇలాగే ఉన్నాయి. ఈ మంకు సంప్రదాయాన్ని బద్ధలు కొట్టింది సిద్ధవరం ఎస్టీ కాలనీ "

ఫోర్జరీ సంతకంతో రూ.88 వేలు డ్రా

● జూ పార్కు అవుట్ సోర్సింగ్ ఉద్యోగిపై కేసు నమోదు

తిరుపతి(నేరవిభాగం), డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి): ఫోర్జరీ సంతకంతో డబ్బు డ్రా చేసిన తిరుపతి ఎస్వీ జూపార్కు అవుట్ సోర్సింగ్ ఉద్యోగిపై తిరుపతి రూరల్ పోలీసులు శనివారం కేసు నమోదు చేశారు. రూరల్ సీఐ చిన్నగోవిందు వివరాల మేరకు.. జూ పార్కులోని క్యాంటీన్లలో ఈ ఏడాది ఏప్రిల్, మే నెలల్లో కాంట్రాక్టర్ హరినాథ్ ద్వారా ఎలక్ట్రిక్ పనులు చేయించారు. అప్పట్లో అసిస్టెంట్ క్యూరేటర్‌గా ఉన్న మాధవి ఆధ్వర్యంలో ఈ పనులు చేపట్టారు. ఆ తర్వాత ఆమె బదిలీపై వెళ్లిపోయారు. దీన్ని అవకాశంగా చేసుకున్న అవుట్ సోర్సింగ్ ఫీల్డ్ ఇంజనీరు రవితేజ ఆమె సంతకాన్ని ఫోర్జరీ చేసి, రూ.88,317ను కాంట్రాక్టర్ హరినాథ్‌కు మంజూరు చేయించాడు. ప్రస్తుత అసిస్టెంట్ క్యూరేటర్ జగదీష్ చంద్రప్రసాద్‌కు అనుమానం రావడంతో విచారణ చేపట్టారు. సంతకం ఫోర్జరీ చేసినట్లు నిర్ధారించి ఉన్నత స్థాయి అధికారుల దృష్టికి తీసుకెళ్లి రవితేజను విధుల నుంచి తప్పించారు. ఫారెస్టు అసిస్టెంట్ కన్జర్వేటర్ నాగభూషణం ఫిర్యాదు మేరకు రవితేజపై ఐపీసీ సెక్షన్ 406, 465(ఫోర్జరీ) మరియు 471 కింద రూరల్ ఎస్ఐ రామకృష్ణ కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు.

శ్రీకాళహస్తిలో వైసీపీ హైడ్రామా

అధికారులపై రెచ్చిపోయిన మాజీ ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి




ఎక్స్‌కవేటర్‌కు అడ్డుగా కూర్చున్న చెంచురెడ్డి - దుర్భాషలాడుతున్న మధుసూదన్‌రెడ్డి

శ్రీకాళహస్తి, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి): శ్రీకాళహస్తిలో శనివారం వైసీపీ హైడ్రామా సృష్టించింది. మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి అధికారులపై బూతుపురాణంతో చెలరేగిపోయారు. ముక్కంటి ఆలయ సమీపంలోని స్వర్ణముఖి నది కరకట్టకు ఆనుకుని మాజీ ఎమ్మెల్యే చెంచురెడ్డి అల్లుడు శేఖర్‌రెడ్డికి కొంత స్థలం ఉంది. కొన్ని సంవత్సరాల క్రితం ఆయన రివర్‌వ్యూ రిసార్ట్ పేరుతో అక్కడ ప్రైవేటు అతిథిగృహాన్ని నిర్మించుకున్నారు. స్వర్ణముఖి నది కరకట్టను రిసార్ట్‌కు రహదారిగా కొనసాగిస్తున్నారు. మూడేళ్ల క్రితం స్వర్ణముఖి నది కరకట్ట సుందరీకరణ పేరుతో రిసార్ట్ వద్ద మాజీ ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి ఫ్లడ్‌వాల్, దానిపై విస్తారమైన కరకట్ట చేపట్టారు. మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు రానున్న సందర్భంగా పడమర వైపు కరకట్ట నుంచి వాహనాలు మళ్లించడంతో పాటు కరకట్టకు ఆనుకుని బఫర్‌జోన్‌లో ఉన్న నిర్మాణాలను తొలగించాలని అధికారులు ప్రతిపాదించారు. రివర్ వ్యూ రిసార్ట్ ప్రహరీ కొంతభాగం స్వాగత ఆర్చీ కరకట్టకు ఆనుకుని ఉన్నాయి. వీటిని కూల్చివేసేందుకు ఆర్డీవో భానుప్రకాష్‌రెడ్డి, మున్సిపల్ అధికారులు, పోలీసులు ఎక్స్‌కవేటర్‌తో అక్కడికి చేరుకున్నారు. విషయం తెలుసుకున్న మధుసూదన్‌రెడ్డి వైసీపీ నాయకులతో అక్కడికి చేరుకుని అధికారులపై బూతు పదజాలంతో నిప్పులు చెరిగాడు. ఎక్స్‌కవేటర్ ముందు ఉన్న బకెట్‌పై భైఠాయించి తాను ఇక్కడే చచ్చిపోతానంటూ డ్రామాకు తెరతీశాడు. పత్రికల్లో రాయలేని భాషతో విరుచుకుపడ్డారు. ఆ వీడియో వైరల్ కావడంతో కాసేపటికి రిసార్ట్ లోపల గదిలోకి వెళ్లిపోయారు. మాజీ ఎమ్మెల్యే చెంచురెడ్డి కుటుంబ సభ్యులతో అడ్డంగా భైఠాయించారు. నోటీసు, ముందస్తు సమాచారం ఇవ్వకుండా ఇలా కక్షసాధింపు చర్యలకు ఎందుకు పాల్పడుతున్నారంటూ ఆవేదన వ్యక్తం చేశారు. ఎమ్మెల్సీ సిపాయి సుబ్రహ్మణ్యం, తిరుపతి మాజీ ఎమ్మెల్యే కరుణాకరరెడ్డి, ముక్కంటి ఆలయ పాలకమండలి మాజీ చైర్మన్ అంజూరు శ్రీనివాసులు, వైసీపీ శ్రేణులు పెద్దఎత్తున అక్కడికి చేరుకున్నారు. కరకట్టకు ఇరువైపులా ఎన్నో భారీ నిర్మాణాలు ఉన్నా వాటిని ఎందుకు తొలగించడంలేదని ప్రశ్నించారు. సుమారు 4గంటల పాటు అధికారులు, వైసీపీ నేతల మధ్య వాగ్వాదం జరిగింది. ఆర్డీవో రవిశంకర్‌రెడ్డి మాట్లాడుతూ కరకట్టకు ఆనుకుని మరీ ముందు భాగానికి చొరబడ్డ స్వల్ప నిర్మాణాన్ని మాత్రమే తాము తొలగించబోతున్నామని, ఇలా అధికారులను దూర్భాషలాడటం, విధులకు ఆటంకం కలిగించడం సబబు కాదని అన్నారు. అసలు ఈ స్థలానికి ల్యాండ్ కన్వర్షన్ కాలేదని, భవన నిర్మాణానికి కనీస అనుమతులు కూడా తీసుకోలేదన్నారు. రెండు వారాలు గడువు ఇస్తే తామే తొలగిస్తామని భవన యజమాని విజ్ఞప్తి చేశారు. అందుకు ఆర్డీవో ససేమిరా అన్నారు. భోజన విరామం తర్వాత అధికారులు మళ్లీ యంత్రంతో అక్కడికి చేరుకుని ఆర్చీని కూల్చివేశారు. గడువు అడిగినప్పటికీ అధికారులు దౌర్జన్యంగా కూల్చివేశారంటూ భవన యజమాని ఆవేదన వ్యక్తం చేశారు.

రేణిగుంట రైల్వే స్టేషన్‌కు ఇంధన పరిరక్షణ అవార్డు



అవార్డును అందుకుంటున్న డీఆర్ఎం విజయ కుమార్

తిరుపతి(ఆటోనగర్), డిసెంబరు 14(ఆంధ్రజ్యోతి): గుంతకల్లు రైల్వే డివిజన్‌కు రెండు జాతీయ ఇంధన పరిరక్షణ పురస్కారాలు లభించాయి. భారత ప్రభుత్వ విద్యుత్ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో న్యూఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో జాతీయ ఇంధన పరిరక్షణ అవార్డుల ప్రదాన కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. గుంతకల్లు రైల్వే ఆసుపత్రికి, రేణిగుంట రైల్వే స్టేషన్‌కు ఇంధన పరిరక్షణలో ప్రథమ బహుమతి లభించింది. ఢిల్లీలో నిర్వహించిన అవార్డుల ప్రదానోత్సవంలో ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్‌కర్ నుంచి డివిజన్ అవార్డులను డీఆర్ఎం విజయకుమార్ స్వీకరించారు. గుంతకల్లు రైల్వే ఆసుపత్రిలో గ్రిడ్, జనరేటర్ల ద్వారా ఉత్పత్తి చేసిన విద్యుత్తు కారణంగా 2021-22లో 2.27 లక్షల యూనిట్ల కొనుగోలు విద్యుత్ వినియోగాన్ని 2022-23 సంవత్సరంలో 1.85 లక్షల యూనిట్లకు, 2024-25 నాటికి 0.96 లక్షల యూనిట్లకు తగ్గించారు. రేణిగుంట రైల్వే స్టేషన్‌లో ఇలాగే 7.17 లక్షల యూనిట్ల వినియోగం నుంచి 2.73 లక్షల యూనిట్లకు కొనుగోలు విద్యుత్ వినియోగాన్ని తగ్గించారు. ఈ కారణంగా డివిజన్‌కు జాతీయ ఇంధన పరిరక్షణ అవార్డులు లభించాయి.

వినియోగదారులకు సత్వర సేవలందించాలి

తిరుపతి(సెంట్రల్)డిసెంబరు14(ఆంధ్రజ్యోతి): విద్యుత్ వినియోగదారులకు సత్వర సేవలందించాలని ఏపీఈఆర్సీ చైర్మన్ ఠాకూర్ రామసింగ్ అధికారులను ఆదేశించారు. తిరుపతి పర్యటలో భాగంగా శనివారం అధికారులతో సమీక్ష చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినియోగదారులకు అసౌకర్యం కలిగినట్లు ఫిర్యాదులు వస్తే జరిమానా తప్పదని హెచ్చరించారు. ట్రాన్స్‌ఫార్మర్లు, మీటర్లు విఫలమైతే వెంటనే మార్చాలని ఆదేశించారు. అవసరమైన ప్రాంతాల్లో నూతన విద్యుత్ సబ్ స్టేషన్లు నిర్మించాలన్నారు. ఇందుకోసం స్థలాలు సేకరించాలన్నారు. వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లను వెంటనే మంజూరు చేయాలని సూచించారు. అవసరమైన విద్యుత్ వైర్లను నిబంధనల మేరకు కొనుగోలు చేయాలన్నారు. విద్యుత్ బకాయిలు వసూళ్లపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ప్రస్తుతం నిర్మిస్తున్న సబ్‌స్టేషన్ల నిర్మాణాలను త్వరగా పూర్తిచేయాలని ఆదేశించారు. ఈ సమీక్షలో జీఎం వరకుమార్, ఎస్ఈలు పి.సురేంద్రనాయుడు, ఇస్మాయిల్, ఓఎస్‌డి మునిశంకరయ్య, సీనియర్ అకౌంట్స్ ఆఫీసర్ శ్రీనివాసులు, ఈఈలు వాసవీలత, పి.రవికుమార్, పి.బాలాజీ వి.చంద్రశేఖర్ రావు, వాసురెడ్డి, డీఈఈలు భాస్కర్‌నాయుడు, జయప్రకాష్, ఏఈలు శ్రీనివాసులు, గణపతి, ట్రాన్స్‌కో అధికారులు పాల్గొన్నారు.

28న డయల్ యువర్ టీటీడీ ఈవో

తిరుమల, డిసెంబరు14(ఆంధ్రజ్యోతి): టీటీడీ డయల్ యువర్ ఈవో కార్యక్రమం ఈ నెల 28న ఉంటుంది. తిరుమల అన్నమయ్య భవనంలో ఉదయం 9 నుంచి 10 గంటల మధ్య ఈకార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. భక్తులు తమ సందేహాలు, సూచనలు, ఫిర్యాదుల గురించి టీటీడీ ఈవో శ్యామలరావుతో నేరుగా ఫోన్‌లో మాట్లాడవచ్చు. భక్తులు ఫోన్ చేయాల్సిన నెంబర్: 0877 2263261

ఫోర్జరీ కేసులో హైకోర్టు న్యాయవాది అరెస్టు



శ్రీనివాస్

తిరుపతి(నేరవిభాగం), డిసెంబరు 14(ఆంధ్రజ్యోతి): బ్యాంకుకు ఫోర్జరీ డాక్యుమెంటు సమర్పించిన కేసులో హైకోర్టు న్యాయవాది తోట శ్రీనివాస్‌ను శనివారం తిరుపతి క్రైం పోలీసులు అరెస్టు చేశారు. క్రైం డీఎస్పీ రమణకుమార్ వివరాల మేరకు.. రేణిగుంట మండలం కరకంబాడీ వద్ద ఇళ్లు శుభ్రం చేసే మాప్‌లు తయారు చేసే ప్యాక్టరీ పెట్టడానికి ఐదుగురు బాలాజీ కాలనీలోని ఎస్‌బీఐ బ్యాంకుకు రుణం కోసం దరఖాస్తు చేశారు. అన్ని పత్రాలు పరిశీలించిన బ్యాంకు అధికారులు రూ.2.80 కోట్లు రుణం మంజూరు చేశారు. ఇందులో అవకతవకలు జరిగినట్లు గుర్తించిన బ్యాంకు ఉన్నతాధికారులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. విచారణ చేపట్టిన పోలీసులు రెండు నెలల క్రితం నలుగురు నిందితులను అరెస్టు చేసి, రిమాండ్‌కు పంపారు. ఈ వ్యవహారంలో చిలకలూరిపేట పురుషోత్తపట్నంలో కాపురముంటున్న హైకోర్టు న్యాయవాది, రాష్ట్ర కాపునాడు సేవాసమితి జాతీయ ప్రధాన కార్యదర్శి తోట శ్రీనివాస్ ఫోర్జరీ డాక్యుమెంట్లు సృష్టించినట్లు గుర్తించి అక్కడ అరెస్టు చేసి, తిరుపతికి తీసుకొచ్చారు. రిమాండ్‌కు తరలించినట్లు డీఎస్పీ రమణకుమార్ చెప్పారు.

రేణిగుంట రైల్వే స్టేషన్‌లో అన్యమత ప్రచారం



తిరుపతి(సెంట్రల్)డిసెంబరు14(ఆంధ్రజ్యోతి): రేణిగుంట రైల్వే స్టేషన్‌లో ప్రధాన మైన ప్రదేశాల్లో గుర్తు తెలియని వ్యక్తులు శిలువ బొమ్మలు వేసి అన్యమత ప్రచారం చేశారు. రైల్వే స్టేషన్‌లో అధికారుల అనుమతులు లేకుండా ఎవరూ ప్రచారం చేయకూడదన్న నిబంధనలు వున్నాయి. రెండు రోజులుగా స్టేషన్‌లో ఉన్న నోటీస్ బోర్డు, ఇతర ప్రదేశాల్లో శిలువ బొమ్మలు గీసి సంఖ్యలు వేసి ప్రచారం చేశారు.

రైలు కింద పడి మహిళ దుర్మరణం



సబిత మృతదేహం

గూడూరు(అర్బన్), డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి): నీటి కోసం దిగిన మహిళ తిరిగి రైలు ఎక్కే సమయంలో అదుపుతప్పి కింద పడి దుర్మరణ చెందింది. రైల్వే పోలీసుల కథనం ప్రకారం... హౌరా నుంచి యశ్వంత్‌పూర్‌కు వెళ్లే దొరంతో ఎక్స్‌ప్రెస్ శనివారం గూడూరు రైల్వేస్టేషన్ వద్ద నిదానంగా ప్రయాణించే సమయంలో ఒడిస్సాకు చెందిన ఓ మహిళ నీటి కోసం దిగింది. బాటిల్ తీసుకుని తిరిగి రైలు ఎక్కుతుండగా పట్టుతప్పి పట్టాలపై పడిపోయింది. తీవ్రగాయాలతో అక్కడికక్కడే ప్రాణాలు ఒదిలింది. ఆధార్‌కార్డు ఆధారంగా ఒడిస్సాకు చెందిన సబితా ఆచార్య(53)గా గుర్తించారు. పోస్టుమార్టం నిమిత్తం మృత దేహాన్ని గూడూరు రైల్వే ఆస్పత్రికి తరలించి కేసు దర్యాప్తు ప్రారంభించారు.

ఎన్‌బీకేఆర్ అధ్యాపకురాలికి డాక్టరేట్

కోట, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని విద్యానగర్ ఎన్‌బీకేఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న మునగల హరితకు డాక్టరేట్ లభించింది. ఫైనాన్షియల్ ఇంక్లూషన్ అండ్ ఉమెన్ ఎంపవర్‌మెంట్ అనే అంశం మీద పరిశోధనలు చేసి యోగివేమన విశ్వవిద్యాలయానికి పంపారు. ఆమె పరిశోధనలు ఉత్తమమైనవిగా ఎంపిక వడంతో డాక్టరేట్‌ను ప్రధానం చేశారు. శనివారం హరితను కళాశాల డైరెక్టర్ డాక్టర్ విజయకుమార్‌రెడ్డి షీల్డ్‌లు, ప్రశంసాపత్రాలతో అభినందించారు.



చదువుతోనే ఉజ్వల భవిష్యత్తు



డిజిటల్ తరగతులు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే సునీల్‌కుమార్

గూడూరు, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి): చదువుతోనే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ అన్నారు. శనివారం స్థానిక సరస్వతి శిశు మందిరం పాఠశాలలో ఎన్వీ రత్నం ఛారిటబుల్ ట్రస్టు దాతృత్యంతో డిజిటల్ తరగతులు నిర్వహణకు అవసరమైన ప్రొజెక్టర్, స్క్రీన్‌లను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద విద్యార్థులు చదివే పాఠశాలల్లో దాతలు ముందుకు వచ్చి మెరుగైన వసతులు కల్పించడం అభినందనీయ మన్నారు. రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ప్రభుత్వ పాఠశాలల్లో వసతులు మెరుగు పరుస్తూ పేదలను చదువుల్లో ప్రోత్సహించేలా నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడుతూ విద్యారంగానికి పెద్దపీట వేస్తున్నారని అన్నారు. పాఠశాలల్లో వసతులు మెరుగు పరిచేందుకు తన సొంత నిధులు కూడా అందజేస్తామన్నారు. దాతల దాతృత్వాన్ని సద్వినియోగం చేసుకుని విద్యార్థులు చదువుల్లో రాణించి ఉత్తమ పౌరులుగా ఎదగాలన్నారు. కార్యక్రమంలో శ్రీకంటి రామమోహన్ రావు, ఎల్లసిరి గోపాల్ రెడ్డి, కోడూరు మీరారెడ్డి, సనత్‌కుమార్ రెడ్డి, ధనంజయ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వరద బాధితులకు ఆహార పొట్లాల పంపిణీ

సూళ్లూరుపేట, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని వరద ముంపునకు గురైన వట్రపాలెం ప్రాంతవాసులకు టీడీపీ నేత, ప్రముఖ పారిశ్రామికవేత్త కొండేపాటి గంగాప్రసాద్ సహకారంతో శనివారం టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి తిరుమూరు సుధాకర్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు ఆకుతోట రమేష్ ఆహార పొట్లాలు అందజేశారు.

స్వర్ణముఖి పొర్లుకట్టల పరిశీలన

కోట, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని దైవాల దిబ్బ, పుచ్చలపల్లి గ్రామాల్లో బలహీనంగా ఉన్న స్వర్ణముఖి పొర్లు కట్టలను శనివారం తహసీల్దారు జయజయరావు పరిశీలించారు. బలహీనపడ్డ కరకట్టలకు తాత్కలిక మరమ్మతులు యుద్ధప్రాతిపదికన చేస్తామని తహసీల్దారు, నీటి పారుదలశాఖ అధికారులు తెలిపారు.

సాగునీటి సంఘాలన్నీ ఏకగ్రీవం



పెళ్లకూరు: కూటమి అభ్యర్థులతో టీడీపీ మండలాధ్యక్షుడు సంచి కృష్ణయ్య

గూడూరు(అర్బన్), చిల్లకూరు, వాకాడు, చిట్టమూరు, కోట, వెంకటగిరి టౌన్, బాలయ్యపల్లి, డక్కిలి, సూళ్లూరుపేట, నాయుడుపేట, పెళ్లకూరు, ఓజిలి, తడ, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి): సాగునీటి సంఘాలు ఎన్నికలు ఏకగ్రీవం అయ్యాయి. గూడూరు డివిజన్ లోని 175 నీటి సంఘాలకు శనివారం ఎన్నికలు జరపగా అన్ని చోట్ల టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి అభ్యర్థులే విజయం సాధించారు. గూడూరు మండలంలోని 14కు 14 తన ఖాతాలో వేసుకుంది. అలాగే చిల్లకూరులో 22, వాకాడులో 19, చిట్టమూరులో 30, కోటలో 20 సంఘాలకు ఎన్నికలు నిర్వహించగా 19చోట్ల కూటమి మద్దతుదారులు ఏకగ్రీవంగా గెలుపొందారు. అల్లంపాడు సాగునీటి సంఘం అధ్యక్షుడిగా వైసీపీ మద్దతుదారు పోచారెడ్డి రాజారామిరెడ్డి, ఉపాధ్యక్షుడిగా టీడీపీ నాయకుడు బల్లెం రమణయ్య ఏకగ్రీవంగా గెలుపొందారు. ఇక వెంకటగిరి నియోజకవర్గంలోని వెంకటగిరిలో 30, బాలయ్యపల్లిలో 22, డక్కిలిలో 18 స్థానాలనూ టీడీపీ అభ్యర్థులే కైవసం చేసుకున్నారు. అలాగే సూళ్లూరుపేట మండలంలో మొత్తం 20 సాగునీటి సంఘాలకు ఎన్నికలు నిర్వహించారు. వైసీపీ పోటీ నుంచి తప్పుకోవడంతో అధికార పార్టీ నేతలు 20 సంఘాలను ఏకగ్రీవంగా సొంతం చేసుకొన్నారు. నాయుడుపేట మండలంలోని 27, పెళ్లకూరు మండలంలోని 19, ఓజిలి మండలంలో 23, తడ మండలంలో 16 సాగునీటి సంఘాల్లో కూటమి అభ్యర్థులు ఏకగ్రీవంగా గెలిచారు. దొరవారిసత్రంలో 36 సాగునీటి సంఘాలకు 33 టీడీపీ మద్దతుదారులు ఏకగ్రీవంగా కైవసం చేసుకొన్నారు. కల్లూరుకండ్రిగలో మాజీ ఎంపీపీలు పిల్లి చెంగయ్య, ఇట్టగుంట రత్నయ్య పోటీ పడ్డారు. పోలింగ్ అనంతరం అధికారులు, ఫలితాలు ప్రకటించకుండానే బ్యాలెట్ బాక్సులతో వెళ్లిపోయారు. ఈ ఎన్నిక ఫలితాలను ఉన్నతాధికారులు ప్రకటిస్తారని పోలింగ్ అధికారి ఉమామహేశ్వరి తెలిపారు. ఇక పూలతోట, మేలుపాక సాగునీటి సంఘాల ఎన్నికల నిర్వహణవాయిదా పడింది.

ప్రజాస్వామ్యబద్ధంగా సాగునీటి సంఘాల ఎన్నికలు: విజయశ్రీ



పెళ్లకూరు: చిల్లకూరు సాగునీటి సంఘ అధ్యక్షుడు రాజగోపాలరెడ్డికి ధృవీకరణపత్రం అందజేస్తున్న విజయశ్రీ

నాయుడుపేట టౌన్, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి): సూళ్లూరుపేట నియోజకవర్గంలో ప్రజాస్వామ్యబద్ధంగా సాగునీటి సంఘాల ఎన్నికలు నిర్వహించినట్లు ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ తెలిపారు. పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో శనివారం రాత్రి నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి నెలవల సుబ్రహ్మణ్యంతో కలిసి విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు పారదర్శకంగా ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించామన్నారు. అంతేకాకుండా నియోజకవర్గంలోని 144 సాగునీటి సంఘాలను ఏకగ్రీంగా సొంతం చేసుకున్నామని తెలిపారు. నెలవల సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ నియోజకవర్గంలో జరిగిన సాగునీటి సంఘాల ఎన్నికల్లో కూటమి నూరు శాతం విజయం సాధించామంటే చంద్రబాబు నాయుడు పట్ల రైతులకు ఉన్న అభిమానమని తెలిపారు. అనంతరం నూతన అధ్యక్షులు, ఉపాధ్యక్షులకు ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు నాగేంద్రరెడ్డి, మురళీరెడ్డి, శ్రీనివాసులునాయుడు, సంచి కృష్ణయ్య, అరవపెరిమిడి చంద్రారెడ్డి, రఫీ, పాపారెడ్డి రాజగోపాల్‌రెడ్డి, వేణురెడ్డి, పసల గంగా ప్రసాద్, నరేంద్రరెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, అవధానం సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

వృద్ధులకు దుప్పట్ల పంపిణీ

గూడూరు, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి): స్థానిక సాయిరాం ఛారిటీస్ వృద్ధాశ్రమంలో వృద్ధులకు శనివారం ప్రగతి సేవా సంస్థ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే పాశిం సునీల్‌కుమార్ దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కడివేటి చంద్రశేఖర్, శ్రీనివాసులు, కరిముల్లా తదితరులు పాల్గొన్నారు.



క్షణికావేశంతో నిర్ణయాలు తీసుకోవద్దు



లోక్ అదాలత్‌లో మాట్లాడుతున్న న్యాయమూర్తి అనిల్ కుమార్

సూళ్లూరు పేట, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి): క్షణికావేశంతో తీసుకొనే నిర్ణయాల వల్ల అనర్థాలకు దారితీస్తాయని సూళ్లూరు పేట ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఎస్.అనిల్ కుమార్ అన్నారు. శనివారం ప్రాంగణంలో జరిగిన జాతీయ లోక్ అదాలత్‌లో మొత్తం 685 కేసులు పరిష్కారమయ్యాయని న్యాయమూర్తి తెలిపారు. ఇందులో ఎస్‌టీసీ కేసులు 606, క్రిమినల్ 32, ఎక్సైజ్ 25, సివిల్ 4, బ్యాంక్ 7, బీఎస్ఎన్ఎల్ కేసులు 11తో కలిపి మొత్తం 685 కేసులు పరిష్కారమయ్యాయి. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ ఏదైన సమస్య వస్తే కేసులు వరకు పోకుండా శాంతియుతంగా పరిష్కరించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ సుబ్బారావు, పబ్లిక్ ప్రాసిక్యూటర్ ప్రకృతి కుమార్, బార్ అసోసి యేషన్ అధ్యక్షులు శ్రీరాము యాదవ్, లోక్ అదాలత్ సభ్యులు ధర్మాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

లోక్‌అదాలత్‌లో 2052 కేసుల పరిష్కారం

వెంకటగిరి టౌన్, డిసెంబరు 14,(ఆంధ్రజ్యోతి): స్థానిక కోర్టులో సివిల్ జడ్జి అనుషా ఆధ్వర్యంలో లోక్ అదాలత్ నిర్వహించారు. మొత్తం 2052 కేసులను పరిష్కరించారు. ఇందులో భరణం కేసు 1, పెట్టీ కేసులు 1901, బ్యాంక్ కేసులు 14, బీఎస్ఎన్ఎల్ 3, వివిధ రకాల కేసులు 133 కేసులు పరిష్కరించారు. కార్యక్రమంలో పెనుబాకు వేణు, సుంకర రాజేష్, రొంటాల చిన్నా పాల్గొన్నారు.



లోక్ అదాలత్ నిర్వహిస్తున్న జడ్జి అనుషా

